www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 32 పుటలు : 52

జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి

17-23 జూన్ 2024

వెల : ₹20/-

మోదీ 3.0

చరిత్రాత్మకం.. చిరస్మరణీయం..

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

International Day of Yoga
21 June
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
శుభాకాంక్షలు
మూడవసారి అధికారంలోకి వచ్చిన
ఎన్.డి.ఏ కూటమికి, ప్రధాన మంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన
నరేంద్ర మోదీ గారికి
శుభాకాంక్షలు
భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యాలయం, న్యూఢిల్లీ

జాగృతి పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు
హిందూ సామ్రాజ్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రత్యేక వ్యాసం పే.34

SRI SARASWATHI SISU MANDIR HIGH SCHOOL
SARASWATHI NAGAR, SAIDABAD.
S.S.C. Results 2023-24.
10/10
R. SANJANA
9.8
D. SUDHA MADHURI
9.7
B. SRAVANTHI
100% Results
Subject wise 10 Points Achievers
Telugu: Sanjana, Sudha, Sravanthi, Devendhar, Vaibhav
Hindi: Sanjana, Sudha, Sravanthi, Yashwanth
English: Sanjana, Sudha, Sravanthi, Unnathi, Karamveer, Shiva Darshan Reddy, Praveen Kumar
Maths: Sanjana, Bhavani, Yashwanth, Poojitha, Durga Bhavani
Science: Sanjana, Sudha, Unnathi
Social: Sanjana, Sudha, Sravanthi, Yashwanth, Bhavani, Unnathi
Congratulations to all our achievers

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం: సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి :	అసోసియేట్ ఎడిటర్	-
సబ్ ఎడిటర్ :	-	9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

ముఖపత్ర కథనం

మోదీ 3.0

చరిత్రాత్మకం.. చిర్మరణీయం

6లో

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

మూడోసారి అధికారం చేపట్టినప్పటికీ దృష్టి మారలేదు, పథం మార్చడం లేదు అని విస్పష్టంగా ప్రకటించేదిగా ఉంది మోదీ 3.0. మంత్రి మండలి కూర్పు. కీలక శాఖలన్నీ బీజేపీ దగ్గర అట్టేపెట్టుకున్నారు. ఆ శాఖలను 2.0.లో ఎవరు నిర్వహించారో వారికే అప్పగించారు కూడా. వీటిని వేరొకరు నిర్వహించలేరని కాదు. నిర్మాణాత్మకమైన ఆ ఆశయాల కొనసాగింపు, లక్ష్యం వైపు ప్రయాణం సజావుగా, సరళంగా, వేగంగా సాగడానికి వీలు కల్పించేందుకు మాత్రమే ఈ ఏర్పాటు జరిగి ఉంటుంది. కొన్ని మీడియా వర్గాలు పాడిందే పాడరా పాచిపళ్ల దాసన్నా అన్నట్టే వదరుతున్నాయి కానీ, ఇది కొత్త సీసాలో పాత సారా కాదు. ఇది బీజేపీ ప్రభుత్వం వలెనే ఉంది తప్ప, ఎన్‌డీఏ సంకీర్ణంలా ఎక్కడ ఉంది అంటూ బుగ్గలు నొక్కుకోవలసిన అగత్యమూ లేదు. ఈ కూర్పులో అనుభవానికి అగ్ర తాంబూలం ఇచ్చారు. యువతకు ప్రోత్సాహం కల్పించారు. ఇక విధేయత ఎలాగూ ప్రాధాన్యం వహించేదే.

బీజేపీలో ప్రస్తుతం ఉన్న అనుభవజ్ఞులైన నాయకులలో ఒకరు రాజ్‌నాథ్ సింగ్. అటల్ బిహారీ వాజపేయి, ఎల్‌కే అడ్వాణి, మురళీ మనోహర్ జోషీ కాలం నుంచి పని చేస్తూ నిజాయితీకీ, హుందాతనానికీ నిదర్శనంగా ఉన్నారు. ఆయనకు రక్షణ శాఖ దక్కడం సబబే. 2019 తరువాత ఆయన అదే శాఖ నిర్వహించారు. మోదీ 2.0.కు మకుటాయమానంగా చెప్పే ఆర్టికల్ 370 రద్దు తతంగాన్ని అత్యద్భుతంగా నిర్వహించిన వారు గృహమంత్రి అమిత్ షా. ఆయనకు ఈసారి అదే శాఖ కేటాయించారు. అవసరం అలాంటిదే. కఠిన నిర్ణయాలకు ఆయన పెట్టింది పేరు. అటు మోదీ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతూ ఉంటే, ఇటు అదను చూసుకుని, మాటు వేసి వైష్ణోదేవిని దర్శించుకుని వస్తున్న హిందూ యాత్రికులను చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను దేశంలో మట్టి కరిపించాలంటే అంతటి దృఢ నిశ్చయం ఉన్నవారి అండ మోదీకి అవసరమే. ఆర్థికశాఖను మళ్లీ నిర్మలా సీతారామన్ చేతికే ఇచ్చారు. మహిళా లోకాన్ని మోదీ అలా గుర్తించారని అనాలి. గోధుమల కంటే గన్నులు ఎక్కువగా ఉన్న దేశం పాకిస్తాన్. ప్రజలకు మింగ మెతుకు లేదు, కానీ ముస్లిం మతోన్మాదం

శాలివాహన 1946 శ్రీ క్రోధి జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి

లోపలి పేజీలలో...

రాహుల్ ప్రకటనకు ప్రతిధ్వని?

11లో

ధారావాహిక నవల

జన్మ

– సంబరాజు లీల (లట్టుపల్లి)

20లో

ప్రత్యేక వ్యాసం

యుగపురుషుడు ఛత్రపతి శివాజీ

34లో

జాగృతి

సంపాదకీయం

కేంద్ర మంత్రిమండలి కూర్పు

మీసాలకు సంపెంగ నూనె పూస్తున్నందుకు గర్విస్తున్న దేశం అది. ఈ ధోరణితో వ్యవహారాలంటే నిర్ణయాలు మరింత కఠినంగా రూపొందాల్సిందే. పైగా మోదీ ఈ పర్యాయం మరింత కఠినంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఈ పనిలో అంతర్జాతీయంగా సమన్వయం చేయగల సరైన సహాయకుడు ఎస్. జైశంకర్ కాగలరనే అనాలి. నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరిస్తున్నట్టు ఉండే కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా వైఖరికి కీలెరిగి వాత పెట్టే ప్రతిభ కూడా ఆయన సొంతం. ఖలిస్తానీ వాదం పెట్రేగిపోతున్న తరుణంలో, అదెంత ప్రమాదకరమో విదేశాలకు చెప్పుదెబ్బలా రుచి చూపించవలసిన అవసరమే ఇప్పుడు ఉంది. కాంగ్రెస్ అనుసరిస్తున్న వినాశకాల వైఖరి పాకిస్తాన్ ప్రేరేపిత ముస్లిం మతోన్మాదులకీ, కెనడాలో తిష్ట వేసిన ఖలిస్తానీవాదులకీ కమ్మగా ఉంది. పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉంది, మనమే జాగ్రత్తపడాలి వంటి హెచ్చరికలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయే. అంగరక్షకుల రూపంలో ఉన్న ఖలిస్తానీవాదుల చేతులలో ఇందిరాగాంధీ హతమైన దృశ్యాన్ని ఇటీవల కెనడాలో రెండుచోట్ల ప్రదర్శనకు పెట్టారు. దీనిని కూడా కాంగ్రెస్ ఖండించలేకపోయింది. ఈ ఎన్నికలలో విజయం కోసం పంజాబ్‌లో ఖలిస్తానీవాదులతో పడిన లాలూచీకీ, కక్కుర్తికీ ఇదే రుజువు అనుకోవచ్చు. రాజీవ్‌ను చంపిన తమిళ పులులను చంకన వేసుకు తిరిగే డీఎంకేతో ప్రత్యక్షంగాను, ఇందిరను హత్య చేసిన ఖలిస్తానీవాదులతో పరోక్షంగాను కాంగ్రెస్ అంటకాగుతోంది. ఇలాంటి విధ్వంసకర వైఖరిని ఇంటా బయటా ఎదుర్కొనడానికి మోదీకి రాజ్‌నాథ్, షా, జైశంకర్ ఇతోధికంగా సహకరించగలరని నమ్మవచ్చు.

భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో ఒక వర్గం సామాజిక మాధ్యమాలు విషం చిమ్ముతున్నాయి. వీటి లక్ష్యం బీజేపీ. నిజానికి హిందుత్వం, సనాతన ధర్మం. బీజేపీ వస్తే రిజర్వేషన్ల రద్దు దుష్ప్రచారం మొదలు, మోదీ 3.0. ప్రమాణ స్వీకారంలో వెనుక చిరుతపులి ప్రవేశం వరకు ఎన్నో అసత్యాలు. వీటిని రైల్వే శాఖతో పాటు, సమాచార శాఖను కూడా నిర్వహిస్తున్న అశ్వినీ వైష్ణవ్ సమర్థంగా ఎదుర్కొనగలరని భావించవచ్చు. అలాగే రైల్వేను ఆలస్యపు రాకపోకలతో అప్రతిష్ట పాల్జేస్తున్న శక్తుల పని ఆయన పట్టి తీరాలి. రైతుల సమస్య ఇప్పుడు శివరాజ్ సింగ్ చౌహాన్ చేతికి వచ్చినట్టే. ఈ సవాలును ఆయన అధిగమిస్తారని ఆశిద్దాం.

కేంద్రంలో 2006లో మైనారిటీ వ్యవహారాల శాఖ ఏర్పడిన తరువాత తొలిసారి ఒక బౌద్ధుడు ఇప్పుడు ఆ శాఖ మంత్రి అయ్యారు. ఆయన కిరెన్ రిజిజు. అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ఎన్నికై వచ్చారు. మైనారిటీ అంటే చాలు ముస్లింలు తప్ప వేరొకరు గుర్తుకు రాని కాంగ్రెస్ చిరకాలం ముస్లింల అధీనంలో ఈ శాఖను ఉంచింది. మొదట (2006–2009) ఏఆర్ అంతులే పని చేశారు. తరువాత సల్మాన్ ఖుర్షీద్, కె. రహమాన్‌ఖాన్ ఉద్ధరించారు. మోదీ తొలి దఫా నజ్మా హెప్తుల్లా, ముక్తార్ అబ్బాస్ నక్వీలకు అప్పగించారు. ఆపై స్మృతీ ఇరానీ, క్రైస్తవుడు జాన్ బర్లాలకు అప్పగించారు. గతంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన కిరెన్ తాజాగా కేబినెట్ హోదాతోను, కేరళకు చెందిన క్రైస్తవుడు జార్జ్ కురియన్ సహాయ మంత్రిగాను ఈ శాఖను తీర్చిదిద్దబోతున్నారు. ఈ ఎన్నికలలో 72 శాతం ఓట్లు కాంగ్రెస్‌కు పడిన క్రమంలో ఈ శాఖ నిర్వహణ కత్తి మీద సామే.

గుజరాత్ ముఖ్యమంత్రిగా, రెండుసార్లు ప్రధానిగా మోదీ సొంత పార్టీ ఆధిక్యంలో పనిచేసిన మాట నిజం. అంత మాత్రాన సంకీర్ణాన్ని నడపడంలో ఆయన సామర్థ్యాన్ని అప్పుడే శంకించడం కేవలం మైండ్ గేమ్. సంకీర్ణంలో పెద్ద భాగస్వామి బీజేపీ. ప్రధాని పదవిని స్వీకరించిన నరేంద్ర మోదీ చూసేది దేశ హితం. ప్రథమ ప్రాధాన్యం ఎప్పుడైనా దేశానికే. ★

17 జూన్ 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్

40లో

కథ

స్నేహబంధం

– తాటికోల పద్మావతి



3.0 ఎన్నో మెరుపులు కొన్ని విరుపులు	–	12
ఎన్నికల మాటున వేర్పాటువాద పోకడలు?	–	23
అడుగడుగునా తెలుగు జాడ (నివాళి)	–	26
సుఖజీవన యానానికి 'యోగా' (ప్రత్యేక వ్యాసం)	–	27
విధేయతకు 'గని', 'హోం'లో బండి	–	30
కేంద్ర కొలువులో మంత్రి 'త్రయం' (ఆంధ్రప్రదేశ్)	–	32
'మనమే' ఏ అనుభూతి పొందలేం! (సినిమా)	–	36
భారత ఫుట్‌బాల్‌లో సునీల్ ఛెత్రీ శకానికి తెర! (క్రీడ)	–	37

మోదీ 3.0

చరిత్రాత్మకం..

జూన్ 9, 2024

ఎన్నికల ఫలితాలనూ, వాటితో నిర్ధారణ అయిన భారతీయ జనతా పార్టీ తిరుగులేని విజయాన్నీ సంకేతిస్తూ చిరుచీకట్లలో కొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. 73 ఏళ్ల నరేంద్ర మోదీ ప్రధానిగా వరసగా మూడోసారి అట్టహాసంగా, దేశ ప్రజల ఆనందోత్సాహాల నడుమ ప్రమాణ స్వీకారం చేశారు. రైసినా హిల్స్ మీద భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జరిగిన ఈ మహోత్సవం స్వతంత్ర భారత ప్రస్థానంలో చారిత్రక ఘట్టమే.

ఒకే రాజకీయ పక్షం, ఒకే నేత సారథ్యంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం 1962 తరువాత మళ్లీ ఇప్పుడే. ఇరుగు పొరుగు ఏడుదేశాల అధినేతల సాక్షిగా, రామభద్రాచార్య వంటి సాధుసంతుల బృందం ఆశీస్సులతో, ఆయా రంగాల దిగ్గజాల అభినందనల నడుమ, వేలాదిమంది బీజేపీ అభిమానుల, హిందూ బంధువుల కంటి వెలుగుల మధ్య నరేంద్ర మోదీ, మరొక 71 మంది ప్రమాణ స్వీకారం చేశారు.

మోదీ ప్రభుత్వం 3.౦. ఆవిర్భావ దృశ్యాన్ని భారతజాతి ద్విగుణీకృతోత్సాహంతో కనులారా వీక్షించింది. తమ కల మీద కత్తి వేటు పడదని రూఢి చేసుకుని తేలికగా నిట్టూర్చింది.

చిరస్మరణీయం..

అగ్నిపుష్పం

ఈ పుష్పం
అగ్నిపుష్పం
సువర్ణ మంత్రపుష్పం
అమృత వర్షం దురాధర్షం
ఆర్షం
హర్షం

ఈ కమలం

ప్రొ. ముదిగొండ శివప్రసాద్

అమలం
విమలం
అఖండ భారత సింహాసనస్థ

అరవిందం మకరందం
శస్త్ర శాస్త్ర
శాంతివనం
సుజల సుఫల రసాలినీ
సస్యశ్యామల వందే!

మాధవీలతలను కాదంటే
బాధా చతుశ్శిఖరాట్ట హాసం
ప్రయాగలో

కలువకు బదులు చిలువ
అయోధ్యలో
రావణకాష్టం
ఎవరికి నష్టం?
యదుసింహునికి
ఎంత నష్టం?
అటు ఓటు జీహాదీ
ఇటు ఆనాదీ హైదర్
మిన్నంటిన కన్నీటి కెరటం
నిత్యం
ఇది సత్యం
పోరాటానికి ఆరాటం

'నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ అనే నేను...' అంటూ రాత్రి 7.23లకు మొదటిగా ప్రమాణం చేసిన ఆ గొంతు స్థిరంగా పలికింది. నిర్భయంగా గర్జించింది. గెలుపు ఎప్పుడూ సంపూర్ణమేననీ, అరగెలుపులూ, ముప్పాతిక ముప్వీసపు విజయాలు ఉండవనీ తేల్చి చెప్పిందా గళం. తామైతే మడమ తిప్పడం లేదంటూ దమరుకాన్ని ధ్వనించింది. గెలుపంటే ప్రజలు ఇచ్చేదే తప్ప, విపక్షాలూ, విధ్వంసక శక్తులూ నిర్దేశించే చట్రంలోనిది కాదని నినదించింది. కొత్త ప్రభుత్వం సుస్థిరతకు భరోసా అన్నట్టు ప్రమాణం చేసిన ఎన్‌డీఏలోని ఏ ఒక్క సభ్యుడి గొంతూ తొట్రుపడలేదు. ఏ సభ్యురాలి స్వరం తడబడలేదు. 2014 ప్రమాణ స్వీకారోత్సవంలో విజయోత్సాహం ఉంటే, 2019 నాటి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిశ్చయం తొణికిసలాడాయి. ఇప్పుడంతా కేవలం సమరోత్సాహమే. కొన్ని స్థానాలు కోల్పోయినంత మాత్రాన.. ఈ దశలో.. ఇంత ప్రయాణం తరువాత ఒక మహా సంకల్పాన్ని వాయిదా వేయబోమన్న సంకల్పమే అదంతా.

అన్నింటికీ మించి పదును తగ్గలేదనీ, తగ్గదనీ నిరూపించింది ఆ అశేష జనవాహిని నుంచి పదే పదే వెలువడిన 'భారతమాతాకీ జై!' నినాదం. సంకీర్ణమొచ్చినా స్వరం మారలేదనీ, మారదనీ నిరూపించింది.

రాష్ట్రపతి భవన్ ఎదుట నిర్మించిన వేదిక ముందు మాజీ రాష్ట్రపతులు, కేంద్ర మాజీ మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, చలనచిత్ర రంగ ప్రముఖులే కాదు; పారిశుద్ధ్య కార్మికులు, వందేభారత్ రైళ్ల చోదకులు, కొద్దిమంది ట్రాన్స్‌జండర్‌లు కూడా ఆసీనులై ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించారు. ఎప్పుడూ లేని విధంగా 9,000 మంది ఈ ఉత్సవాన్ని వీక్షించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ, ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, కేంద్ర మాజీ మంత్రి మురళీ మనోహర్ జోషి హాజరయ్యారు. విపక్షం తరపున కాంగ్రెస్ పెద్ద మల్లికార్జున ఖర్గే ఒక్కరే పాల్గొన్నారు.

ఆదానీ, అంబానీలు నరేంద్ర మోదీకి సన్నిహితులని కాంగ్రెస్, రాహుల్ చేసిన చేస్తున్న విమర్శలు విలువైనవి కాదని మోదీ ఈ సందర్భంగా చెప్పదలుచుకున్నట్టు కనిపిస్తున్నది. ఆ ఇద్దరూ ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చారు.

బీజేపీ లేదా ఎన్‌డీఏ ప్రభుత్వం ఇప్పుడు దారి మళ్లదని మోదీ మిత్రపక్షాలకు గట్టిగానే చెప్పారని తెలుస్తున్నదంటూ వచ్చిన వార్తలు నిజమని తేలింది. ఆయన ఇంతకాలం తనతో ప్రయాణిస్తున్నవారినే మళ్లీ మంత్రిమండలిలోకి తీసుకున్నారు. రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్ వంటి వారంతా మళ్లీ మంత్రు లయ్యారు. మోదీ తరువాత ప్రమాణం చేసిన 71 మందిలో 30 మంది కేబినెట్ హోదా కలిగిన వారు. ఐదుగురికి స్వతంత్ర హోదా కల్పించారు.

ఐదుగురు తెలుగువారికి మోదీ 3.0లో చోటు దక్కింది. కేంద్ర మాజీమంత్రి జి. కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), బండి సంజయ్ (కరీంనగర్) (తెలంగాణ, బీజేపీ), కింజరాపు రామ్మోహన నాయుడు (శ్రీకాకుళం), డా. పెమ్మసాని చంద్రశేఖర్ (గుంటూరు), (టీడీపీ), భూపతిరాజు శ్రీనివాసవర్మ (నరసాపురం) (బీజేపీ) (ఏపీ) చోటు దక్కించుకున్నారు.

కేంద్ర మంత్రిమండలిలో మోదీ (గుజరాత్), రాజ్‌నాథ్ (ఉత్తరప్రదేశ్) సహా ఏడుగురు మాజీ ముఖ్యమంత్రులు కనిపిస్తారు. మిగిలిన ఐదుగురు–

ఎన్ని తలుపులు తెరిచినా
ఎదురుగా ఇంకో కవాటం
టర్కీ టోపీ కర్కశత్వం
ఇటలీ కిటికీ వంచకత్వం
ఏమైనా చైనా జోక్యం తప్పదు
దీదీ నిజం చెప్పదు.

ఆత్మహత్య మహాపాపం అని
అరవ స్టాలిన్‌కు తెలియదు
స్వయం కృతాపరాధాలకు
చెల్లించాలి మూల్యం
చంద్రోదయ చంద్రాస్తమయాలు
చక్రక్రమంలో అనివార్యం
కలువ హసిస్తే అభ్యుదయం
శిలువకి పరాజయం

మోదీ ప్రమాణ స్వీకారం
సందర్భంగా
అభినందన మంత్రాక్షరాలు.

కురిసిన
విషాద గతం చాలు
విరిసిన మొగ్గలై
పరిమళించండి
ఖగేంద్రం మృగేంద్రం
దామోదరం నరేంద్రం.

శివరాజ్ సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), మనోహర్‌లాల్ ఖట్టర్ (హరియాణా), జీతన్‌రామ్ మాంఝీ (బిహార్), శర్బానంద్ సోనేవాల్ (అస్సాం), హెచ్.డి. కుమారస్వామి (కర్ణాటక).

72 మంది ఉన్న మంత్రిమండలిలో ఏడుగురు మహిళలకు చోటు దక్కింది. ఇద్దరికి కేబినెట్ హోదా ఇచ్చారు. వారు– నిర్మలా సీతారామన్, శోభా కరంద్లాజే, అన్నపూర్ణాదేవి, రక్షా ఖడ్సే, సావిత్రి ఠాకూర్, నిముబెన్ బంభాణియా, అనుప్రియ పటేల్.

తమకు ఇస్తామన్న సహాయమంత్రి హోదాకు తగినది కాబట్టి మంత్రి మండలిలో చేరడానికి ఎన్‌సీపీ నిరాకరించింది. జనసేన స్వచ్ఛందంగా దూరంగా ఉంది.

నరేంద్ర మోదీకి ప్రధానిగా ప్రమాణం చేసే నైతిక హక్కు లేదని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరికా ఘోష్ పేర్కొనడం విశేషం. ఎందుకంటే ఓటర్లు ఆయనకు స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదట. నిజానికి పశ్చిమ బెంగాల్ శాసన సభ ఎన్నికలలో ఆ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ ఓడిపోయారు. ఆమె ఆ రాష్ట్ర బీజేపీ నాయకుడు సువేందు అధికారి చేతిలో ఘోరంగా ఓడిపోయారు. అయినా ఆమె ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, తరువాత మళ్లీ పోటీ చేసి నెగ్గారు. మోదీకి అలాంటి పరిస్థితి లేదు. అయినా ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం ఆ పార్టీకే చెల్లింది. మమత గతంలో పనిచేసిన కేంద్ర ప్రభుత్వాలకు కూడా పూర్తి మెజారిటీ రాలేదు. అప్పుడు ఆమె ఎందుకు చేరినట్టు? కేవలం తొమ్మిది స్థానాలకే పరిమితమైన వామపక్షాలు ఇంకా నోరు విప్పలేదు. కాస్త నోటివాటం ఎక్కువ కాబట్టి టీఎంసీ మొదట ఈ ప్రజా వ్యతిరేక వ్యాఖ్య చేసింది. కాంగ్రెస్ కూడా మొదట మోదీకి మెజారిటీ రాలేదంటూ ఇల్లెక్కి అరవబోయింది. కానీ మోదీ దీటైన సమాధానం ఇచ్చారు. 2014,2019, 2024 మూడు ఎన్నికలలో కాంగ్రెస్‌కు వచ్చిన స్థానాలను కూడినా, 2024లో బీజేపీ ఒక్కటీ సాధించిన స్థానాలతో సమం కాదని మోదీ వాత పెట్టారు.

ఒక చేతిలో రాజ్యాంగం ధరించి, బీజేపీతో కలసి ఎన్నికల ముందు పెట్టుకున్న ఒప్పందంతో గెలిచిన టీడీపీ, జేడీ (యు) రాక కోసం వేచి చూస్తున్నామని రాహుల్ చెప్పడం విని జాతి యావత్తు యావగించు కున్న మాట నిజం. ఇప్పటికి ప్రమాణం చేయవచ్చు. కానీ పదిహేను రోజులలోనే ప్రభుత్వం పడిపో తుందని ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ వ్యాఖ్యానించడం మరీ వికృతం. ఈయనే ఫలితాలు రావడానికి ఒకరోజు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో మర్మం ఉందంటూ వ్యాఖ్యా నించారు. అదే జరిగి ఉంటే బీజేపీ మెజారిటీకి 32 స్థానాల వెనక ఎందుకు ఉంటుంది? ప్రతిపక్షాల ఈ వైఖరితోనే పాకిస్తాన్, అది ప్రేరేపించే ఉగ్ర వాదులు భారతదేశంలో ఐకమత్యం లేదని రెచ్చి పోతున్నాయి. ప్రజాతీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు ఏనాడూ అలవాటు లేదు. ఇప్పుడూ అదే జరిగింది. 99 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్‌కు హఠాత్తుగా ఒక తిరుగుబాటు అభ్యర్థి మద్దతు ప్రకటించడంతో వారి సంఖ్య కౌరవ బలంలా నూరుకు చేరింది.

కొసమెరుపు: మోదీకి నెహ్రూతో పోలికేమిటీ అంటున్నాయి కొన్ని నోళ్లు. ఎవరు తెచ్చారు పోలిక? అయితే మోదీ పక్కన రాహుల్‌ని నిలిపే ప్రయత్నం చూస్తే ఒకటి గుర్తుకొస్తుంది. పుటం వేసినా, దాగలి మీద పెట్టి సుత్తితో మోదినా బాధపడని బంగారం ఒకందుకు బాధపడుతుందట– తూకం వేళ త్రాసులో తన పక్కన గురవింద గింజ వేసినందుకు. మోదీ బంగారం. ★

ఇరుగుపొరుగు నుంచి ఏడుగురు

భారతదేశానికి ఇరుగుపొరుగున ఉన్న ఏడు దేశాల నుంచి అధినేతలు నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేశారు. ఇందులో ఇటీవల కాలంలో మోదీని విమర్శించి వివాదంలో పడిన మాల్దీవుల అధ్యక్షుడు కూడా ఉన్నారు.

రణిల్ విక్రమసింఘే (అధ్యక్షుడు, శ్రీలంక), మహమ్మద్ ముయిజ్జు (అధ్యక్షుడు మాల్దీవులు), షేక్ హసీనా (ప్రధాని, బంగ్లాదేశ్), ప్రవింద్‌కుమార్ జుగన్నాథ్ (ప్రధాని మారిషస్), పుష్పకమాల్ దహాల్ (ప్రచండ, ప్రధాని, నేపాల్), షేరింగ్ టాగ్బే (ప్రధాని, భూటాన్), అహ్మద్ అఫీఫ్ (ఉపాధ్యక్షుడు, సేచెలెస్, ఆఫ్రికా). వీరు ప్రమాణ స్వీకారం తరువాత రాష్ట్రపతి ముర్ము ఇచ్చిన విందుకు కూడా హాజరయ్యారు.

2014
2019
2024
ANI

International Day of Yoga
21 June
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
శుభాకాంక్షలు
చేవేళ్ల లోక్‌సభ నియోజక వర్గ అభ్యర్థిగా గెలిచిన
శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి
శుభాకాంక్షలు
మూడవసారి అధికారంలోకి వచ్చిన
ఎన్.డి.ఏ కూటమికి, ప్రధాన మంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన
నరేంద్ర మోదీ గారికి
శుభాకాంక్షలు
JAKKID SATHIREDDY
CHARITABLE TRUST
Health & Education
ఓం శ్రీ తిరుమల రియల్ ఎస్టేట్
నాదర్‌గుల్ రోడ్, గుర్రంగూడ,
మం॥ బాలాపూర్.
ఫోన్: 9346823240
జక్కిడి సురేందర్ రెడ్డి
బి.జె.వై.ఎమ్. నాయకుడు
రంగారెడ్డి జిల్లా

రాహుల్ ప్రకటనకు ప్రతిధ్వని?

తాము అధికారంలోకి రాకపోతే దేశం అగ్నికి ఆహుతి అవుతుందంటూ మార్చి 30వ తేదీన ఒక సభలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నిజరూపం దాలుస్తున్నాయి. ఇక తమ చేతిలోకి అధికారం రావడం కల్ల అన్న విషయం అర్థం కావడంతో ఒక పథకం ప్రకారమే దేశంలో అస్థిర పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్టుగా కనిపిస్తోంది.

ఎంపీగా నెగ్గిన కంగనా రనౌత్‌ను సిఐఎస్ఎఫ్ జవాను ఒకరు చెంప పగలగొట్టడం ద్వారా అసహనం ప్రారంభమైంది. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ముచ్చటపడిన పాకిస్తాన్, మోదీ ఆ పదవిని దక్కించుకుంటున్న సమయంలో జమ్ముకశ్మీర్‌లో కాట్రా యాత్రికుల బస్సుపై తీవ్రవాదులతో దాడి చేయించిందన్నది నిస్సందేహం. ఆర్టికల్ 370 ఎత్తివేసిన తర్వాత ఆ ప్రాంతంలో ఊహించినంత విధ్వంసం జరుగక పోవడంతో అక్కడ శాంతినెలకొందని అందరూ భావించారు. అయితే, పాక్‌ప్రేరిత ఉగ్రవాదులు మాత్రం తమ పని తాము చేసుకుపోతున్నారని ఈ దుర్ఘటనతో మరొక్కసారి అర్థమైంది. లష్కర్– ఎ– తోయిబా సంస్థ ఇందుకు గర్వంగా బాధ్యత తీసుకుంటున్నట్టు ప్రకటించింది. ఇటీవలి కాలంలో శాంతియుతంగా ఉన్న జమ్ము కశ్మీర్‌లో ఇటువంటి ఘటన జరగడంతో దేశం యావత్తు ఉలిక్కిపడింది. ఈ ఘటనలకు తోడు తాజాగా, మణిపూర్ ముఖ్యమంత్రి అధికారిక కాన్వాయ్‌పై దాడి జరగడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. హింస చోటుచేసుకున్న జిరీబామ్‌లో ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ పర్యటనకు ఏర్పాట్లు చేసేందుకు వెడుతున్న అడ్వాన్స్ సెక్యూరిటీ బృందంపై తీవ్రవాద దాడి జరిగింది.



అమర్‌నాథ్ యాత్రలో భాగంగా కాట్రాలోని మరొక దేవీ మందిరాన్ని దర్శించుకుని బస్సులో తిరిగివస్తున్న యాత్రికులపై రెయిసీ అనే ప్రాంతంలో తీవ్రవాదులు జరిపిన కాల్పులతో బస్సు పక్కనే ఉన్న లోయలో పడి తొమ్మిదిమంది మరణించారు, 33మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటన సంధ్యవేళ జరుగడంతో సహాయకసిబ్బంది కూడా ఇబ్బంది పడ్డారు. ఈ ఘటన కారణంగా అనేక కుటుంబాలు ధ్వంసమయ్యాయి, కలలు భగ్నం అయ్యాయి. ఆ ప్రాంతానికి చెందిన యాత్రికులు హిందువులు అవడం వల్లనే తీవ్రవాదు లకు లక్ష్యం కావడాన్ని మించిన విషాదం లేదు. ఎక్కడో పాలస్తీనాలో రఫా అనే ప్రాంతంపై ఇజ్రాయెల్ దాడి చేసినప్పుడు మన ఉదారవాదుల, బాలీవుడ్ నటుల హృదయం కరిగి పోవడంతో, వారంతా కూడా ఆ ఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ 'ఆల్ ఐస్ ఆన్ రఫా' అంటే సామాజిక మాధ్యమాలలో పోటీపడి పోస్ట్ చేశారు. కానీ, వారిలో ఒక్కరు కూడా ఈ ఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేయకపోవడం దురదృష్టకరం. ప్రధాని మోదీ మంత్రివర్గంలో ఒక్క ముస్లింకు కూడా చోటు దక్కనందుకు ఉదారవాదులు, వామపక్షవాదులు విచారం చేస్తున్నారే తప్ప తీవ్రవాదుల విషయాన్ని ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇదే నెలలో అనంత్‌నాగ్ జిల్లాలో తమ ఇంటిని పునరుద్ధరించుకొని, అక్కడే ఉందామని వెళ్లిన ఒక కశ్మీరీ పండిట్ కుటుంబంపై ఇరుగు పొరుగు ఆడవారు దాడిచేశారంటూ వార్తలు వచ్చాయి. అంతకుముందు అక్కడకు వెళ్లిన హిందువులను తీవ్రవాదులు ఏరి ఏరి కాల్చిపారేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కశ్మీర్‌కు యాత్రి కుల సంఖ్య పెరిగిందని, అక్కడ భారత జెండా ఎగురుతోందనే ప్రచారం కారణంగా అక్కడ 'నయా కశ్మీర్' నెలకొందని అందరూ భావించారు. అయితే, లోక్‌సభ ఎన్నికలలో వేర్పాటువాది ఇంజనీర్ రషీద్ గెలవడంతో అక్కడి పరిస్థితులపై అనుమానం కలుగుతోంది.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మాదే అంటూ ప్రకటించే ప్రభుత్వం, మన దేశంలో ఉన్న కశ్మీర్‌లో ఏం చేస్తోం దనే ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది. తప్పు చేసినవారిని శిక్షించనంతవరకూ ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. బుజ్జగింపు రాజకీయాలు చేసినా, ఫలితం ఉండదనే విషయం ఈ ఎన్నికలలో నిరూపితమైంది. ఇక్కొటొక్కటిగా జరుగుతున్న ఈ ఘటనల వెనుక ఉన్న ఉద్దేశ్యమేమిటో అందరికీ తెలిసిందే.

దేశం నలుమూలలల్లో తమను తాము శాంతిదూతలుగా చెప్పుకునే ఇస్లామిస్టులు తమ ముసుగులు తీసేసి రకరకాల రూపాలలో హింసకు పాల్పడుతున్నారు. కర్ణాటకలో బీజేపీ మద్దతు దారులను కత్తితో పొడవగా, పశ్చిమబెంగాలులో తృణమూల్ కాంగ్రెస్ బెదిరిం పులకు భయపడి బీజేపీ మద్దతు దారులు ఇళ్లూ వాకిళ్లూ వదిలిపారి పోతుండగా, ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీకి మద్దతు పలికేవారిని బాయ్‌కాట్ చేయవలసిందిగా ఒక మసీదు ఫత్వా జారీ చేసినట్టు తెలుస్తోంది. మతపరమైన ద్వేషాన్ని ఇప్పటికైనా గుర్తించి, కేంద్రం మీనమేషాలు లెక్కించకుండా బాధ్యులైన వారికి తగిన బుద్ధిచెప్పడం ద్వారా ప్రజలలో విశ్వాసం కలిగించాలి. ★

2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకి అత్యధిక స్థానాలను ఇచ్చి, నరేంద్ర మోదీకి మూడోసారి ప్రధాని పీఠాన్ని అందించాయి. పదేళ్ల ఎన్డీఏ ప్రయాణంలో ఇదొక పెద్ద మలుపు. సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తూ సరికొత్త చరిత్రకు మోదీ నాంది పలికారు. 2024 సార్వత్రిక ఎన్నికలు బీజేపీకి మిశ్రమ ఫలితాలు అందించాయి. తమకు పట్టున్న ఉత్తరప్రదేశ్ లాంటి చోట సీట్లు కోల్పోవటం ఇబ్బందికర వాతావరణం తెచ్చినా ఇతర ప్రాంతాల్లో పార్టీ కొన్ని మెరుపులు మెరిపించింది.

3.0 ఎన్నో మెరుపు

ఒడిశాలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. పాతికేళ్ల నవీన్ పట్నాయక్ బీజేడీ ప్రభుత్వాన్ని పంపేసి, బీజేపీ స్వతంత్రంగా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. కర్ణాటకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో పరాజయం పాలైనప్పటికీ లోక్‌సభ ఎన్నికలలో తిరిగి ప్రాభవాన్ని చాటుకోగలిగింది. కేరళలో మొట్ట మొదటిసారి విజయాన్ని రుచి చూసింది. తెలుగు రాష్ట్రాల్లో పట్టును మరింతగా పెంచుకుంది. గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రదర్శించిన పట్టుదలను కొనసాగిస్తూ తెలంగాణలో ఎనిమిది సీట్లను దక్కించుకుంది. తన పాత మిత్రుడు చంద్రబాబును తిరిగి ఎన్డీఏలోకి తీసుకోవాలన్న రాజకీయ చాణక్యం ఫలితం ఇచ్చింది. ఏపీలో 16 స్థానాలను దక్కించుకున్న టీడీపీ, నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో 12 స్థానాలు దక్కించుకున్న జేడీ(యు) ఎన్డీఏలో కొత్త ప్రభుత్వంలో కీలకంగా కానున్నాయి.

ఈ ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు దక్కగా, టీడీపీ 16, శివసేన (షిండే)–7, జేడీ (యు) 12, లోక్ జనశక్తిపార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్) 5 సీట్ల వంతున, ఇంకొన్ని చిన్న చితకా పార్టీల స్థానాలు కలిపి మొత్తం ఎన్డీఏకు 293 సీట్లు లభించాయి. ఓటింగ్ శాతం 42.9 గా నమోదయ్యింది. ఇక ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి స్వయంగా 99 స్థానాలు లభిస్తే, సమాజ్‌వాదీ పార్టీ 37 స్థానాలు, టీఎంసీ 29, డీఎంకే 22. ఉద్ధవ్ ఠాక్రే శివసేన ఎస్ఎస్ (యూబీటీ)–9 స్థానాలు చొప్పున ఇండియా కూటమికి 234 స్థానాలు లభించాయి. ఓట్ల శాతం 41.1 శాతంగా నమోదయ్యింది. ఎన్డీఏ 3.2 శాతం ఓట్లను కోల్పోతే, ఇండియా బ్లాక్ తన 6.9 శాతం ఓట్లను పెంచుకుంది.

కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎప్పుడూ కీలకంగా ఉండే యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో 2019 ఎన్నికలలో ఎన్డీఏ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటి చోట్ల కూడా తన శక్తిని ప్రదర్శించింది. 303 సీట్లతో ఎన్డీఏ తిరుగులేని రీతిలో అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికలలో బీజేపీ మ్యాజిక్ నంబర్ 272 చేరలేదు. దాదాపు 32 స్థానాలు తక్కువ కావడంతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమయింది. రిజర్వేషన్లు నిలిపివేస్తారని, రాజ్యాంగాన్ని మార్చి వేస్తారని ఇండియా కూటమి చేసిన అబద్ధపు ప్రచారాలు జనబాహుళ్యంలోకి బాగా వెళ్లాయని, అవే ఎన్డీఏను దెబ్బతీశాయని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి వంటి నేతలు వ్యాఖ్యానించారు. తాజా ఫలితాలు ఆ అభిప్రాయాన్ని బలపరిచేవే. కానీ రిజర్వేషన్ రద్దు ఆలోచన లేదని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలు చెప్పుకొచ్చారు. అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయినట్టుంది. అతి పెద్ద రాష్ట్రాలయిన యూపీ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బిహార్‌లలో 53 సీట్లు కోల్పోవటం నష్టాన్ని తెచ్చిపెట్టింది.

యూపీలో ఏమైంది?

యూపీని డబుల్ ఇంజన్ సర్కారు కలిగిన రాష్ట్రంగా పెట్టని కోటగా బీజేపీ భావిస్తుంది. 80 లోక్‌సభ స్థానాలున్న యూపీలో 2014లో 71, 2019లో 62 స్థానాలు లభిస్తే ఈ దఫా దాదాపు సగానికి పడిపోయి 33కి పరిమితమైంది. ఇక్కడ 50 శాతంగా ఉన్న ఎన్డీఏ ఓట్ షేర్ 43 శాతానికి పడిపోయింది. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో రామాలయ నిర్మాణం, ప్రాణప్రతిష్ఠ నిర్వహించి హిందూ సమాజం మన్ననలందుకున్న పార్టీ స్థానిక ఓటర్ల మన్ననలను పొందలేకపోవటం ఆశ్చర్యం. రాహుల్ గాంధీ– అఖిలేష్ యాదవ్‌లతో ఇండియా కూటమిలో..ఎస్పీ 37 స్థానాలను (గతం కంటే 32 అదనం), కాంగ్రెస్ 6 స్థానాలను (గతం కంటే ఐదు అధికం) దక్కించుకున్నాయి. గతంలో 10 స్థానాలను సాధించిన మాయావతి బీఎస్పీ సోదిలో లేకుండా పోయింది. రైతుల ఆందోళన, మహిళా రెజ్లర్ల అంశం నేపథ్యంలో యూపీలో రాజకీయ పరిణామాలు మారాయన్న విశ్లేషణలు వస్తున్నాయి. దీనిని పార్టీ ముందుగానే పసిగట్టకపోలేదు. నష్ట నివారణలో భాగంగా రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ)ను రంగంలోకి తెచ్చింది. మరో వైపు మాయావతి ఇండియా బ్లాక్‌కు దూరంగా ఉండటం వల్ల వ్యతిరేక ఓటు చీలిపోయి తనకు కలిసొస్తుందన్న అంచనా వాస్తవం కాలేదు. ప్రధాని మోదీ వారణాసి నుంచి 1,52,513 ఓట్ల మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ విజయం సొంతం చేసుకున్నారు. లక్నో నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మీరట్ నుంచి అరుణ్ గోవిల్, సినీనటి హేమమాలిని (మధుర) విజయాన్ని అందుకున్నారు. సుల్తాన్‌పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మనేకా గాంధీ ఓటమి పాలయ్యారు. బీజేపీ ఫైర్‌బ్రాండ్ స్మృతి ఇరానీ (అమేఠీ) కూడా ఓడిపోయిన వారిలో ఉన్నారు. మహిళల ఓటింగ్ అత్యధికంగా ఉన్న 17 స్థానాల్లో పన్నెండిటిని ఇండియా బ్లాక్ గెలుచుకుంది.

నవీన్ పట్నాయక్ ఏకనాథ్ షిండే హేమమాలిని

లు కొన్ని విరుపులు

రాజ్‌నాథ్ సింగ్ నితీశ్ కుమార్ అరుణ్ గోవిల్

ఆ రాష్ట్రాలు కీలకం

ఈ ఎన్నికల్లో మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బిహార్, ఒడిశాలను బీజేపీ కీలకంగా భావించి దృష్టి పెట్టింది. మిగతా చోట్ల బీజేపీ పూర్తిగా స్థిరపడటమో, స్వల్పపాత్ర పోషించే పాత్రలో ఉండటంతో అక్కడ వచ్చే ఫలితాల వల్ల పార్టీకి పెద్దగా ప్రయోజనం ఉండదని పార్టీ భావించింది. ఇక్కడ మొత్తం ఉన్న లోక్‌సభ స్థానాలు 151.

బిహార్: 30 సీట్లు సాధించి ఎన్డీఏ బిహార్లో మంచి ఫలితాన్నే అందుకుంది. మొత్తం 40 స్థానాల్లో బీజేపీకి 12 (అంతకు ముందు కంటే 5 తక్కువ), ఎన్నికలను ముందుండి నడిపించిన ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జేడీయుకి12 (4 తక్కువ), చిరాగ్ పాశ్వాన్ ఎల్జీపీకి 5 లభించాయి. ఆర్జేడీ4 (గతంలో సున్నా), కాంగ్రెస్ 3 (గతం కంటే 2 ఎక్కువ) సీట్లు పొందాయి. తేజస్వీయాదవ్ ఎన్నికల ప్రచార సభలకు భారీగా జనం హాజరైనా సీట్లు రాలేదు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం 40 లోక్‌సభ స్థానాల్లో 39 బీజేపీ దక్కించుకుంది. 54 శాతం ఓట్‌షేర్ లభించింది. తనకున్న వ్యతిరేకతను పక్కనపెట్టి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తిరిగి ఎన్డీఏ గూటికి చేరారు. ఈసారి బిహార్ ఓటర్లు గందరగోళానికి గురయ్యారని చెబుతున్నారు. అదేగనక జరిగితే, జేడీయూ కీలక ఓటర్లు ప్రధానంగా బాగా వెనకబడిన వర్గాలు (ఈబీసీ)లు పార్టీకి దూరమయ్యే ప్రమాదం ఉందన్న ప్రచారం సాగింది. దాంతో బీజేపీ నష్ట నివారణ చర్యలకు సిద్ధమైంది. ఉదాహరణకు పాట్నాలో ప్రధాని మోదీ నిర్వహించిన భారీ రోడ్ షోలో యువతను లక్ష్యంగా చేసుకున్నారు. నిరుద్యోగ యువతలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లార్చటానికి తనదైన శైలిలో ప్రయత్నించారు. అధికారిక లెక్కల ప్రకారం, బిహార్‌లోని మొత్తం 7.64 కోట్ల ఓటర్లలో 20–29 మధ్య వయసుగల యువత 1.6 కోట్లు ఉన్నారు. ప్రధాని పర్యటన పార్టీ ఎన్నికల ప్రచారానికి కొత్త ఊపు తెచ్చిందని, తాము ఆశించిన విధంగా ఈ దఫా 60 శాతం ఓట్ షేర్ సాధిస్తామని బీజేపీ అధికారప్రతినిధి మనోజ్ శర్మ ప్రకటించారు.

పశ్చిమబెంగాల్ : తృణమూల్ తన పట్టు నిలుపుకుంది. గతం కంటే ఏడు స్థానాలను అధికంగా సాధించింది. బీజేపీ ఆరు స్థానాలు కోల్పోయింది. ఇక్కడ ఉన్న 42 స్థానాల్లోనూ బీజేపీ 12, టీఎంసీ 29 స్థానాలు సాధిస్తే కాంగ్రెస్ ఒక్క స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. 2019లో టీఎంసీ కంచుకోటలను బద్దలుకొట్టి పశ్చిమ బెంగాల్‌లోకి అడుగుపెట్టిన బీజేపీ 18 సీట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. అధికార టీఎంసీకి 22 సీట్లు లభించాయి. ఈసారి పశ్చిమబెంగాల్ తమకు పెద్ద లాభాన్ని అందిస్తుందని మోదీ ఒక ఇంటర్వ్యూలో ధీమా వ్యక్తం చేశారు కూడా.

ఒడిశా: కళింగలో కమల వికాసం జరిగింది. ఈ ఎన్నికల్లో ఒడిశా ఫలితాలను బీజేపీ సాధించిన అతి పెద్ద విజయంగా చెప్పుకోవాలి. గత ఐదు దఫాలుగా అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ ప్రభుత్వాన్ని నిలువరించి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయాన్ని అందుకుంది. 2014లో కేవలం 1 లోక్‌సభ స్థానంలో విజయం సాధించిన బీజేపీ, 2019లో 8కి చేరి, ఇప్పుడు ఏకంగా 20 స్థానాలను దక్కించుకుంది. నవీన్ పట్నాయక్ బీజేడీ పార్టీని ఒక్క సీటుకు పరిమితం చేసింది. అసెంబ్లీ విషయానికొస్తే 147 స్థానాలున్న అసెంబ్లీలో బీజేపీ 78 స్థానాలు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

బీజేడీ 51 స్థానాలను, కాంగ్రెస్ 14 స్థానాలను పొందాయి. మొదట ఒడిశాలో అధికార బీజేడీ, బీజేపీ కూటమిని ఏర్పాటు చేయటానికి ప్రయత్నించాయి. చివరకు విడివిడిగా పోటీకి దిగాయి. గత ఎన్నికల్లో ఇక్కడున్న 21 లోక్‌సభ స్థానాల్లో 8 బీజేపీకి, బీజేడీకి 12, కాంగ్రెస్‌కు ఒక స్థానం దక్కాయి. బీజేడీకి 42.8శాతం, బీజేపీకి 38.4 శాతం, కాంగ్రెస్‌కు 13.4 శాతం ఓట్ షేర్ లభించింది. ఈ దఫా 15 కంటే ఎక్కువ స్థానాలు లభిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా ప్రకటించారు.'ఎన్నికల ఆవరణంలో క్షేత్రస్థాయిలో కీలకమైన పరిణామాలు చోటుచేసుకోవటాన్ని నేను గమనిస్తున్నాను. అది పార్లమెంటు స్థాయిలోనే కాదు. అసెంబ్లీల స్థాయిలోకూడా" అన్నారు ప్రధాని మోదీ. 2019లో మోదీ వేవ్ వల్ల పార్టీ తన ఓట్ షేర్‌ను పెంచుకోగలిగింది. కానీ అసెంబ్లీ స్థాయిలో అదే రకమైన ప్రభావాన్ని చూపలేక పోయింది. ఆ తర్వాత నుంచి బీజేడీని సవాలు చేసే పార్టీగా ఎదిగింది. మరో వైపు బీజేడీ అధినేత దేశంలో దీర్ఘకాలంగా పనిచేసే ముఖ్యమంత్రుల్లో రెండో స్థానంలో ఉన్నారు. 1997 నుంచి అధికారాన్ని కొనసాగిస్తున్నారు.

మహారాష్ట్ర : 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ 51.34 శాతం ఓట్ షేర్‌తో మొత్తం 48 సీట్లలోనూ 41 సాధించింది. బీజేపీ 25 చోట్ల పోటీ చేసి 23 సీట్లలో విజయం సాధిస్తే, తన మిత్రపక్షం శివసేన 23 చోట్ల పోటీ చేస్తే అందులో 18 చోట్ల గెలిచింది. ప్రస్తుతం ప్రధాన పార్టీలయిన శివసేన, ఎన్సీపీలలో చీలిక రావటం వల్ల రాజకీయసమీకరణాల్లో పెనుమార్పులు సంభవించాయి. ఈ రెండు పార్టీల లోని శక్తిమంతమైన భాగస్వాముల మద్దతు బీజేపీకి ఉన్నా, పరిస్థితి మార్మికంగా ఉంది. ఓటర్లు పార్టీ చీలికను ఏ రకంగా అర్థం చేసుకుంటారు? ఎవరికి మద్దతు ఇస్తారనే చర్చలు జోరుగా సాగాయి. ఏకనాథ్ షిండే నాయకత్వంలోని అతిపెద్ద శివసేన వర్గం, అజిత్ పవార్ నేతృత్వంలోని అది పెద్ద ఎన్సీపీ వర్గం తమ వైపే ఉండటం తమకు కలిసొస్తుందని, 2019లో మాదిరిగానే విజయం సాధిస్తామని ఆశించింది.

ఎన్డీఏ విజయాన్ని దెబ్బతీసిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర కూడా ఒకటి. ఇక్కడ బీజేపీ అంతకు ముందు గెలిచిన స్థానాల్లో 14 స్థానాలను కోల్పోయింది. తొమ్మిది సీట్లను మాత్రమే పొందింది. కాంగ్రెస్ 12 స్థానాలను పెంచుకుని మొత్తం 13 సీట్లు దక్కించుకుంది. ఉద్ధవ్ ఠాక్రే శివసేన తొమ్మిది, శరద్ పవార్ ఎన్సీపీ 8, ఇంకో శివసేన 7, ఎన్సీపీ 1 సాధించాయి. ఏది అసలైన సేన, ఏది అసలు ఎన్సీపీ అన్న చర్చలు సాగిన నేపథ్యంలో కాంగ్రెస్, ఉద్ధవ్, పవార్‌ల బృందంతో కూడిన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) 29 సీట్లను దక్కించుకుంది.

హిందీ హార్ట్ ల్యాండ్‌లో

బీజేపీకి విపరీతమైన పట్టు ప్రాంతంగా చెప్పుకునే ఈ రాష్ట్రాల్లో సమీకరణాలు మారాయి. 2019తో పోలిస్తే ఇక్కడ, పశ్చిమ రాష్ట్రాలలోనూ కలిపి మొత్తం 2.3 శాతం పాయింట్లను ఎన్డీఏ కోల్పోయింది. 14.4 శాతం ఓట్లు తగ్గాయి. ఈ మేరకు ఇండీ కూటమి బలపడింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో పరిస్థితిని పైన చెప్పుకున్నాం. ఇక రాజస్థాన్, ఉత్తరా ఖండ్, ఝార్ఖండ్, హరియాణా, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్‌లలో ఓట్ల శాతం గణనీయంగా తగ్గింది. రాజస్థాన్‌లో కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చింది. ఇక్కడ ఎన్డీఏకు 14 స్థానాలు (గతం కంటే 10 తక్కువ) లభిస్తే, ఇండియా కూటమికి 11 స్థానాలు దక్కాయి (పది అధికం). హరియాణాలో బీజేపీ, కాంగ్రెస్ చెరి ఐదు స్థానాలను పంచుకున్నాయి. ఎన్డీఏ అంతకు ముందుతో పోలిస్తే ఐదు స్థానాలను కోల్పోయింది. ఢిల్లీలో 7 స్థానాలను, ఉత్తరాఖండ్‌లో 5 స్థానాలను నిలబెట్టుకోగలిగింది. మధ్యప్రదేశ్‌లో అంతకు ముందు కంటే ఒక స్థానాన్ని అధికంగా పెంచుకుని 29 స్థానాలను, ఛత్తీస్‌గఢ్ లో మరో స్థానాన్ని పెంచుకుని 10 స్థానాలను సాధించింది. హిమాచలప్రదేశ్ లోని నాలుగు పార్లమెంటు స్థానాలను సొంతం చేసుకుంది. ఇది పార్టీకి హ్యాట్రిక్ విజయంగా చెప్పుకోవాలి.

గుజరాత్: మోదీ, షాల స్వరాష్ట్రం. గుజరాత్‌లో బీజేపీ 2014, 2019ల్లో మొత్తం 26 సీట్లతో క్లీన్ స్వీప్ చేసింది. దశాబ్దానికి పైగా ఒక్క సీటు గెలుచుకోలేక దీనావస్థలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఈ సారి ఒక్క సీటు ప్రసాదించి మిగిలిన 25 చోట్ల తన హవాను చాటింది. పార్టీ వ్యూహకర్త, కేంద్ర మంత్రి అమిత్ షా గాంధీనగర్‌లో తన రికార్డును తిరగరాశారు. గతంలో 5.6 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తే, ఈ సారి 7.4 లక్షల మెజార్టీని సాధించటం విశేషం. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సీ.ఆర్.పాటిల్ కూడా తన 2019 నాటి రికార్డును తిరగరాశారు.

ఈశాన్య రాష్ట్రాలలో

ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు అసోం, సిక్కిం, అరుణాచలప్రదేశ్, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, త్రిపుర, మేఘాలయలు మొత్తం 25 మంది పార్లమెంటు సభ్యులను ఎగువ సభకు పంపుతాయి. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలపైన ప్రత్యేక దృష్టి సారించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలకు బాహ్యప్రపంచంతో ప్రత్యేకంగా అనుసంధానం పెరిగింది. ఎన్డీఏ అరుణాచలప్రదేశ్, త్రిపుర స్థానాల్లో గతంలో గెలిచిన 2 సీట్లను నిలబెట్టుకుంది. అసోంలో రెండు సీట్లు, 1.6 శాతం ఓట్లు పెంచుకుని 11స్థానాలను సంపాదించింది. మణిపూర్‌లో రెండు సీట్లను, మేఘాలయలో ఒక్క సీటుని, నాగాలాండ్‌లో ఒకసీటుని కోల్పోయింది. మొత్తంగా చెప్పాలంటే, ఎన్డీయే కూటమి 2019తో పోలిస్తే మూడు సీట్లను కోల్పోయింది. బీజేపీ పరంగా చూస్తే అది పోటీ చేసిన 17 స్థానాల్లో 4 కోల్పోయింది.

2019లో, చైనా ప్రభుత్వాధినేత షి జిన్‌పింగ్‌తో భేటీకి తమిళనాడు తీర ప్రాంతం మామల్ల పురాన్ని ఎంచుకున్నారు. అంతర్జాతీయ వ్యవహారాలతో పాటు చెన్నైతో బంధాన్ని పెంచటంపైన దృష్టి సారించారు. సెప్టెంబరు, 23లో కొత్త పార్లమెంటు భవనం ప్రారం భోత్సవం సందర్భంగా సెంగోల్ ఆవిష్కరించారు మోదీ.

మరోవైపు తమిళనాడులో పార్టీ పునర్వవస్థీ కరించేందుకు మోదీతో పాటు, అమిత్ షా, జెపీనడ్డాలు కూడా కృషి చేశారు. దూకుడుగా వ్యవహరించే మాజీ ఐపీఎస్ అధికారి కె.అన్నామలైకు పార్టీ రాష్ట్ర బాధ్యతలను అప్పగించారు. 39 ఏళ్ల చిన్న వయసులో పార్టీ బాధ్యతలు దక్కిన వాళ్లెవరూ లేరు. ఈ అవకాశాన్ని అన్నామలై ఉపయోగించు



చంద్రబాబు

పవన్ కల్యాణ్

దక్షిణాది ప్రత్యేకం

దక్షిణాదిన 'మిషన్ 50' లక్ష్యంగా బీజేపీ ఈ దఫా ఎన్నికల గోదాలోకి దిగింది. ఇక్కడ ఉన్న ఐదు రాష్ట్రాలు తమిళనాడు (39 సీట్లు), కర్ణాటక (28 సీట్లు). ఆంధ్రప్రదేశ్ (25), కేరళ (20). తెలంగాణ (17), పాండిచ్చేరి (1)వంతున 130 మంది ఎంపీలను పార్లమెంటుకు పంపుతాయి. 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ 29 సీట్లు సాధించింది. అందులో 25 కర్ణాటక నుంచి కాగా మిగిలిన నాలుగు తెలంగాణ నుంచి దక్కించుకుంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచేరిలోని 85 సీట్లలోనూ తన ఖాతా ప్రారంభించలేకపోయింది. తన పోటీ చేసిన స్థానాల్లో 22 శాతం ఓట్లు దక్కించుకుంది. ఇది అంతకు ముందు కంటే మెరుగయిన ఫలితం. 2014లో పార్టీ 21 సీట్లు సాధించింది.

తమిళనాడు నుంచి 20 సీట్లు దక్కించుకోవాలని పార్టీ లక్ష్యంగా విధించుకుంది. మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దీనికి సంబంధిం చిన ప్రణాళికలు ఊపిరిపోసుకున్నాయి. అక్టోబరు

కున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే విజయం సాధించటంతో కేవలం నాలుగు సీట్లు మాత్రమే దక్కించుకున్న బీజేపీ తనకు మిత్రపక్షంగా ఉన్న ఏఐడీఎంకే తో మద్దతు గురించి పునరాలోచించింది. అన్నామలై ఒక వైపు డీఎంకేతోపాటు, ఏఐడీఎంకేపైన విమర్శల దాడి చేశారు. దాంతో సెప్టెంబరు 2023లో బీజేపీ, ఏఐడీఎంకెల మధ్య తెగిపోయింది. బీజేపీ కొత్త కూటమిని ఏర్పాటు చేసుకుంది. పార్టీ తనకు తానుగా 19 సీట్లలోనూ (2019తో పోలిస్తే 14 అధికం), మిగిలిన 20 చోట్ల కూటమి భాగస్వా ములకి టిక్కెట్టిచ్చింది. తమిళనాడులో ఏఐడీఎంకే నానాటికి బలహీనపడుతోందని, తాను పార్టీలో ప్రధాన పోటీదారుగా ఎదగటానికి అవకాశం ఉందని భావిస్తోంది. దాంతో ఈ ఏడాది జనవరి నుంచి ప్రధాని తనకు తానుగా ఏడుమార్లు పర్యటించారు. దాదాపు 11 ర్యాలీల్లో పాల్గొన్నారు. తనకు తానుగా 15 శాతం, భాగస్వాములతో కలిసి 20 శాతం సాధించి.. 2026 అసెంబ్లీ ఎన్నికలు వచ్చేనాటికి

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

డీఎంకే సవాలు చేసే స్థాయికి ఎదుగుతా మని పార్టీ ఆశాభావంతో ఉన్నారు.

దక్షిణాదిన బీజేపీకి పట్టున్న రాష్ట్రం కర్ణాటక. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి పాలవ్వటంతో పార్టీలో మార్పులు చేర్పులు చేసుకుంది. 2019 ఎన్నికల్లో వచ్చిన 25 సీట్లు చెక్కుచెదరకూడదన్న ఉద్దేశంతో తన పాత మద్దతుదారు, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమార స్వామి ఆధ్వర్యంలోని జేడీ(ఎస్)తో చేతులు కలిపింది. కాంగ్రెస్ ను దెబ్బతీయటానికి వొక్కలిగలు ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండే మూడు చోట్ల జేడీ(ఎస్)కు టిక్కెట్ ఇచ్చారు. లింగాయత్‌లను ఆకట్టుకునేందుకు, మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్ప కుమారుడు బీవై విజయేంద్రకు పార్టీ బాధ్యతలు అప్పచెప్పారు.

కె. అన్నామలై — రాజీవ్ చంద్రశేఖరన్

పాండిచ్చేరిలో ఉన్న ఒకే ఒక లోక్‌సభ స్థానంలో ఎన్డీఏ ప్రభుత్వ హయంలో హోం మంత్రిగా పనిచేసిన ఎ.నమశ్శివాయంను పార్టీ రంగంలోకి దింపింది. కాంగ్రెస్ తరపున సిట్టింగ్ ఎంపీ, రెండు సార్లు సీఎంగా పని చేసిన వి. వైద్యలింగం తలప డ్డారు. ఈ స్థానం ఈసారి కాంగ్రెస్ గెలుచుకుంది.

భారత దక్షిణ భాగంలో మరింతగా చొచ్చుకు పోవాలని బీజేపీ చేసిన ప్రయత్నాలు ఫలితమిచ్చాయి. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, సాధించిన సీట్లు అందుకు తార్కాణం. కేరళలో తొలి అడుగు పడింది. ఏపీలో చంద్రబాబుతో జతకట్టటం అనేది ఎన్డీయేకు కలిసొచ్చింది. ఎన్డీయే భాగస్వామిగా ఉన్న జనసేన తన పోటీ చేసిన అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లోనూ ప్రజాదరణను మరింతగా పెంచుకుంది.

ఎన్నికలు చెబుతున్న పాఠాలు

1.2019 ఎన్నికలతో పోలిస్తే 2024 ఎన్నికల నాటికి ఎన్డీఏ భారత దేశం తూర్పు రాష్ట్రాలలో 1.7 శాతం, దక్షిణాదిన 7.6శాతం, నార్త్‌లోని హిందీయేతర రాష్ట్రాల్లో 2.6 శాతం ఓట్లను పెంచుకోగలిగింది.

2.పశ్చిమాన 14.4,హిందీ హార్ట్ ల్యాండ్‌లో 2.3 శాతం,ఈశాన్యంలో 1.5శాతం ఓట్ల శాతాన్ని కోల్పోయింది.

3.అర్బన్, సెమీఅర్బన్, రూరల్ ప్రాంతాల ఓటర్లు ఇండియా కూటమికి మద్దతు పలికితే, సెమిరూరల్ ప్రాంతాల ఓటర్లు ఎన్డీయే మద్దతు పలికారు. ఇక్కడ ఎన్డీయే తన ఓటు బ్యాంకును 2.5 శాతం పెంచుకోగలిగింది.

4.ఎస్సీ రిజర్డ్ స్థానాల్లో ఎన్డీయేకు గణనీయంగా మద్దతు లభించింది. ఆ పార్టీకి గత ఎన్నికలతో పోలిస్తే అదనంగా 1.8 శాతం మద్దతు లభించింది. ఎస్టీ నియోజకవర్గాల్లో ఇండియా కూటమి వైపు మొగ్గ కనిపించింది.

5.బీజేపీ మొత్తం ఆరు మెట్రోల్లో మూడు చోట్ల తన పట్టు సాధించింది. ఢిల్లీ, బెంగళూరుల్లో ఇంతకు ముందే తన ప్రాభావాన్ని చాటగా ఇప్పుడు కొత్తగా హైదరాబాద్‌ను తన ఖాతాలోకి చేర్చుకుంది.

6.2019లో ఎన్డీఏ గెలిచిన స్థానాల్లో 299 చోట్ల తిరిగి పోటీ చేస్తే దాదాపు 200 వరకూ స్థానాలను తిరిగి దక్కించుకోగలిగింది. అలాగే గతంలో ఓడిపోయిన 99 స్థానాల్లో పోటీ చేస్తే 27 స్థానాలు గెలవగలిగింది. అప్పుడు పోటీ చేయని 41 స్థానాల్లో పోటీ చేస్తే తొమ్మిది విజయం సాధించారని ఒక ఆంగ్లపత్రిక విశ్లేషించింది.

కాంగ్రెస్‌తో ముఖాముఖీ తలపడిన రాష్ట్రాల్లో 2009లో.. 173 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ తలపడితే బీజేపీ 80 స్థానాలు (41 శాతంఓట్లు), కాంగ్రెస్ 93 స్థానాలు (42.6శాతం) దక్కించు కున్నాయి. 2014లో 189 సీట్లలో బీజేపీకి 166 (50.9 శాతం), 2019లో 190కి 175 సీట్ల (56.5 శాతం)ను బీజేపీ గెలుచుకుంది. ఇక 2024

భారత దక్షిణ భాగంలో మరింతగా చొచ్చుకు పోవాలని బీజేపీ చేసిన ప్రయత్నాలు ఫలితమిచ్చాయి. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, సాధించిన సీట్లు అందుకు తార్కాణం. కేరళలో తొలి అడుగు పడింది. ఏపీలో చంద్రబాబుతో జతకట్టటం అనేది ఎన్డీయేకు కలిసొచ్చింది. ఎన్డీయే భాగస్వామిగా ఉన్న జనసేన తన పోటీ చేసిన అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లోనూ ప్రజాదరణను మరింతగా పెంచుకుంది.

వచ్చేనాటికి 215 సీట్లలో బీజేపీ 153 సీట్లు (51శాతం) సాధించింది. 62 సీట్లలో కాంగ్రెస్ బీజేపీని ఓడించింది. (28.9 శాతం)

జాతీయవాదం, సాంస్కృతి పునాదితో మనుగడ సాగించే బీజేపీ 1980లో ఏర్పాటయ్యింది. దాని మూలాలు, సిద్ధాంతాలు జనసంఘ్‌కు కొనసాగింపే అయినా ముస్లింలలోనూ పార్టీ తన ఆదరణను పెంచుకుంటూ వచ్చింది. 2009లో కేవలం 4 శాతం మంది బీజేపీకి ఓటు వేస్తే, 2014లో 9 శాతానికి, 2019లో 19శాతానికి హెచ్చింది. (ఆ ఏడాది 30 శాతంమంది ముస్లింలు కాంగ్రెస్ వైపు మళ్లితే మిగిలిన వారు చీలిపోయిన ప్రాంతీయ పార్టీల వైపు మొగ్గు చూపారు). ఈ ఏడాది పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయవకాశాలను దృష్టిలో ఉంచుకుని నాలుగో వంతు ఎంపీలను మార్చి, కొత్త వారికి అవకాశం ఇచ్చింది. అవకాశం కోల్పోయిన వాళ్లలో ఎక్కువ మంది అనుభవం ఉన్న వారు కావటం విశేషం. దీనితో నేతలు ఎవరైనా కష్టపడి పనిచేయవలసి తీరవలసిందే అన్న అభిప్రాయంతో ఉంటారు. పార్టీ ప్రచారంలో, కార్యాచరణలో బీజేపీది వినూత్నశైలి. 2000 మంది జనాభా ఉన్న చిన్న గ్రామంలో కూడా 18 నుంచి 20 వరకూ మీడియా వ్యాన్లు పార్టీ సందేశాన్ని ఎప్పటికప్పుడు ప్రచారం చేస్తూంటాయి. పార్టీ అనుసరించే 'నో యువర్ కస్టమర్' డేటా బేస్ చూస్తే ప్రఖ్యాత కంపెనీలు సిగ్గుపడవలసి వస్తుంది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు సాధించాలన్న లక్ష్యంతో బీజేపీ నేతలు అలుపెరగని కృషి చేశారు. 180పైగా ర్యాలీలు, రోడ్ షోల్లో ప్రధాని మోదీ స్వయంగా పాల్గొన్నారు.

"ఈ దేశ ప్రజలు బీజేపీపైనా, ఎన్డీయేపైన అపారమైన విశ్వాసం ఉంచారు. ప్రజా స్వామ్యం సాధించిన అపూర్వ విజయం ఇది. వికసిత భారత్ విజయం ఇది. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ మంత్రం ఇది" అని బీజేపీ కార్యకర్తలతో తన ఆనందాన్ని పంచుకున్నారు మోదీ. ★

అరుణాచల్‌ప్రదేశ్‌లో అద్భుతమే జరిగింది

2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ కాస్త వెనుకబడడంతో అరుణాచల్ ప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలలో ఆ పార్టీ సాధించిన చరిత్రాత్మక విజయం దేశం దృష్టికి సరిగా చేరలేదు. 'సూర్యుడు ఉదయించే భూమి'గా పేరున్న అరుణాచల్‌లో 10 అసెంబ్లీ స్థానాలను కమలం ముందే ఏకగ్రీవంగా గెల్చుకుంది. ఆ విధంగా ఈ ఈశాన్య భారత రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్‌లో బీజేపీ ప్రభంజనంతో పాటు చరిత్ర సృష్టించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో మొత్తం 60 స్థానాలు ఉండగా బీజేపీ 46 చోట్ల విజయం సాధించింది.

అరుణాచల్‌లో 10 అసెంబ్లీ స్థానాలను బీజేపీ ఏకగ్రీవంగా గెల్చుకుంది. ముఖ్యమంత్రి పెమా ఖండూ బరిలో నిలిచిన ముక్తో అసెంబ్లీ స్థానం కూడా అందులో ఒకటి. మిగిలిన 50 స్థానాలకు పోలింగ్ జరిగింది. వాటిలో 36 సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకోగలిగింది. నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) 5, నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ (ఎన్‌సీపీ) 3, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ (పీపీఏ) 2 స్థానాల్లో విజయం సాధించాయి. 19 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ ఒకే ఒక్క స్థానంలో గెలుపుతో సరిపెట్టుకుంది. మూడు నియోజకవర్గాల్లో స్వతంత్రులు జయభేరీ మోగించారు. రాష్ట్రంలో తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగిన 20 మంది ఈ దఫా విజయం సాధించారు. వారిలో బీజేపీ నుంచి అత్యధికంగా 11మంది ఉన్నారు. 2019లో బీజేపీ 41 సీట్లు గెల్చుకోవడం ద్వారా అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి గమనార్హం.

రాష్ట్రంలో బీజేపీ తరఫున ఎన్నికల బరిలో దిగిన నలుగురు మహిళా అభ్యర్థులూ – దాసంగ్లూ పుల్ (హాయులియాంగ్), త్సెరింగ్ ల్హాము (లుమ్లా), చకత్ అబోహ్ (ఖోంసా పశ్చిమ), న్యాబీ జిని దిర్చీ (బసర్) – విజయభేరీ మోగించారు. వీరిలో దాసంగ్లూ పుల్ ఏకగ్రీవంగా ఎన్నికవడం గమనార్హం. అరుణాచల్‌లో బీజేపీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలందరినీ ప్రధాని మోదీ అభినందించారు. పార్టీపై మళ్లీ నమ్మకం ఉంచినందుకు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం కమలదళం మరింతగా శ్రమిస్తుందని హామీ ఇచ్చారు. మోదీ మార్గదర్శనం, దార్శనికత బీజేపీ విజయంలో కీలకపాత్ర పోషించాయని సీఎం పెమా ఖండూ పేర్కొన్నారు.

పెమా ఖండూ

సిక్కింలో మరోసారి ఎస్‌కేఎం

సిక్కింలో సిక్కిం క్రాంతికారీ మోర్చా (ఎస్‌కేఎం) అధికారాన్ని నిలబెట్టుకుంది. రాష్ట్రంలో మొత్తం 32 శాసనసభ నియోజక వర్గాలు ఉండగా ఆ పార్టీ ఏకంగా 31 సీట్లతో అఖండ విజయం సాధించింది. 2019 వరకు రాష్ట్రాన్ని వరుసగా పాతికేళ్లపాటు పాలించిన సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎస్‌డీఎఫ్)ను ఒకే ఒక్క స్థానానికి పరిమిత మైంది. సిక్కిం క్రాంతికారీ మోర్చా వరుసగా రెండోసారి సర్కారును ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఎస్‌కేఎం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ తాను బరిలో దిగిన రెండు నియోజక వర్గాల్లోనూ (రినాక్, సోరెంగ్–చాకుంగ్) ఏడువేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019లో 17 సీట్లను గెల్చుకోవడం ద్వారా ఎస్‌కేఎం అధికారంలోకి వచ్చింది.

అరుణాచల్‌ప్రదేశ్ మొత్తం అసెంబ్లీ స్థానాలు 60		
పార్టీ	వచ్చిన సీట్లు	ఓట్లశాతం
భాజపా	46	54.57
ఎన్‌పీపీ	5	16.11
ఎన్‌సీపీ	3	10.43
పీపీఏ	2	7.24
కాంగ్రెస్	1	5.56

సిక్కిం మొత్తం శాసనసభ స్థానాలు : 32		
పార్టీ	వచ్చిన సీట్లు	ఓట్లశాతం
ఎస్‌కేఎం	31	58.38
ఎస్‌డీఎఫ్	1	27.37
భాజపా	0	5.18
కాంగ్రెస్	0	0.32


తమాంగ్

ఎస్‌డీఎఫ్ అధ్యక్షుడు, మాజీ సీఎం పవన్‌కుమార్ చామ్లింగ్ తాను పోటీచేసిన రెండు స్థానాల్లోనూ (పోక్లోక్ కామ్రాంగ్, నామ్‌చెబుంగ్) పరాజయం పాలయ్యారు. చామ్లింగ్ 1994 నుంచి 2019వరకు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 8 సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

సిక్కింలో బీజేపీ ఓడిపోయింది. 31 నియోజక వర్గాల్లో పోటీ చేసిన ఆ పార్టీ ఎక్కడా విజయం సాధించలేదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే దిల్ రామ్ థాపా అపర్ బుర్తుక్ నియోజక వర్గంలో ఎస్‌కేఎం అభ్యర్థి కలా రాయ్ చేతిలో 2,968 ఓట్ల తేడాతో ఓడిపోయారు. రాష్ట్రంలో బీజేపీకి 12మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండగా సీట్ల పంపిణీపై ఎస్‌కేఎంతో చర్చలు విఫలమవడంతో ఒంటరిగా ఎన్నికల బరిలో దిగింది. సిక్కింలో కాంగ్రెస్ కూడా ఖాతా తెరవలేకపోయింది. ఆ పార్టీకి మరీ దారుణంగా నోటా (0.99%) కంటే తక్కువగా కేవలం 0.32% ఓట్లు వచ్చాయి.

భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్, ఎస్‌డీఎఫ్ ఉపాధ్యక్షుడు భైచుంగ్ భూటియా బార్ఫుంగ్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఎస్‌కేఎం అభ్యర్థి రిక్షల్ దోర్జీ భూటియా చేతిలో 4,346 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. భైచుంగ్ భూటియా అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఎస్‌డీఎఫ్‌లో చేరారు. తన హమ్రో సిక్కిం పార్టీని దానిలో విలీనం చేశారు.

సిక్కింలో అధికారాన్ని నిలబెట్టుకున్న ఎస్‌కేఎంకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం తమాంగ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు 'ఎక్స్'లో తెలిపారు. తమకు అభినందనలు తెలిపినందుకుగాను మోదీకి తమాంగ్ ధన్యవాదాలు చెప్పారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో ఏప్రిల్ 19న పోలింగ్ జరిగింది. రాజ్యాంగ సంక్షోభం తలెత్తకుండా ఫలితాలు జూన్ 2న వెలువరించారు. జూన్ రెండుతోనే ఆ అసెంబ్లీల కాల పరిమితి ముగిసిపోయింది. ★

అక్కడ పశ్చిమ బెంగాల్, ఇక్కడ కేరళ, తమిళనాడు.. మచ్చుకైనా ప్రజాస్వామ్యం కనపడని ప్రభుత్వాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలు. అవినీతి, హింసాకాండ, బుజ్జగింపు ఫలితంగా పెట్రేగిన మతోన్మాదం వంటి వాటికి ఆలవాలాలు కూడా. ఇవే పెట్టని కోటలుగా అక్కడ మూడు పార్టీలు రాజ్యమేలుతున్నాయి. ఈసారి ఆ అరాచక పాలనలకు అడ్డుకట్ట పడుతుందని, బీజేపీ అక్కడ కూడా ఉనికిని చాటుకుంటుందని అంతా భావించారు. కానీ అలా జరగలేదు. పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దకాలంగా అణచివేత కొనసాగుతున్నది. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చినట్టు దాఖలాలు ఉన్నాయి. సనాతన ధర్మం కేన్సర్ అంటూ మెజారిటీ ప్రజల మనోభావాలను దారుణంగా అవమానించిన చరిత్ర తమిళనాడును ఏలుతున్న డీఎంకేది. కేరళలో అటు ప్రభుత్వ అణచివేత, ఇటు ముస్లిం మతోన్మాదం జమిలిగా సాగుతున్నాయి. అయినా మళ్లీ పాత పార్టీలే గెలవడం విచిత్రం.

బీజేపీ...ఆ మూడు రాష్ట్రాలు

సర్వేల అంచనాలకు భిన్నంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ప్రజల తీర్పు వెలువడటం ఎగ్జిట్‌పోల్స్ శాస్త్రీయతపై మరోసారి అనుమానాలు వ్యక్తం కావడానికి దోహదం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 26-31 స్థానాల్లో గెలుపు సాధిస్తుందని, తృణమూల్ కేవలం 11-14 స్థానాలకే పరిమితమవుతుందన్న ఎగ్జిట్ పోల్ అంచనాలు కూడా తల్లక్రిందులవడమే కాదు బీజేపీ ఆశలకు గండి కొట్టాయి. ఇండియన్ సోషల్ ఫ్రంట్ వంటి ముస్లిం పార్టీకి పరోక్షంగా బీజేపీ మద్దతునిచ్చినా ముస్లిం ఓట్లలో చీలిక రాలేదు. రాష్ట్రంలో ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐఎంఎఫ్) తాను ముస్లింలకు ప్రతినిధిగా చెప్పుకుంటుంది. బీజేపీ మద్దతున్నప్పటికీ ఇది బలహీనపడటం మమతకు లాభం చేకూర్చింది. ముఖ్యంగా ముస్లింల ఓట్లు చీలకుండా, గంపగుత్తగా టీఎంసీకి పడటం మమత విజయానికి ప్రధాన కారణం. బెంగాల్ పరిస్థితుల రీత్యా నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఇక్కడ హిందూత్వను మరింత దూకుడుగా విస్తరించేందుకు 'భద్రలోక్' వర్గాన్ని ప్రోత్సహించారు. టీచర్ల రిక్రూట్‌మెంట్ స్కామ్ వంటివి తమను కాపాడతాయని భావించినా ఫలితమివ్వలేదు. అవినీతి, బంధుప్రీతి, స్కామ్‌లతో నిండిన మమతా ప్రభుత్వానికి ప్రస్తుతం అక్కడి సుసంఘటిత ముస్లిం ఓట్లు (30%) శ్రీరామ రక్షగా నిలిచాయి. మమత విజయం వెనుక ఉన్న కిటుకు ఇదే! ముస్లింలలో గణనీయంగా ఓట్లు చీలితే తప్ప మమతను ఓడించడం సాధ్యంకాదన్న సత్యం మరోసారి స్పష్టమైంది.

తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఎన్‌డీఏ ఖాతా తెరవడం ఖాయమని ఇండియా టుడే, యాక్సిస్ ఇండియా సర్వేలు అంచనా వేశాయి. తమిళనాడులో ఎన్డీఏ కూటమి 2-4 సీట్లు సాధిస్తుందని వేసిన అంచనాలు నిజం కాలేదు. అయినప్పటికీ ఆ రాష్ట్రాల్లో సుస్థిర స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నించిన బీజేపీ సీట్ల రూపంలో ఫలితాలు సాధించనప్పటికీ, ఓట్ల శాతాన్ని గణనీయంగా పెంచుకోగలిగింది. కేరళలో విస్తరణకు బీజేపీ ఎందరో కార్యకర్తలను బలి చేసుకుంది. ఇది పీఎఫ్ఐ పుట్టిన నేల. ముస్లిం మతోన్మాదం ఎక్కువ. అయితే క్రైస్తవులు నెమ్మదిగా వాస్తవాలు తెలుసుకుని బీజేపీకి దగ్గరవుతున్నారు. ఆ ఫలితాలే ఇప్పుడు కనిపించాయి.

ఒక పార్టీ ఎన్నికల్లో విజయం సాధించడానికి ముందు తన స్థానాన్ని విస్తరింపజేసుకోవాలి. ప్రస్తుతం బీజేపీకి రెండు రాష్ట్రాల్లో ఒనకూడిన ప్రయోజనం ఇదే! రాబోయే ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రస్తుతం పార్టీకి ఒక భూమిక ఏర్పడిందనే చెప్పాలి. ద్రవిడవాదానికి పెట్టనికోటగా ఉన్న తమిళనాడులో పాగా వేసేందుకు, బీజేపీ రెండేళ్ల క్రితం నుంచే తన వ్యూహాన్ని అమలుచేస్తూ వచ్చింది. ద్రవిడ వాదాన్ని, 'సనాతన ధర్మంతో', 'ప్రాంతీయ వాదాన్ని', 'జాతీయ వాదం'తో ఒక పద్ధతి ప్రకారం ఎదుర్కొంటూ వచ్చింది. రాజకీయంగా మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలైని తమిళనాడు పార్టీ అధ్యక్షుడిగా రంగంలోకి దింపింది. ఆయన రాక తమిళ రాజకీయాల్లో బీజేపీ ఒక 'కుదుపు' తెచ్చిందనే చెప్పాలి. ఇది సీట్ల రూపంలో ఫలితమివ్వకపోయినా రాష్ట్రంలో పార్టీ విస్తరణకు, 2026 అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ పునాది ఉపయోగపడగలదు. అయితే బీజేపీతో పొత్తును కాదనుకోవడం వల్ల అన్నాడీఎంకే నష్టపోయింది.

మమత

కేరళలో అరుణకాంతుల మధ్య కమలం తొలిసారి విప్పారింది. త్రిస్సూర్ స్థానంలో సురేష్ గోపి విజయంతో బీజేపీ ఖాతా తెరచింది. తమిళనాడుతో పోలిస్తే కేరళలో తన ఉనికిని చాటడంలో బీజేపీ విజయం సాధించిందనేది స్పష్టం. ఒకప్పుడు 6.54% గా ఉన్న ఓట్ల వాటా ఇప్పుడు 16.67%కు పెరగడం పార్టీ క్రమంగా బలపడుతున్న వైనాన్ని తెలియజేస్తోంది.

పశ్చిమబెంగాల్

మొత్తం 42 స్థానాల్లో టీఎంసీ 29 సీట్లలో (+7) విజయం సాధించగా, బీజేపీ 12 స్థానాల్లో (-6) కాంగ్రెస్ ఒక్క స్థానంలో (-1) గెలుపొందాయి. ఎగ్జిట్ పోల్స్‌లో న్యూస్ ఎక్స్, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి రాష్ట్రంలో 21-24 సీట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు 18-21 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఆ అంచనాలను తల్లక్రిందులు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ 29 స్థానాల్లో గెలవడం విశేషం. పశ్చిమబెంగాల్ అంటేనే ఎన్నికల హింసకు మారుపేరు. గత ఎన్నికల మాదిరిగానే ఈసారి ఎన్నికల్లో కూడా పార్టీల మధ్య ఘర్షణలు జరిగాయి. వీటివల్ల ఎన్నికల సంఘం రెండు బూత్‌ల్లో జూన్ 3వ తేదీన రీపోలింగ్‌కు ఆదేశించడమే ఇందుకు దృష్టాంతం.

పార్లమెంట్‌లో ధిక్కరణ ఆరోపణలు ఎదుర్కొన్న మహువా మొయిత్రా కృష్ణనగర్ నుంచి బీజేపీ అభ్యర్థి అమృతారాయ్‌పై (50వేల మెజారిటీ), బరహంపూర్

స్టాలిన్

నుంచి కాంగ్రెస్ అభ్యర్థి అధిరంజన్ చౌదరిపై టీఎంసీ అభ్యర్థి పఠాన్ యూసుఫ్ (85,022 మెజారిటీ), డమ్‌డమ్ నుంచి టీఎంసీ అభ్యర్థి సౌగత్ రాయ్(65 వేలకు పైగా ఓట్ల మెజారిటీ), సందేశ్‌ఖలి సంఘటన జరిగిన బసిర్హాత్ లోక్‌సభ నియోజవర్గం నుంచి టీఎంసీ అభ్యర్థి ఎస్.కె. నూరుల్ ఇస్లాం, బీజేపీ అభ్యర్థి రేఖాపత్రాపై (3.34 లక్షల ఓట్ల మెజారిటీ) గెలిచారు. కోల్‌కతా (ఉత్తరం) 4.54 లక్షల ఓట్ల మెజారిటీతో, కోల్‌కతా (దక్షిణం)1.9 లక్షల ఓట్ల మెజారిటీతో కూడా టీఎంసీ ఖాతాలోకి వెళ్లాయి. డైమండ్ హార్బర్ నుంచి పోటీచేసిన అభిషేక్ బెనర్జీ ఏకంగా 7.1లక్షల ఓట్ల రికార్డు మెజారిటీతో బీజేపీ అభ్యర్థి అభిజిత్ కుమార్‌పై విజయం సాధించారు.

జాతీయ స్థాయిలో 400 సీట్లను సాధించాలన్న లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్‌లో తీవ్రస్థాయిలో ప్రచారం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, సందేశ్‌ఖలి సంఘటనను ప్రధానాంశాలుగా తన ప్రచారాన్ని కొనసాగించింది. నిజానికి సందేశ్ ఖలి సంఘటనపై ఆశలు పెట్టుకున్నది కూడా. ప్రధాని నరేంద్రమోదీ పశ్చిమబెంగాల్‌లో తమ పార్టీ మంచి పని తీరు ప్రదర్శించబోతున్నదని ఒక దశలో పేర్కొనడానికి బహుశా ఇదే కారణమై ఉండవచ్చు. కోల్‌కతా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ్, సందేశ్‌ఖలి సంఘటన బాధితురాలు

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

రేఖాపత్రాను ఎన్నికల బరిలో దించడం ద్వారా బీజేపీ తన మద్దతును మరింత విస్తృతం చేసుకోవ డానికి యత్నించింది. రేఖాపత్రాను బసిర్హాత్ పార్లమెంట్ స్థానం నుంచి అభ్యర్థిగా రంగంలోకి దింపడంతో ఈ స్థానంపై దేశవ్యాప్త చర్చ జరిగింది. విశేష మేమంటే బసిర్హత్ లోక్‌సభ స్థానంలో రేఖా పత్రా గెలవబోవడంలేదని, ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి హాజీ నూరుల్ ఇస్లామ్‌కే విజయం దక్కుతుందని ఇండియాటుడే-యాక్సిస్ మై ఇండియా చెప్పిన జోస్యం నిజమైంది. బసిర్హత్ స్థానంలో మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెట్లుండగా వీటిల్లో సందేశ్‌ఖలి ఒకటి. ఇక్కడే మహిళలపై అత్యాచారాలు, భూఆక్రమణలు, హింసాకాండతో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. వీటికి వ్యతిరేకంగా ఈ అసెంబ్లీ నియోజక వర్గంలో మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో సందేశ్‌ఖలి నియోజక వర్గంలో బీజేపీ ఆధిక్యత సాధించినా మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో వెనుకబడుతుందన్న సర్వే అంచనాలు నిజమయ్యాయి. ఎందుకంటే ఈ నియోజక వర్గంలో ముస్లింల జనాభా 70శాతం!

2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టీఎంసీపైనే విమర్శలను కేంద్రీకరించింది తప్ప మమతపై వ్యక్తిగత దాడి తీవ్రతను తగ్గించింది. ఆమెకున్న పలుకుబడి నేపథ్యంలో ఈ జాగ్రత్త తీసుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భాజపా డబుల్ ఇంజన్ సర్కార్‌ను ముందుకు తీసుకెళ్లింది. ఈసారి సందేశ్‌ఖలి బాధితురాలు రేఖపత్రా, కృష్ణనగర్ స్థానం నుంచి అమృతారాయ్‌ని మోదీ స్వయంగా ప్రమోట్ చేసినా ఓటమి పాలవడం గమనార్హం. 13సంవత్స రాలుగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్న మాట వాస్తవం. మమత ప్రభుత్వంలో విద్యా శాఖ మాజీ మంత్రి పార్థా చటర్జీ, ఆహారశాఖ మాజీ మంత్రి జ్యోతిప్రియా మాలిక్‌లు ప్రస్తుతం అవినీతి ఆరోపణలపై జైల్లో ఉన్నారు. మమత సమీప బంధువు అభిషేక్ బెనర్జీ కూడా అవినీతి ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలనుంచి విచారణ ఎదుర్కొంటున్నారు.

సింగూరులో టాటా నానో ఫ్యాక్టరీ సమస్య, నందిగ్రామ్ ఆర్థిక మండలి ఏర్పాటు విషయంలో లెఫ్ట్ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మమత బెనర్జీ మూడున్నర దశాబ్దాల లెఫ్ట్ పాలనకు చరమగీతం పాడారు.

విచిత్రమేమంటే మమతా బెనర్జీ ప్రభుత్వ హయాంలో శారదా గ్రూపు, రోజ్‌వ్యాలీ ఆర్థిక కుంభకోణాలు, నారదా స్టింగ్ ఆపరేషన్, బొగ్గు అవకతవకలు, పశువుల అక్రమ రవాణా కేసు, 2022 ఎస్.ఎస్.సి. రిక్రూట్‌మెంట్ కుంభకోణం వంటివి చోటుచేసుకున్నప్పటికీ, బీజేపీ వాటిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోవడం లేదా ప్రజలు ముఖ్యంగా ముస్లిం సమాజం వాటిని పట్టించు కోకపోవడం ఆమె అధికారంలో కొనసాగడానికి ప్రధాన కారణం!

తమిళనాడు

తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి 39 స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో కలిసి మొత్తం 40 స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది. పుదుచ్చేరి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. బీజేపీ దించిన అన్నామలై సృష్టించిన ప్రభంజనం సీట్ల రూపంలో ప్రతిఫలించకపోయినా, పార్టీ విస్తృతికి దోహదం చేసిందని చెప్పాలి.

2023 సెప్టెంబర్‌లో అన్నాడీఎంకే బీజేపీ పొత్తు విచ్ఛిన్నమైంది. ప్రస్తుతం అన్నాడీఎంకే నేతృత్వంలో ఏర్పాటైన కూటమిలో అన్నా డీఎంకె 32 స్థానాల్లో, డి.ఎం.డి.కె.(దేశీయ ముర్పొక్కు ద్రవిడ కజగం) 5



పినరయ్

స్థానాల్లో పోటీచేశాయి. ఎన్‌డీఏ కూటమిలో బీజేపీ 19 స్థానాలు, పట్టలి మక్కల్ కచ్చి (పి.ఎం.కె) 10 సీట్లలో పోటీచేశాయి. ఇక ఇండియా కూటమిలో డీఎంకే 21, కాంగ్రెస్ 8, వదుత్తలై చిరుత్తైగల్ కచ్చి (వీసీకే)2, సీపీఐ+సీపీఎం -2, దేశీయ ముర్పొక్కు ద్రవిడ కజగం (డిఎండికె)-1, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్-1 స్థానంలో పోటీచేశాయి. నామ్‌తమిళర్ కచ్చి (ఎన్‌టీకే), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ)లు పుదుచ్చేరిలో పోటీచేశాయి. ఈ మొత్తం స్థానాల్లో 950 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. బీజేపీ ఈసారి తమిళనాడులో 19 మంది అభ్యర్థులను రంగంలో దించినప్పటికి ఖాతా తెరవలేక పోయింది. డీఎంకే 25.77%, అన్నా డీఎంకే 20.40%, కాంగ్రెస్ 10.82% ఓట్ల వాటాలు కలిగి ఉండగా 10.72% ఓట్లతో ఇప్పుడు బీజేపీ నాలుగోస్థానాన్ని ఆక్రమించడం విశేషం. 1999లో డీఎంకేతో జట్టు కట్టి అసెంబ్లీకి పోటీ చేసినప్పుడు బీజేపీ 4సీట్లు గెలుచుకున్నా అప్పుడు పార్టీ ఓట్ల శాతం 3.66% మాత్రమే! ఓట్లశాతం

పెరగడానికి అన్నామలై కారణం. సంప్రదాయకంగా రెండు ద్రవిడవాద పార్టీల మధ్య పోరుకు పరిమితమైన తమిళనాడులో, బీజేపీ తరపున అన్నామలై (39) కోయంబత్తూరు నుంచి పోటీ చేయడమే కాకుండా, అటు రాష్ట్రంలో, ఇటు దేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అయితే డీఎంకే ప్రత్యర్థి గణపతి రాజ్‌కుమార్ చేతిలో 1.13446 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ తమిళనాడు రాజకీయాల్లో ఒక స్పష్టమైన ముద్ర వేయటానికి దోహదం చేశారు.

జయలలిత మరణం తర్వాత అన్నాడీఎంకే మూడో పరాజయాన్ని మూటకట్టుకుంది. ఒక్క స్థానంలో కూడా విజయం సాధించకపోవడానికి, బీజేపీతో తెగదెంపులు చేసుకోవడమే ప్రధాన కారణమని ఆ పార్టీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామిపై పార్టీ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అన్నా డీఎంకే బహిష్కృత నాయకుడు పన్నీర్ సెల్వం, ఎం.ఎం.ఎం.కె. నాయకుడు టి.టి.వి. దినకరన్ ఇద్దరూ ఓటమి పాలయ్యారు. ఒకవేళ వీరు గెలిచినట్లయితే అన్నా డీఎంకేను చీల్చి ఉండేవారు. ఇక బీజేపీ నేతలు ఎల్.మురుగన్ (కేంద్రమంత్రి), తమిళిసై (తెలంగాణ మాజీ గవర్నర్), రాధిక శరత్‌కుమార్‌లు గట్టిపోటీ ఇవ్వడం బీజేపీ రాష్ట్రంలో క్రమంగా బలపడు తోందనడానికి నిదర్శనం. ప్రభుత్వ వ్యతిరేకత నేపథ్యంలో అన్నాడీఎంకే దూసుకుపోగలదని భావించినప్పటికీ ఒక్క సీటు గెలుచుకోలేదు.

డీఎంకే, కాంగ్రెస్ అలయన్స్ బీజేపీ వల్ల సమాఖ్య వ్యవస్థ, నాశనం అవుతుందనీ, మైనారిటీ, దళితులకు ప్రమాదమనీ, నీట్‌లో తమిళనాడు విద్యార్థులకు అన్యాయం వంటి వాటిని ప్రధానాంశాలుగా ప్రచారం నిర్వహించింది. ప్రధాని మోదీ తొమ్మిదిసార్లు ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రధానంగా అవినీతి, కుటుంబపాలనను అస్త్రాలుగా చేసుకొని, ఇప్పటివరకు అవకాశం లభించని తమిళనాడులో ఖాతా తెరవాలన్న లక్ష్యంతో తీవ్రంగా శ్రమించారు. ప్రచారం ముగిశాక వివేకానంద రాక్ మెమో రియల్‌లో 45 గంటలు ధ్యానం చేశారు.

కేరళ

కేరళలోని 20 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ 14, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్–2, సి.పి.ఐ (ఎం)1, బీజేపీ–1, కేరళ కాంగ్రెస్–1, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ –1 స్థానాల్లో గెలుపు సాధించాయి. మిగిలిన రాష్ట్రాల్లో మాదిరి కాకుండా కేరళ ఎన్నికల్లో బహుముఖ అంశాలు ప్రాధాన్యత వహించాయి. పౌరసత్వ సవరణ చట్టం, ఎన్నికల బాండ్లు, ఇతర వైవిధ్య అంశాలు కేరళ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా నిలిచాయి. ఇక్కడ సహజంగానే కాంగ్రెస్ నేతృత్వంలోని యు.డి.ఎఫ్, సి.పి.ఎం. నేతృత్వంలోని ఎల్.డి.ఎఫ్.ల మధ్య గట్టి పోటీ ఉండగా, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కాలుమోపడానికి యత్నిస్తోంది.

మళయాళ సినిమా నటుడు, బీజేపీ నాయకుడు సురేష్ గోపీ త్రిస్సూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తన సమీప ప్రత్యర్థి సి.పి.ఐ.కి చెందిన సునీల్ కుమార్‌పై 74,686 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడంతో రాష్ట్రంలో బీజేపీ ఖాతా తెరచినట్లయింది. సురేష్‌గోపికి 4,12,338ఓట్లు రాగా, సునీల్‌కుమార్‌కు 3,37,672 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి కె. మురళీధరన్‌కు 3,28,124 ఓట్లు వచ్చాయి. సురేష్ గోపి త్రిస్సూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గతంలో పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా గోపీ పోటీ చేసి దాదాపు మూడు లక్షల ఓట్లు సాధించారు. అప్పుడు యూడిఎఫ్ అభ్యర్థి ప్రతాపన్ గెలిచారు.

తిరువనంతపురం లోక్‌సభ స్థానంనుంచి కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్న కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ 16,077 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. శశిథరూర్ ఎన్నికవడం ఇది నాల్గవసారి. రాహుల్‌గాంధీ వాయనాడ్ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఆయన 3.24లక్షల ఓట్ల మెజారిటీతో సమీప సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాను ఓడించారు. అలప్పుజా నుంచి కాంగ్రెస్ నేత కె.సి.వేణుగోపాల్ విజయం (2019లో ఇది ఎల్‌డిఎఫ్ గెలిచిన స్థానం) సాధించగా,సీపీఎం అభ్యర్థి మహమ్మద్ అరీఫ్ రెండో స్థానంలో, బీజేపీ ఫైర్‌బ్రాండ్ శోభా సురేంద్రన్ మూడోస్థానంలో ఉన్నారు.

కేరళలోని మొత్తం 20 స్థానాల్లో 194మంది రంగంలో నిలవగా మొత్తం 71.27% ఓట్లు పోలయ్యాయి. 2019 ఎన్నికల్లో యు.డి.ఎఫ్. మొత్తం 19స్థానాలను గెలుచుకోగా, ఎల్.డి.ఎఫ్. ఒకస్థానంతో

సురేష్ గోపి

సరిపెట్టుకుంది. ఈసారి ఎన్నికల్లో నరేంద్రమోడీ కేరళలో అనేకసార్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడమే కాదు, బీజేపీ ఈసారి క్రైస్తవ ఓటర్లపై దృష్టి కేంద్రీకరించింది.

పెరిగిన ఓట్లశాతం

1999 రాష్ట్రంలో పార్టీ ఓట్ల వాటా కేవలం 6.56%గా ఉండేది. 2024 నాటికి అది 10.38%కు పెరిగింది. 2009, 2014, 2019ల్లో వరుసగా 6.31%, 10.33%, 12.93% చొప్పున ఓట్ల వాటాను పెంచుకుంది. ప్రస్తుతం 2024లో ఓట్ల శాతం 16.67%కు పెరగడం గమనార్హం. 2016లో బీజేపీ అభ్యర్థి ఒ.రాజగోపాల్ నెమ్మన్ అసెంబ్లీ స్థానంలో గెలవడంతో రాష్ట్రంలో మొట్టమొదటిసారి బీజేపీ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. గత రెండు దశాబ్దాలుగా పరిశీలిస్తే బీజేపీ రాష్ట్రంలో క్రమంగా తన ఓట్ల వాటాను పెంచుకుంటూ రావడం గమనార్హం. ★

"ష్యూర్! చాల మంచి ప్రశ్నే అడిగావు కుంతలా! ఈ విషయాలన్నీ నీకు పర్సనల్‌గా చెప్పాలనే నిన్ను పిలిపించాను. మెడికల్ కౌన్సిల్ కూడ నిర్ధారించింది.

"దానివల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి, సైన్స్ అభివృద్ధి చెందుతుంది. రెండు, ఆ వ్యక్తులు మానసికంగా ఆనందంగా ఉంటారు. మూడు, ఇది లీగల్ కాబట్టి సంతోషంగా అంగీకరిస్తారు. ఐ.వి.ఎఫ్ అంటే, ఇన్ విట్రో ఫర్టిలైజేషన్. ఈ పద్ధతిలో శుద్ధి చేసిన వీర్యకణాల్ని, అండాల్ని లేబరేటర్‌లో ఫలదీకరణ చేసి, కొంచెం ఎదిగిన పిండాన్ని తల్లి గర్భంలో ప్రవేశపెట్టే పద్ధతి. అక్కడే అది తొమ్మిది నెలలు ఎదుగుతుంది." వివరించింది డాక్టర్ వరద.

"ఆ శిశువు ఆడో, మగో అప్పుడే తెలుస్తుందా?" ఆతృతగా ప్రశ్నించింది కుంతల.

"తెలుస్తుంది. అయితే అప్పుడే కాదు, శిశువు కనీసం పన్నెండు వారాలయినా ఎదగాలి. మరీ రెండు మూడు వారాల్లో తెలవదు!" చెప్పింది.

"అంటే, అప్పటిదాకా గర్భంలో ఎదిగిన శిశువు.. అమ్మ పొట్ట నాకు అత్యంత సురక్షితమనుకుంటూ

నిశ్చింతగా ఉండే పసిప్రాణం.. అంతవరకూ అమ్మను తనతో పంచుకున్న నూతన శిశువు.. దాని ఖర్మకొద్దీ ఆడపిల్లయితే అప్పుడూ మళ్లీ ఇదే పరిస్థితి పునరావృత మౌతుందిగా?" భయంగా ప్రశ్నించింది కుంతల. ఆమె కళ్లనిండా భయం.

డాక్టర్ వరద ఆమె తర్కాన్నీ, భయాన్నీ అర్థం చేసుకున్నట్లుగా భుజం తడుతూ, "తప్పదు, మీ వాళ్లు 'ఆడపిల్లయినా సరే' అనుకునేంతవరకు!" చెప్పింది.

"వద్దు డాక్టర్! నేను ఆడపిల్లను నిరాకరించను. ఆడపిల్లను కన్న అమ్మగా నేనూ ఆడదాన్నే కదా? నా భర్తకు ఆనందాన్నిచ్చి, ఆ ఆనందాన్ని బిడ్డ రూపంలో మోసే నేను ఆడపిల్లను వద్దనుకోలేను. కానీ... కానీ, కేవలం వంశం కోసమంటూ, మా వాళ్ల కోసం భ్రూణహత్యకు గురయ్యే ఆ బిడ్డ పడే నరకయాతనను ఊహించలేను. ఆ ఐ.వి.ఎఫ్ విధానంతో సృష్టించే ఆ పిండాన్ని సరోగేట్ మదర్‌గా ఉండే ఆమె గర్భంలోనే ప్రవేశపెట్టిండి. ఆ పిల్లనో, పిల్లవాడినో నా ప్రాణంగా నా కోసం నా గర్భం వదిలి మరో తల్లి మాతృగర్భంలో పెరగవచ్చు. అయినా ఈ అమ్మను అమ్మగా చెప్పుకోవడానికి రాబోయే వాళ్లని నా ప్రాణంగా పెంచుతాను" చెప్పింది.

ఆ చెప్పటంలో తను కోల్పోయే గర్భిణి అనుభవం కన్నా, ఆ పసిప్రాణం పొందే భద్రత గురించిన చింతన, ఆందోళన కనిపించాయి ఆ డాక్టర్‌కు. "ఓకే కుంతలా? దురదృష్టవశాత్తు లింగ నిర్ధారణ జరిగి, ఆ శిశువు ఆడపిల్లని తెలిస్తే, మీ వాళ్లు అంగీక రించరు. అప్పుడు గర్భ విచ్ఛిత్తి తప్పదు. డాక్టర్స్ చెప్పకపోయినా, ఎలాగో తెలుసుకుంటున్నారు. అప్పుడు మీరు పడే ఈ మానసిక వేదన కన్నా వద్దనుకోవటం మంచిదే. కానీ, అప్పుడు నీవు పడే దుఃఖం ఆమె పడాలిగా?" ప్రశ్నిస్తూ, కుంతలవంక చూసింది.

కుంతల తలఎత్తింది. ఆ కళ్లు నిర్విరామంగా వర్షిస్తున్నాయి. దుఃఖంతో వణికే పెదవులతో పలచగా

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

నవ్వింది. అయితే, అది ఎవ్వరిని కించపరిచేదిగా లేదు.

"నిజమే డాక్టర్! అమ్మతనంలోని కమ్మదనం, బాధ, అనుభూతులు, స్పందనలూ అందరికీ ఒక్కటే. లింగనిర్ధారణ జరిగే వయసుకు వచ్చే సరికి ఆ బేబిలో కదలికలు మొదలవుతాయి. ఆ కదలికలు తల్లిని చేరి, ఆమెలో స్పందనల్ని నింపుతాయి. వాటినెలా మరిచిపోగలదా స్త్రీ?

"అయితే, ఇక్కడ అమ్మతనానికి, కమ్మదనానికి మధ్య ధనపు పొరలు కమ్ముకున్నాయి. నిర్దాక్షిణ్యంగా మాతృత్వాన్ని పంచి వదులుకుని పోగల ఆ స్త్రీ మూర్తి మనసు డబ్బు పొరలతో నిండిపోయి ఉంటుంది. అందుకే ధైర్యంగా మగపిల్లవాడినే కనిస్తానని ఒప్పుకుంది. అంటే, ఆడపిల్లయితే చిదిమివేయవచ్చన్న వాదానికి అంగీకరించినట్లే. ఇక్కడ ఆమె అమ్మకాదు. అమ్ముకోవటానికో అమ్మ లేదా అద్దెకో అమ్మగా మాత్రమే గుర్తించబడింది. అమ్మతనానికి దూరంగా నిలబడి మాతృదానం చేస్తున్న స్త్రీ అంతే!" కచ్చితంగా అంది కుంతల.

ఆ వాదన కొంతవరకు డాక్టర్‌కు సమంజసంగానే అనిపించింది. రోజూ సరోగేట్ మదర్స్‌తో మాట్లాడే తను, ఓ వ్యక్తిగా, డాక్టర్‌గా వారి మధ్య అనుసంధా నంగా ఉంటుందే తప్ప మనిషిగా వీటి గురించి ఆలోచించలేదు.

సంబరాజు లీల (లట్టుపల్లి)

వెంటనే దుష్యంత్‌కు మెయిలిచ్చి కుంతలను విడిగా గదిలో విశ్రాంతి తీసుకోమని పంపింది.

దుష్యత్ వచ్చాక అతనికి కాఫీ ఆఫర్ చేసి రిలాక్సవుతూ, "మిస్టర్ దుష్యంత్! మీ భార్య గర్భాశయం పదే పదే గర్భస్రావాల వల్ల, అండ వాహికలు మూసుకుపోయాయి. వాటిని వైద్యం ద్వారా తెరిపించవచ్చు. కానీ, అందుకామె మానసికంగా సిద్ధంగా లేదు. వైద్యానికి కూడా సిద్ధంగా లేదు కాబట్టి, సరోగసి ద్వారా, అంటే, అద్దె అమ్మ ద్వారా మీ సంతానాన్ని మీకిప్పించగలను. అంటే మీ సంతానాన్ని మరో అమ్మ తన గర్భంలో మోస్తూ తన మాతృత్వాన్ని మీకు దానంగా ఇస్తుంది. అఫ్‌కోర్స్, అది డబ్బు ఒప్పందం ద్వారానే! మీకంగీకారమేనా?" అడిగింది.

"అంగీకారమే! ఆమెను నేను చూడవచ్చా? మాట్లాడవచ్చా?" అడిగాడు దుష్యంత్ ఆతృతగా.

"నో! మాట్లాడలేరు. చూడలేరు. మీకు సంతానాన్ని కనివ్వడం వరకే ఆమెతో ప్రమేయం. ఆనక మీరిచ్చే డబ్బు తీసుకుని వెళ్లిపోతుంది. అంతకుమించి ఇద్దరి మధ్య అవసరాలుండవు. ఏది చేయాలన్నా, మీడియేటర్‌గా నాతోనే సంప్రదించాలి. ప్రతి విషయం నా ద్వారానే ఆమె నుంచి మీకు, మీ నుంచి ఆమెకు సమాచారం చేరుతుంది. మీ ఉనికి ఆమెకూ, ఆమె ఉనికి మీకూ తెలియదు. అంతా గోప్యంగా ఉంటుంది" చెప్పింది.

"నా సంతానాన్ని మోస్తున్న ఆ స్త్రీని నిండు గర్భంతో తిరుగుతుంటే ఒకసారి కంటి నిండుగా చూసి ఫోటో తీసుకోవాలనుకుంది" ఆశగా చెప్పాడు.

"అది మీ దురదృష్టం. అందుకే అది మీరు చూడలేరు. మనం చేతులారా చేసుకున్నవే మనకు శాపాలుగా మారి, ఆమెచే మాతృదానం చేయించు కుంటున్నారు. అందుకు కృతజ్ఞతగా ఈ విషయాన్ని వీలయినంతగా మీరు అడగక పోవటమే మంచిది. అదామె భవిష్యత్తుకు ప్రమాదం కదా! ఈ విషయంలో నేనేం చెయ్యలేను" చెప్పింది.

అతడు నిస్సహాయంగా చూశాడు.

అదామెకు బాధగా అనిపించి "మీకా అదృష్టం ఉంటే, దాన్ని మీ భార్యలోనే చూసేవారు. ఆ అవకాశం చేజార్చుకున్నారు. కుంతల దుఃఖం

మిమ్మల్ని వెన్నంటి ఉంటుంది" అంది లేస్తూ.

దుష్యంత్ తనూ లేచి ఆమెకు చెప్పి వచ్చేశాడు.

* * *

సత్యవతి కుటుంబంలో అంతా సమావేశ మయ్యారు. చిన్న కొడుకు రాష్ట్రేయ్, కోడలు గాంధారి, సత్యవతి అంతా గంభీరంగా ఉన్నారు. అదేదో పెద్ద సమావేశమే జరిగినట్లుగా అందరిముందు, ఫ్రూట్ జ్యూస్ గ్లాసులు, బిస్కట్లు ఉన్నాయి. అందరిలోకి సత్యవతి కాస్త యాక్టివ్‌గా ఉంది.

సత్యవతి ఆ కాలంలోనే డిగ్రీ పూర్తి చేసింది. మహిళా డిగ్రీ కాలేజ్ ఇచ్చిన సర్టిఫికెట్ ఆమెను ఎప్పటికప్పుడు చైతన్యంతో నింపుతుంటుంది. అందుకే ఆమె ఆలోచనలు నిత్యనూతనంగా ఉంటాయి. ఆధునిక భావాలతో ఎప్పుడు చైతన్యమూర్తిలా ఉంటుంది. ఎంత సామాజిక స్పృహతో జీవిస్తుందో, అంతగా కుటుంబం గురించి ఆలోచిస్తుంది.

ఈ కుటుంబమే సమాజానికి ఆధారమను కుంటుంది. ఆమె పెద్ద కొడుకే డాక్టర్ వ్యాస్. ఇంటి ప్రథమ సంతానం అలా కుటుంబం లేకుండా, ఒంటరిగా ఉండటం ఆమెకెప్పుడూ అశాంతిని కలిగిస్తూ ఉంటుంది.

అందుకే అతన్ని పెళ్లి చేసుకొమ్మని పోరు తుంటుంది. ఇన్ని రోజులు, సంవత్సరాలు తల్లి ఆలోచనల కోసం పరుగుపెట్టని వ్యాస్ వారం క్రితం ప్రపంచ ప్రభుత్వాల అభ్యర్థన మేరకు, తన స్పెర్మ్ డొనేట్ చేసి, రిజర్వు చేయటానికొప్పుకున్న విషయం న్యూస్‌లో విన్నాక అదే విషయం అతన్ని అడుగుతూ, "వ్యాస్! అందరిలా పెళ్లి చేసుకుంటే నీ జీవితంలో లోటు భర్తీ అవుతుంది. నా ఇంటి వారసత్వం ఎక్కడో ఉదయించటం కాదు, ఆ శిశోదయం నా ఇంట్లో జరగాలి. నేను వారసులకు వైభవంగా అన్ని వేడుకలు జరుపుకోవాలి. ఈ సమాజంలో నా వంశాంకురం

"మిమ్మల్ని పెంచాను. పెద్దవాళ్లయి, మీ జీవి తాల్లో స్థిరపడ్డారు. మరి మాకూ మా మనవలతో వారి పెంపకంలో మీ బాల్యాల్ని చూసుకోవా లనుటుంది. అది జరగాలంటే మనింట్లో పిల్లలు రావాలి." ఆమె గొంతు దుఃఖంతో మూగపోయి నట్లయింది.

ఎంత ఎత్తుకు ఎదిగిపోయిందో నేను చూసుకోవాలి. నీలా మరో గొప్ప శాస్త్రవేత్త నా ఇంట్లో పుట్టాలి. నీ తమ్ముడికి ఇప్పుడు వచ్చిన జబ్బువల్ల వారసులు కలగరు.

"ఆ విషయం తెలిసే గాంధారి అతన్ని చేసుకుంది. కానీ ఎందుకో ఈ మధ్య ఒంటరిగా ఫీలవుతోంది. ఆమెకే కాదు, నాకు అలాగే ఉంది.

"మిమ్మల్ని పెంచాను. పెద్దవాళ్లయి, మీ జీవి తాల్లో స్థిరపడ్డారు. మరి మాకూ మా మనవలతో వారి పెంపకంలో మీ బాల్యాల్ని చూసుకోవా లనుటుంది. అది జరగాలంటే మనింట్లో పిల్లలు రావాలి." ఆమె గొంతు దుఃఖంతో మూగపోయి నట్లయింది.

"విషయమేమిటి?" ప్రశ్నించాడు వ్యాస్.

"వాడికి పిల్లలు కలగకపోవటానికి కారణం వాడిదే! నీకేమో కుటుంబమే లేదు. వాడలా, నువ్విలా. ఇద్దరికిద్దరూ ఇలా ఉంటే వంశాభివృద్ధి ఎలా?" ప్రశ్నించింది.

"దానికోసం నన్నా బంధనాల్లో ఇరుక్కోమంటే ఒప్పుకోనంటావ్. సంసారిగా కుటుంబానికి ఉపయోగపడేకన్నా, ఓ శాస్త్రవేత్తగా, జీవితాంతం మాతృభూమికి సేవచేస్తూ, ఆ రుణం తీర్చుకోవటం గొప్పగా ఉంటుందని చెబుతావ్. దేశానికి ఉపయోగపడే వ్యక్తిలో జీవించాలనుంది తప్ప, ఒక చిన్న సంసార బంధంలో చిక్కుకుని నిరుపయోగంగా ఉండాలని లేదని చెబుతున్నావ్. పెళ్లి చేసుకొని భార్యా పిల్లలతో పొందే సుఖసంతోషాల కన్నా మాతృదేశం కోసం ప్రయోగశాలలో ఓ పరికరంగా బ్రతకటం ఇష్టం అని కూడా అంటావ్." ఒక క్షణం ఆగి ఆమె అన్నది.

"మాతృదేశ సేవ... గొప్పది. ఒప్పుకుంటాను. అలాంటి సంతానాన్ని, ఈ గర్భాన మోసి కన్నందుకు, నిన్ను ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్న తరుణంలో ఎంతో పొంగిపోతుంటాను. కానీ మరి... మా ఆశ, కోరిక తీరేదెలా?" దీనంగా ప్రశ్నించింది.

"దానికిప్పుడు, ఎన్నో సంతాన సాఫల్య కేంద్రా లున్నాయి. ఏదో ఒక ప్రత్యామ్నాయం దొరుకుతుంది" చెప్పాడు.

"నేను కూడా నీవు చెప్పిన ఆ మాట గురించి ఆలోచించాను. అదే, నీవు స్పెర్మ్‌స్టోరేజి విషయంలో అమెరికాలో చేసుకున్న ఒప్పందం. నీ ప్రథమ సంతానం, భారతదేశానికే చెందాలన్నది. ఆ విషయంలో ఐ.వి.ఎఫ్ పద్ధతిలో మన ఇంట్లోనే ఆ శాస్త్రవేత్తకు జన్మనీయొచ్చుగా?" ప్రశ్నించింది.

"అదీ... ఆలోచించవచ్చు, నీ కోరికా తీరుతుంది. అందరూ ఒప్పుకుంటే..." చెప్పాడు.

"దానికి నేను ఒప్పుకోను అత్తయ్యగారూ! నాకు కొన్ని నమ్మకాలున్నాయి. ఆ పద్ధతిలో నేను మోసే గర్భం, ప్రతి క్షణం, తన ఉనికిని నాకు గుర్తు చేస్తుంటుంది. అప్పుడు నేనూ మనశ్శాంతిగా ఉండలేను. దాని కన్నా సరోగేట్ మదర్‌ని ఆశ్రయించ వచ్చు" చెప్పింది గాంధారి అనిష్టం కనబర్చి.

"సరే! గాంధారి! నీ అభిప్రాయాల్ని కాదనను. ఏదో రూపంలో నా కుటుంబ వారసత్వం నాకందితే చాలు. నీ అందాలతో వ్యాస్, జన్యుకణాలతో ఫలదీ కరించిన ఫలాన్ని సరోగేట్ ద్వారా పొందుదాం. అప్పుడందరి సంశయాలు తీరి సంతోషం కలుగు తుందిగా" ఒప్పుకుంది సత్యవతి.

"ఏమయితే నేం? నేనయితే అమ్మను కాలేనుగా?" బేలగా అంది గాంధారి.

(సశేషం)



ఈసారి ఎన్నికలు చిత్రవిచిత్రమైన ఫలితాలను ఇవ్వడాన్ని మనందరం చూశాం. వాస్తవానికి ప్రజాస్వామ్యమంటే అదే. ప్రజలు తమకు కావలసిన నాయకుడిని ఎన్నుకొని, తమ అభిమతమేమిటో తెలియచేశారు. అయితే, పంజాబ్ కశ్మీర్‌లలో తీవ్రవాదులు, వేర్పాటువాదులు జైలు నుంచే పోటీ చేసి భారీ మెజారిటీలతో ఎన్నిక కావడమే ఆందోళనకరమైన విషయం. వరుసగా అమృత్‌పాల్ సింగ్, సరబ్‌జిత్ సింగ్ ఖల్సా, షేక్ అబ్దుల్ రషీద్‌లకు వచ్చిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను గమనించినప్పుడు వేర్పాటువాదులకు, తీవ్రవాదులకు ఉన్న మద్దతు వెన్ను జలదరింపచేస్తుంది. పెద్ద ఎత్తున ప్రభుత్వోద్యోగులు కూడా వీరికి ఓట్లు వేశారన్న విషయం తెలిసినప్పుడు వ్యవస్థ ఎంత కుళ్లిపోయి ఉన్నదో కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. అందునా, భారతదేశ అంతర్గత, బహిర్గత భద్రతకు కీలకమైన రాష్ట్రాలు పంజాబ్, కశ్మీర్‌లలో ఈ రకమైన ఫలితాలు వెలువడడం ఆందోళనకరమైన విషయం. ఫలితాలకు తోడుగా, చండీగఢ్ విమానాశ్రయంలో భద్రతా దళాలలో పని చేస్తున్న ఖలిస్తానీ సానుభూతిపరురాలు కుల్వీందర్ కౌర్ తాజాగా ఎంపీగా గెలిచిన కంగనా రనౌత్‌ను ఆమె ఎప్పుడో రైతు ఉద్యమంపై చేసిన వ్యాఖ్యలకు చెంప పగులకొట్టడంతో ఖలిస్తాన్ సమస్య మరింత ప్రముఖంగా తెరపైకి వచ్చింది. గతంలో కూడా ప్రధాని పంజాబ్‌లో పర్యటించినప్పుడు ఆయన పర్యటనకు సరైన భద్రతను కల్పించకపోవడమే కాదు, ఆయనను ఒక బ్రిడ్జిపైన నలువైపుల నుంచి అల్లరి మూకలు వచ్చి దిగ్బంధనం చేయడం ద్వారా ఒక సందేశాన్ని పంపామని వారు భావించారు. కేంద్రం అప్పుడే ఏదో ఒక కఠిన చర్య తీసుకుని ఉంటే, పరిస్థితి ఇంతకాదా వచ్చేది కాదేమో!

ఎన్నికల మాటున వేర్పాటువాద పోకడలు?

చిత్రమైన విషయమేమిటంటే, దివంగత ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బాడీగార్డ్ బియాంత్ సింగ్ కుమారుడు సరబ్‌జిత్ సింగ్ ఖల్సా. అటువంటి వాడిని కూడా పంజాబ్ ప్రజలు ఆ స్థాయిలో ఓట్లు వేసి గెలిపించడం ఆందోళన కలిగించే విషయం. ఇక కశ్మీర్‌కు చెందిన షేక్ అబ్దుల్ రషీద్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన ఒమర్ అబ్దుల్లాను ఓడించాడంటే సంతోషపడిపోనవసరం లేదు. ఎందుకంటే, అతడు కూడా వేర్పాటువాది. వారి కార్యకలాపాల కోసం విదేశాల నుంచి వచ్చే నిధులను లాండరింగ్ చేసి అందించేవాడు. అటువంటి వాడిని కశ్మీరీలు ఎన్నుకున్నారంటే కంగారనిపించక మానదు.

బాలీవుడ్ పెద్ద మనసు

ముఖ్యంగా, కుల్వీందర్ కౌర్‌ను సీఐఎస్ఎఫ్ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసినట్టు వార్తలు రాగానే, విశాల్ దద్లానీ అనే ప్రముఖ సంగీతదర్శకుడు ఆమెకు తాను ఉద్యోగం ఇస్తానంటూ ప్రకటించడం కూడా ప్రమాద ఘంటికలను మోగించే విషయమే. అతడు ఆ పని తెలిసి చేసినా, తెలియక చేసినా, తమ బాధ్యతలు ఉల్లంఘించి ఎటువంటి దాడి చేసినా తమకు ఉపాధి సమస్య ఉండదని కుల్వీందర్ వంటి వారు భావించే అవకాశం ఉంటుంది. దేశ భద్రతను, గౌరవాన్ని కాపాడేందుకు నియమితులైన సిబ్బందే ఇటువంటి ఘటనలకు పాల్పడటం అత్యంత తీవ్రమైన పరిణామం. ఎలాగూ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోదన్న విషయం ప్రపంచానికి తెలిసిందే కనుక కేంద్రమే రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దవలసిన సమయం ఆసన్నమైంది. మరింత ఆలస్యం జరిగితే పరిస్థితి చేయిదాటిపోవచ్చు. దేశం కోసం తమ ప్రాణాలర్పించడానికి కూడా సిక్కులు వెనుకాడరనే భావన మనకు కలగడానికి కారణం సైన్యంలో వారు అందించే సేవలే. అలాంటిది నేడు సీఐఎస్ఎఫ్‌కు చెందిన ఒక ఉద్యోగి ఇలా ప్రవర్తించిందంటే, వేర్పాటువాద విషం ఇందులోకి కూడా పాకుతోందా? అనే అనుమానం రాకమానదు.

తన రాజకీయ ప్రయోజనాల కోసం సున్నితమైన, పాకిస్తాన్‌తో సరిహద్దు రాష్ట్రం పంజాబ్‌లో ఇందిరాగాంధీ పెంచిపోషించిన వేర్పాటువాదపు విష వృక్ష వేళ్లను పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ, సహా వివిధ దేశాలు పోషిస్తూ వచ్చాయి. దీనితో ఈ వ్యవహారం చిక్కుముడిలా తయారైంది. పంజాబీలలో నిద్రాణ స్థితిలో ఉన్న ఈ భావనను ఆప్ వంటి జాతీయతా భావన లేని పార్టీలు ప్రోత్సహిం చడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. తాను భారతదేశ ప్రధానమంత్రిని కాకపోతే, పంజాబ్‌ను దేశం నుంచి విడదీసి ఖలిస్తాన్ ప్రధానమంత్రిని అవుతానంటూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు అర్వింద్ కేజ్రీవాల్ తన పార్టీ ఎన్నికల రాజకీయాలలోకి వచ్చిన తొలి రోజుల్లోనే వ్యాఖ్యానించినప్పుడు ఎవరూ దానిని తీవ్రంగా తీసుకోలేదు. తమ పార్టీ ఏర్పడిన తొలి రోజుల నుంచే ఆప్ ఖలిస్తానీలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ వస్తోంది. ఈ విషయం పలు సందర్భాల్లో బయటకు వచ్చింది కూడా.

హరిత విప్లవం ద్వారా అత్యంత లబ్ధి పొందిన పంజాబ్‌ను దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకదానిగా పరిగణించేవారు. అయితే, పంట దిగుబడి పెంచడం కోసం విచ్చలవిడిగా

అసలు ఇండియా ఎక్కడిది?

'సిక్కులు 150 ఏళ్ల నుంచి బానిసలుగా బతుకుతున్నారు. మొదట బ్రిటిష్‌వారి పాలనలో. ఇప్పుడు హిందు వుల కింద బానిసత్వం అనుభవిస్తున్నారు. దీనికి విరుగుడు ఒక్కటే. సిక్కుల పాలన రావాలి' ఇవి వారిస్ దె పంజాబ్ సంస్థ ఆధిపత్యం స్వీకరిస్తున్న సమయంలో అమృత్‌పాల్ సింగ్ చెప్పిన మాటలు. ఆ బాధ్యతలు స్వీకరిస్తున్నప్పుడు కూడా ఖలిస్తాన్ జిందాబాద్ నినాదాలు చేశారు. ఇప్పుడు ఇతడే పంజాబ్‌లోని ఖదూర్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి నెగ్గాడు. జీసస్ తనను తాను రక్షించుకోలేకపోయాడు. ఇక తన పట్ల విశ్వాసం ఉన్నవారిని ఎలా కాపాడగలడు? వంటి ఇతడి ప్రకటనలు వివాదాస్పదం కాకుండా ఎలా ఉంటాయి? అసలు 1947 వరకు ఇండియా అనే దేశమే లేదని కూడా కొత్త చరిత్ర చెబుతున్నాడితడు.

పురుగుమందులు, హైబ్రిడ్ రకం విత్తనాలను వాడటం వల్ల అక్కడి నేలసారాన్ని కోల్పోవడమే కాదు, అధిక పురుగుమందుల వాడకం కారణంగా వారిలో అనారోగ్య పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటన్నింటికీ తోడు నిరుద్యోగ సమస్య కూడా యువతను ఇటువంటి అతివాదుల పట్ల ఆకర్షితు లయ్యేలా చేస్తోంది.

రైతులందరికీ లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పంజాబ్ రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో ఉద్యమించి, నగరాన్ని దిగ్బంధనం చేసినప్పుడు వారికి అవసరమైన మంచినీరు, విద్యుత్తు వంటివి ఆప్ ప్రభుత్వం సమకూరుస్తున్నా మీడియా సహా ఎవరూ వారిని గట్టిగా ప్రశ్నించలేదు. చివరకు కేంద్ర ప్రభుత్వమే దిగి వచ్చి ఆ చట్టాలను ఉపసంహరించు కుంటున్నట్టు ప్రకటించింది. ఈ చర్యను బలహీనతగా వారు జమకట్టేసుకున్నారు.అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో ఆప్‌పార్టీ ఘన విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడం ఎవరినీ ఆశ్చర్య పరచలేదు.

నేపథ్యం

తన రాజకీయ అవసరాల కోసం ఇందిరాగాంధీ పెంచి పోషించిన భింద్రన్ వాలే చెయ్యిదాటి పోవడంతో, అతడిని నిర్వీర్యం చేయక తప్పని పరిస్థితులు ఆమెకు ఏర్పడ్డాయి. సిక్కులకు అత్యంత పవిత్రమైన అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్నే తన నివాసంగా చేసుకొని, అరాచకాన్ని సృష్టిస్తున్న భింద్రన్‌వాలేను అదుపులో పెట్టేందుకు 'ఆపరేషన్ బ్లూస్టార్' పేరుతో ఆ ఆలయంలోకి సైన్యాన్ని పంపడం సిక్కులకు తీవ్ర ఆగ్రహాన్ని కలుగచేసింది. భింద్రన్‌వాలే అయితే మరణించాడేమో కానీ సిక్కుల మనస్సులో ఆమె పట్ల వ్యతిరేకత ముద్రించుకు పోయింది.

యుకె సహాయ సహకారాలు?

1984లో ఇందిరాగాంధీ ఆపరేషన్ బ్లూస్టార్‌కు ప్రణాళిక వేసేందుకు నాటి యుకె ప్రధాని మార్గరేట్ థాచర్ ప్రభుత్వ తోడ్పాటు ఉందంటూ వచ్చిన ఆరోపణలలో వాస్తవావస్తావాలను నిర్ధారించమంటూ వేసిన కమిటీ ప్రకారం, ఒకరకంగా థాచర్ ప్రభుత్వం కనుసన్నల్లోనే ఆపరేషన్ బ్లూస్టార్ జరిగింది! ప్రభుత్వ రహస్య నిబంధనలు, ప్రయోజనాలకు దెబ్బ అన్న పేరుతో అనేక వాస్తవాలను బయటపెట్టకుండా తొక్కివేశారని తేలింది. ఆ సమయానికి చెందిన భారతకు సంబంధించిన విదేశాంగ కార్యాలయ ఫైళ్లను పూర్తిగా లేక పాక్షికంగా సెన్సార్ చేశారని తేల్చింది.

సాయం కోసం భారత అధికారులు యుకె వద్దకు వచ్చినప్పుడు దాని పరిణామాలు ఎలా ఉంటాయో విదేశాంగ కార్యాలయానికి తెలుసుట! స్వర్ణదేవాలయంపై దాడికి వారం ముందు, అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలోకి వెళ్లేందుకు తోడ్పడింది యుకె ప్రభుత్వమేననే విషయం బయటకి వస్తే అది ప్రమాదకరంగా పరిణమిస్తుందని నాటి దౌత్యవేత్త బ్రూస్ క్లైగ్‌హోర్న్ అభిప్రాయపడ్డారు. బ్రిటిష్ ప్రత్యేక వైమానిక దళానికి చెందిన ఒక అధికారి భారత ప్రత్యేక దళాల యూనిట్‌తో కలిసి పర్యవేక్షణకు వచ్చి వెళ్లిన వెంటనే నగరంలోకి కమెండో దళం వచ్చిందని విశ్వసించి, అప్పటివరకూ శాంతి చర్చల్లో పాల్గొంటున్న భారత సిక్కులు వాటి నుంచి వెనక్కి తగ్గారు. తిరిగి వారు చర్చలకు రాకపోవడంతో 1984 జూన్‌లో భారతీయ సైన్యం స్వర్ణదేవాలయంలోకి దూసుకుపోవడం, నాలుగు నెలలు తిరగకుండా నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఆమె సిక్కు బాడీ గార్డులు హత్య చేయడం, అనంతరం సిక్కుల ఊచకోత జరిగిపోయినట్టుగా నమోదైందని అక్కడి పత్రాలు పేర్కొన్నాయి.

ఇందిర హత్య తదనంతర పరిణామాలు

ఆ ఆగ్రహమే ఆమె మరణానికి కారణమైంది. ఆమెకు వ్యక్తిగత బాడీ గార్డులుగా ఉన్న సత్వంత్ సింగ్, బియాంత్ సింగ్‌లు ఇందిరను ఆమె నివాసంలోనే కాల్చి చంపారు. తదనంతర పరిణామాలు తెలిసినవే. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈసాకుతో అమాయక సిక్కులను కూడా ఊచకోత కోశారు. అటువంటి సమయంలో పరిణతి ప్రదర్శించకపోవడమే కాదు, ఒక వటవృక్షం కూలినప్పుడు ప్రకంపనలు ఉంటాయంటూ ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ ప్రకటించడం సిక్కుల

హృదయాలను మరింత గాయపరిచింది. ఆ ఊచకోతపై సరైన న్యాయవిచారణా సాగలేదు, అసలు నిందితులకు శిక్ష పడకపోవడమే కాదు, వారిని ఎవరూ సరైన రీతిలో సాంత్వన పరచలేకపోయారు. సిక్కులను బాధితులుగా చూశారు కనుకనే వారిని బాధపెట్టకూడదనే దృష్టితో ప్రధాని మోదీ వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ, వారిలో వ్యతిరేక భావనపోలేదు.

విదేశీ శక్తుల జోక్యం

ఖలిస్తాన్ వ్యవహారంలో ప్రస్తుతం ఈ మాట అనగానే వెంటనే గుర్తు వచ్చేది కెనెడా. భారత నుంచి పెద్ద సంఖ్యలో అక్కడకు వెళ్లిన సిక్కులలో ఖలిస్తానీ భావన తీవ్రంగా ఉండటానికి కారణం అక్కడి ప్రభుత్వ మద్దతే. ప్రధానంగా, కెనెడా వీరికి అండగా నిలబడినా, భారత్ ఎదుగుదలను సహించలేకపోతున్న ఇతర పాశ్చాత్య దేశాలు కూడా పన్నూన్ వంటి వారిని తమ పావులుగా చేసుకొని అక్కడి ప్రజలను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాయి. తాము పురుడుపోసి, పెంచుతున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఉదారంగా నిధులను సమకూర్చి, రాజకీయంగా కూడా ఆ రాష్ట్రంలో ఖలిస్తానీ సమస్యను సజీవంగా ఉంచుతున్నారు. ఇదేమీ రహస్య విషయం కాదు, పన్నూన్ ఎన్నికలకు ముందు విడుదల చేసిన వీడియోలో తాము ఎన్ని కోట్ల రూపాయలను ఆప్‌కు ఇచ్చామో చెప్పుకురావడం మనకు తెలిసిందే.

ఈ క్రమంలోనే అమృత్‌పాల్ సింగ్ వంటివారు కూడా భింద్రన్‌వాలేకు ప్రత్యామ్నాయంగా పుట్టుకు వచ్చారు. తన వేషభాషలను కూడా భింద్రన్‌వాలేలాగే మార్చుకున్న అమృత్‌పాల్ సింగ్ కొద్దికాలంలోనే ప్రజాదరణ పొందడం గమనార్హం. అమృత్‌పాల్ ఎదుగుతున్న సమయంలోనే కేంద్ర ప్రభుత్వం తుంచివేసి ఉంటే, నేడు అతడు అస్సాంలోని దిబ్రూగఢ్ జైలు నుంచి పోటీ చేసి గెలిచి ఉండేవాడే కాదు. జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేసిన అతడు ఖదూర్ సాహిబ్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడమే కాదు, భారీ మెజారిటీతో గెలవడం ఆందోళన కలిగించే విషయం. ప్రత్యేక పంజాబ్ రాష్ట్ర అవతరణే సిక్కు సమస్యలన్నింటికీ పరిష్కారమంటూ అతడు చేసిన అతివాద ఉపన్యాసాలతో సాధారణ ప్రజలు ప్రభావిత మయ్యారు.

కంగనా రనౌత్

ఔను కొట్టాను, ఎందుకంటే!

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఎంపికైన సినీనటి కంగనా రనౌత్‌ను చండీగఢ్ విమానాశ్రయంలో రక్షణ సిబ్బంది చాటున ఉన్న ఖలిస్తానీ వాది కుల్విందర్ కౌర్ (కానిస్టేబుల్) చెంప మీద కొట్టిన సంగతి తెలిసిందే. అందుకు ఆమె చెప్పిన కారణం దారుణంగా ఉంది. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ధర్నా చేస్తున్న సమయంలో వారికి వ్యతిరేకంగా కంగన చేసిన వ్యాఖ్యలకు నిరసనగానే తాను చేయి చేసుకున్నట్టు కుల్విందర్ బిగ్గరగానే చెప్పింది. ధర్నాకు దిగిన వారంతా వందకీ, రెండువందలకీ వచ్చిన వారేనని కంగన వ్యాఖ్యానించడం కుల్విందర్‌ను బాధించిందట. అందులో ఆమె తల్లి కూడా ఉన్నదట. ఈమె చర్యను మహిళా సంఘాలు ఖండించలేదు. పైగా ఈమెను అరెస్టు చేస్తే న్యాయపోరాటానికి సహాయం అందిస్తామని పలువురు ముందుకు రావడం ఒక దౌర్భాగ్యం.

దాదాపు 32 శాతం దళితులు, మఝబీ సిక్కు జనాభా ఉన్న రాష్ట్రంలో 10వేలకు పైగా డేరాలు ఉన్నాయి. వీటన్నింటికీ ఈ వర్గాల మద్దతు ఉండడంతో, ఇవి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు పుణ్యక్షేత్రాలుగా మారుతుంటాయి. అయితే, వాటివల్ల లాభం ఎంత అన్నది చర్చ నీయాంశం. ఈ వర్గాన్ని ఎవరు ప్రభావితం చేస్తున్నారన్నది ఇంకా స్పష్టంగా తేలవలసి ఉంది. వీటికి తోడుగా, ఇప్పుడు క్రైస్తవం రాష్ట్రాన్ని మింగివేస్తోంది.

జనాభా సమీకరణల్లో మార్పు

దాదాపు 32 శాతం దళితులు, మఝబీ సిక్కు జనాభా ఉన్న రాష్ట్రంలో 10వేలకు పైగా డేరాలు ఉన్నాయి. వీటన్నింటికీ ఈ వర్గాల మద్దతు ఉండడంతో, ఇవి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు పుణ్యక్షేత్రాలుగా మారుతుంటాయి. అయితే, వాటివల్ల లాభం ఎంత అన్నది చర్చ నీయాంశం. ఈ వర్గాన్ని ఎవరు ప్రభావితం చేస్తున్నారన్నది ఇంకా స్పష్టంగా తేలవలసి ఉంది. వీటికి తోడుగా, ఇప్పుడు క్రైస్తవం రాష్ట్రాన్ని మింగివేస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఇప్పటికే 1.26 శాతం జనాభా క్రైస్తవులు అయినప్పటికీ, క్రైస్తవ నాయకులు మాత్రం ఈ శాతం 10 నుంచి 15 శాతం ఉన్నట్టు ప్రకటిస్తున్నారు. ఇందుకు కారణం ఆ తర్వాతికాలంలో తమ దళిత అస్తిత్వాన్ని నిలుపుకునే మఝబీ సిక్కులను పెద్ద ఎత్తున మతాంతరీకరించడమే. సరైన మార్గదర్శనం లేక పంజాబ్ రాష్ట్రం అతలాకుతలమైపోతోందనడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ముఖ్యంగా క్రైస్తవ మిషనరీలు సరిహద్దు రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకొని మతాంతరీకరించడం వెనుక ఉన్న కుట్రను కనుగొని తిప్పి కొట్టాలి.

వేర్పాటువాదిని విడిపించేందుకు నిధులు

ఈ ఎన్నికలపై విదేశాలలోని సిక్కు అతివాదుల ప్రభావం కూడా తక్కువేమీ కాదు. దోషిగా నిరూపితమైన దేవిందర్‌పాల్ సింగ్ భుల్లార్‌ను విడుదల చేయించేందుకు ఆప్‌కు 2014–2022 మధ్య 133.54 కోట్లు ఇచ్చామని పన్నూన్ బహిరంగ ప్రకటించాడు. 1993లో ఢిల్లీలో తొమ్మిది మంది వ్యక్తుల మరణానికి, 31మంది గాయపడటానికి కారణమైన బాంబు పేలుడు ఘటనలో దోషిగా నిరూపితుడయ్యాడు. అయినప్పటికీ, అతడిని విడిపించాలని అతివాదులు కోరడం, అందుకు ఆప్ అధిపతి అర్వింద్ కేజ్రీవాల్ అంగీకరించడం ఆందోళన కలిగించే విషయాలు. ★

రామోజీరావు.

ఈ పేరు వినగానే మన మనసు ఏమంటుంది? స్మృతివనం. ఇది తలపులోకి రాగానే, మనదైన మది ఏమైపోతుంది?

1936. అది నవంబరు 16.

2024. జూన్ 6. రాసేందుకు కలం కదలడం లేదు.

ఎప్పటి మాదిరే తెల్లవారింది. తనతోపాటు పెను విషాదాన్నీ తీసుకొచ్చింది.

ఆయన లేరు, భౌతికంగా. లేకుండా పోరు మానసికంగా.

ప్రతీ హృదీ క్షోభించింది. కుటుంబ పెద్దను కోల్పోయినంతగా మౌనంగా రోదించింది. ఎందుకని? అలా అని తను మహోన్నత హోదాను అలంకరించిందీ లేదు. పదుల సంఖ్యలోని సంస్థలకు స్థాపకత్వం తనదే అయినా; మూడక్షరాల తెలుగు పేరునే శ్వాసించారు. ఆ పత్రికను ఆ రోజూ చదివి, ఆ టీవీని ఆ రోజునా చూసి, అదే రాత్రివేళ చివరన మూడే మూడు మాటలన్నారు. ఏమిటా మూడు మాటలు?

'తుది పోరులో నేనే గెలిచాను'

అటు తర్వాత కొన్ని గంటలకే అంతిమ శ్వాస విడిచారు.

చివరిదాకా నిలిచిందీ, చిట్టచివరికి గెలిచిందీ ఆయనే!

ఆ గెలుపు సమాజహిత లక్ష్య సాధనలో, జనస్వామ్య వ్యవస్థాపనలో.

ఎందుకూ? ఏమిటీ? ఎలా? అనేది ఆంధ్రప్రదేశ్ వాసులందరికీ తెలుసు. తెలంగాణలోని తెలుగు హృదయాలన్నింటికీ మరింతగా తెలుసు. ఉభయ రాష్ట్రాల వారూ హాయిగా ఊపిరి పీల్చుకున్న ఏవో ఎన్నికల తుది ఫలిత ప్రభావం అది. అంతా రాజకీయ, సామాజిక, పరిపాలనా సంబంధ కీలక అంశం.



రామోజీరావు
1936-2024

ఇప్పుడు మనం అనుకుంటోంది మరో మహా విజయం గురించి.

మనసుల్ని గెలవడం. అందుకే ఆయన రామోజీరావు. అక్షర విజేత. మరో మాటలో నిత్యశక్తి. విలక్షణమూర్తి. ఎవ్వరూ మరువని స్ఫూర్తి దీప్తి.

నేల తార నింగికి దూసుకెళ్లడం, వేగు చుక్కగా మారడం అంటే ఇదే!

విశ్వవిఖ్యాత వాణిజ్యవేత్త. అనేకానేక వ్యాపార వ్యవస్థల అధినేత. ప్రపంచ ప్రసిద్ధి రామోజీ ఫిల్మ్‌సిటీ నిర్మాత. రెండవ అత్యున్నత పురస్కృతి పద్మవిభూషణ్ స్వీకర్త.

ఎందరు ఎన్ని విధాలుగా పిలిచినా, కీర్తించినా... 'ఈనాడు' అనగానే ఆయన గుండె ఉప్పొంగుతుంది.

ఈటీవీ పేరు వినీ వినగానే శతకోటి కాంతిప్రభ ఆ వదనమంతటా పరచుకుంటుంది. రాయడం, చదవడం, చూడటం అంటే అంతంత ప్రగాఢ ప్రేమ ఆయనకి. 'ఈనాడు/ఈటీవీ రామోజీరావు'గా పిలిపించుకునేందుకే ఎంతెంతగానో ఇష్టపడతారు.

'అక్షరం' ఆశ, శ్వాస, ఆశించిందీ, శ్వాసించిందీ అక్షరాన్నే!

ముందు పేరు రామయ్య, యువతకు ఆత్మీయ తాతయ్య.

చిరపరిచితమైనది 'ఛైర్మన్'గానే.

తన ఇంటి పేరు రాసుకునేందుకు, ఆ తీరున పిలిపించుకునేందుకు అంతగా ఇష్టపడేవారు కారు. రామోజీ అన్నదే అనురక్తికరం. 'నేను తెలుగువాడిని. నాది తెలుగునాడి. తెలుగుతోనే నా వాడీ వేడీ'– ఇదీ ఆయన అంతరంగనాదం.

అడుగడుగునా

తెలుగునాట పల్లెటూరులో రైతు కుటుంబాన పుట్టారు. స్వయంశక్తితో అంచెలంచెలుగా ఎదిగారు. మహోత్కృష్ట స్థాయికి చేరుకున్నా, తెలుగునేలను వీడలేదు. తెలుగు నాటనే ఉండి, ప్రత్యేకించి పత్రికారంగాన్ని పండించారు. చలనచిత్ర నిర్మిత శక్తి సంపన్నతతో ఎంతెంతో సాధించగలిగారు. పోరుపటిమకు ప్రతీకగా... జీవనరంగంలో ప్రతిఘటన అంటే ఏమిటో నిరూపించి చూపించారు.

పిల్లల పేర్లు కిరణ్, సుమన్. మనుమడు సుజయ్, మనుమరాళ్ల పేర్లలోనూ ముచ్చటగా మూడే అక్షరాలు. సహరి, బృహతి, సోహన, దివిజ... అలా.

ఒకటి తర్వాత మరొకటి ఏదీ ఉండకూడదన్నది ఏకైక సిద్ధాంతం. అగ్రగామిగా ఉండాలన్నదే నిరంతర తపన.

ఆ అగ్రేసరత్వం కోసమే జీవితమంతా పరితపించి సొంతం చేసుకున్నారు. తన మానసపుత్రిక అయిన పత్రిక కోసం రామోజీరావు అందరు చదువరుల మాదిరిగానే వేచి ఉండేవారు. తెల్లవారడానికి ముందే ఏ మూడున్నరకో లేచి లైట్లు వేసి ఆసాంతం చదివేవారు / చదువుకునేవారు. అదీ సమయపాలన.

కాలంతో పోటీ పడటం జర్నలిస్టుల లక్షణం. ఆయనా అంతే. సమయంతో పరుగు తీస్తుండేవారు. ఏ పని అయినా సరే టైమ్ ప్రకారం జరిగి తీరాల్సిందే!

88 సంవత్సరాల వయసులోనూ తన పని తాను చేసుకుంటూనే ఉన్నారు. ప్రాయాన్ని జయించారు. అనారోగ్యాన్నీ ఓడించారు. విశ్రాంతి అన్నదే తెలియదు ఆయనకి. అక్షర కదనోత్సాహి.

ఆలోచనలన్నీ తెల్లవారు జాము నడకవేళ ఉదయించేవి. అటు తర్వాత రూపుదిద్దుకుని, ఆచరణలుగా మారి అసంఖ్యాకుల జీవితాల్లో వెలుగులు నింపాయి అవి.

క్షణంలోనే ఎన్నెన్ని సమాలోచనలో! ఆ క్రమంలోనే సదాచరణలు.

విజ్ఞానం అనే పదం తనకు పరమానందం. అందుకే వేలాది పుస్తకాలతో ఫిల్మ్‌సిటీ ప్రాంగణంలోనే రామోజీ విజ్ఞాన కేంద్రం విరాజిల్లుతోంది. ఎవరు, ఏ రచన చేయాలన్నా, ఏ అంశంమీద రాయాలన్నా, టీవీ ప్రోగ్రాం

రూపొందించాలన్నా సర్వ సమస్త సకల వివరాలతో, పూర్వాపరాల క్రోడీకరణ /సమీకరణలతో వందలాది క్లిప్పింగుల సంసిద్ధంగా ఉంటాయక్కడ. తెలుగుతో పాటే అనేకానేక భాషల్లో దిన, వార, పక్ష, మాస, త్రైమాసిక, అర్ధవార్షిక, సంవత్సర పత్రికలూ, పుస్తకాలూ సంపుటాలూ, సంకలనాలూ అనేకం.

అక్షరమే మనందరికీ రక్ష అని పిన్నలూ పెద్దలందరికీ తరచూ చెప్తుండేవారు. మాటలూ, రాతల్లోని అంతస్సారాన్ని గ్రహించి సమగ్ర అధ్యయనం చేయాలనేవారు.

మీరు ఏం చేస్తారన్నది ప్రపంచానికి చాటి చెప్పాలి అనేవారు ఎప్పుడూ.

- మేధతో పరిశ్రమించండి, ఇష్టంతో కష్టపడి పనిచేయండి, ఫలితం వచ్చి తీరుతుంది. ఘన విజయానికి మెట్లు ఇన్ని అని ఉండవు. పనిలో లీనమవడమే మొదటి, కడపటి మెట్టు. అప్పుడే అగ్రత ఏరికోరి వరిస్తుంది.
- మన చుట్టూ ఉన్నవారే మనకు ఎంతో తెలిసేలా చేస్తారు. దీనికి ప్రత్యేక శిక్షణలూ, తర్ఫీదులూ మరేవీ అక్కర్లేదు. అనుభవాలే పాఠాలు నేర్పుతాయి.
- ఎంతో సంపద ఉంది. నాకు సంతుష్టినిచ్చేది మాత్రం తెలుగు పద సంపద. అంతటినీ సమీకరించాలన్నదే నా పరమాశయం. తెలుగు – తెలుగు, ఆంగ్లం–తెలుగు నిఘంటువుల నిర్మాణ క్రియను జీవిత లక్ష్యం చేసుకున్నారు. సంపూర్ణ రీతిన 'మహా నిఘంటువు'ను ప్రజలందరికీ అపూర్వ, అపురూప కానుకగా సమర్పించాలన్నదే అత్యంత ప్రధాన ధ్యేయం. (ఛైర్మన్ సంకల్పశక్తిని సాకారానికి తెచ్చేందుకే రామోజీ ఫౌండేషన్ నిర్వహణలోని నిఘంటు బృందం అవిరళ కృషి కొనసాగిస్తోంది. 'ఈనాడు' పత్రిక ఆరంభించి వచ్చే ఆగస్టు నాటికి

తెలుగు జాడ

అర్ధశతాబ్ది సందర్భం. ఆ మహోత్సవాల నిర్వహణ తరుణం. అదే విధంగా రామోజీరావు పుట్టిన నెల నవంబరు కల్లా ఆయన చేతుల మీదుగానే ఆవిష్కరణ నిర్వహింపచేయాలని బృందం సంసిద్ధమవుతోంది. ఇంతలోనే... ఇలా కావడం అందరి మదినీ వ్యధా భరితం చేస్తోంది. అయినా... ఆయన స్వప్నానికి సాకార రూపమివ్వాలన్న కృతనిశ్చయం నిఘంటు నిర్మాణ బృందాన్ని మరింత వేగవంతంగా నడుపుతోంది. మహనీయ ఆశయుని ఆశీస్సులు ఆ లోకం నుంచి ఈ లోకానికి ప్రసరిస్తాయన్నదే ప్రగాఢ విశ్వాసం.)

- 'ఈనాడు'తోనే తనకు ఆత్మానందమని ఎన్నోసార్లు తెలిపారాయన. తన దృష్టిలో ఆ పత్రిక వ్యాపారం కాదు, పాఠక సేవాబాధ్యత. 'ఎప్పటికీ ముందే ఉండాలని అనుకుంటాను. అలా అని ఇతర పత్రికలు ఉండరాదనీ కాదు. వాటిని పోటీ పత్రికలుగా కాదు; సాటి పత్రికలుగా భావిస్తాను' అన్నారొకసారి. ఏ పత్రిక అగ్రగామిత్వమైనా ప్రజల ప్రయోజనాల గురించిన నిబద్ధతతోనే సాధ్యమవుతుంది, నిలబడుతుంది.. అన్నది ఆయన సుస్థిర అభిప్రాయం, ఆచరణ మార్గం కూడా.
- ఇంకా ఆ మాటల్లోనే చెప్పాలంటే ..
- సంతోషం ఓ మానసిక స్థితి. ఆ సంతోషం నాకు పత్రికతోనే లభిస్తుంది.
- ఇప్పటిదాకా నా ఆరోగ్య రహస్యం... నా సంకల్ప బలంలోనే ఉంది.
- నా తర్వాతి తరానికి నేను రాసి ఉంచిన వీలునామాలో ఆస్తిపాస్తుల సమాచారం కాదు; సిబ్బందికి హితవచనమే ఉంటుంది.
- సృజనతో సవాల్‌ను అధిగమించడమే ఉద్యోగధర్మం.
- ముదిమి మీద పడుతోంది. నా మది 'మార్పు నిత్యం– సత్యం' అని ఘోషిస్తోంది.
- ఈ వార్ధక్యాన్నీ సార్థకం చేసుకోవాలని తపిస్తున్నాను.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

ఆర్ఎస్ఎస్ సంతాపం

ఈనాడు మీడియా గ్రూపు చైర్మన్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకుడు రామోజీరావు మరణం పట్ల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సంతాపాన్ని వ్యక్తం చేసింది. 'ఈనాడు, ఫిల్మ్‌సిటీ వ్యవస్థాపకుడు శ్రీ రామోజీరావు మరణం జర్నలిజం, సినీ రంగాలకు పెద్ద లోటు,' అని ఆర్ఎస్ఎస్ సర్‌కార్యవాహ దత్తాత్రేయ హోసబలే ఒక ప్రకటనలో అన్నారు.

అందువల్లనే భావి ప్రణాళికను ముందుగానే సిద్ధంచేసి, కలం యోధులకు అందిస్తున్నాను.

- నా జీవిత కొవ్వొత్తి రెండువైపులా వెలుగుతోంది. ఈ లోగా నా కన్నబిడ్డల వంటి ఉద్యోగులందరికీ ఇంకెంతో మేలు చేయాలన్నది నా పరితాపం. ప్రత్యక్ష, పరోక్ష రీతుల్లో అర లక్షమంది ఉన్నారు. వారంతా ఇంకెంతో నిబద్ధమయ్యేంత పునాది అందించానన్నదే నా ఆనందం, ఆశయ భావ ప్రభావం.
- ఏ మనిషికైనా విజ్ఞానం కావాలి. వికాసం జతచేరాలి. సమాచారం చెలిమి చేయాలి. వినోదం మిత్రపాత్ర పరిపోషించాలి. ఈ అన్నీ అక్షరంతోనే ప్రత్యక్షమవుతాయి. జైత్రయాత్రకు దోహదంగా మారతాయి.

ప్రధాని నరేంద్రమోదీ అన్నట్లు – సర్వసాధారణ కుటుంబం నుంచి వచ్చిన రామోజీరావు భిన్న రంగాల్లో అద్భుతంగా రాణించారు. మీడియా, సినిమాలు, వినోద రంగం, వ్యవసాయం, విద్య, పాలనా వ్యవస్థలపైన చెక్కు చెదరని ముద్రవేశారు. ఎంత సాధించినా, మూలాలను ఏనాడూ విస్మరించని కీలక లక్షణమే ఆయనను విలక్షణంగా తీర్చిదిద్దింది.

హృదయ విదారక విషాద చరితలు పత్రికలో ప్రచురితమై, టీవీలో ప్రత్యక్షమై సహాయాలు వెల్లువెత్తాయి. మరో కోణంలో – సామాజిక దురన్యాయాల మీద కదన కథనాలనేకం న్యాయం కల్పించాయి. ఏకంగా ప్రభుత్వ దురాగతాలపైన పూరించిన అక్షర సమరశంఖం ప్రజాతీర్పుగా ప్రతిధ్వనించిన సందర్భాలు ఇప్పుడూ మనకు వినిపిస్తూనే ఉన్నాయి.

కాలం కంటే వేగంగా పరిగెత్తినా, శారీరక, మానసిక ఆరోగ్యాల సమతుల్యత తుదివరకూ సాధించినా, వైఫల్యాలనే అవకాశాలుగా మలచుకోవాలని కొన్నిసార్లు నిరూపించి చూపించినా, పుస్తకాలను మించిన ప్రేమ కానుకలు లేవని కుటుంబానికి చాటి చెప్పినా, తన ముద్దుల మనవడికి చివరగా ఏం చెప్పారో తెలుసా?

'నేను వెళ్లిపోయినా కంట నీరు పెట్టుకోవద్దు
బేలగా, దీనంగా మారవద్దు
మరణం.. కాలపరిణామం
ఆ విధంగానే భావించు. నీదైన ఆశయాన్ని సాధించు.'

ఆఖరి రోజుల్లో

'నా జీవన గమనాన మబ్బులు...వానగా కురవడానికా? తుఫానుగా విజృంభించడానికా? కాదు కాదు, నా మలిసంధ్య వేళ గగనాన సరికొత్త రంగులద్దడానికి' అనే కవితను స్మరించుకున్నారు.

మరణానికి ముందే స్మారక కట్టడాన్ని నిర్మించుకున్నారు. అదే స్మృతివనం.

ఈ క్షణాన మనకు ఏమనిపిస్తోంది?

'సేవకు మరణం ఉండదు' అనే కదా! ★



27

'సీతాన్వేషణ' పండితుడి మనోవృత్తి

'వాయువు నెందయు వడి జొరరాని
యా వశోక వనాంతరావళిలోన
ఎలమి జొంపరి గూడ హేమవర్ణమున
విలసిల్లు శింశుపా వృక్షంబు క్రింద
జని తోష్ణ నిశ్వాస సతతోపవాస
జనక తనూజాత జగదేకమాత'

హనుమంతుడు లంకిణిని నిర్జించి లంకాప్రవేశం చేశాడు. సీతాన్వేషణ మొదలయింది. మొదట రావణుని అంతఃపురం, తరువాత కోట, తరువాత లంకలోని ఇళ్లువాకిళ్లు, గుళ్లుగోపురాలు, లంకా నగరంలోని అంగుళ మంగుళమూను. ఆ తరువాత ఉద్యానవనాలు, కొండలు, గుహలు, పొదలు, గుట్టలు, వాగులు, వంకలు అన్నీ గాలించాడు హనుమ. సీత జాడలేదు. మళ్లీ ఒకసారి చూసిన చోట్లన్నీ చూశాడు సీతజాడలేదు మూడోసారి మళ్లీ పట్టి పట్టి గ్రుచ్చి గ్రుచ్చి చూశాడు. సీతజాడలేదు. ఏం చెయ్యాలి?

హనుమ ఒక ఆదర్శ సేవకుడు జీతానికి పనిచేస్తున్నవాడు కాదు. కింకరుడుకాదు. వలంటీరు అని కూడా కాదు. సేవకుడు అని చెప్పినా చాలదు. తనంతటతానై రాముని పనిని స్వీకరించినవాడాయె. రాముని పనిని తనపనిగా చేస్తున్న వాడాయె స్వామికార్యమే స్వకార్యముగా గలవాడాయె. కనుక స్వయం సేవకుడు అనాలి. ఆదర్శకార్యకర్త అనాలి. నాయకుడు అనాలి. నాయకుడంటే ఎవరు? నిజమైన సేవకుడే నాయకుడు. హనుమంతుడు అటువంటి వాడు. అటువంటివాడికి వచ్చిన పనిలో ఇంతవరకు త్రోవతెన్నులేదు. ఒక ప్రాకారం మీదికి ఎగిరి ఎక్కి కూర్చుని విచారించటం మొదలుపెట్టాడు.

"ఏం చెయ్యాలి? ఏది దారి ఇప్పుడు? సీత కనిపించలేదు. సంపాతి చెప్పిందే మరి? అబద్ధమేనా? రావణుడు తీసుకుని వచ్చాడన్నారు. దక్షిణ దిశగా అన్నారు. నిజమేనా అసలు? ఏదిమరి? అన్నీ చూశాను.. అంతటా చూశాను లేదుకదా! ఇప్పుడు నేనేం చెయ్యాలి? తిరిగివెళ్లి ఈ వార్త రాముడితో ఏమని చెప్పేది? " హనుమా, వెళ్లిన పని ఏమయిందోయ్," అని అడిగితే "మీరు పంపిన పని కాలేదు" అనేకదా ఇప్పుడు చెప్పటం. పని ఎలా చేయలేదో వివరించి చెప్పటమేగా? అది విని రాముడు ఏమంటాడు? అసలు 'సీతలేదు' అనేమాట రాముని చెవికి సోకుతుందా? సోకితే రాముడు బతుకగలడా? మరుక్షణమే "హా సీతా!" అని ప్రాణాలు వదలడూ? అనుమానమా? రాముడు మరణిస్తే లక్ష్మణు డుంటాడా? రాముడికి బహిఃప్రాణమే! లక్ష్మణుడూ మరణిస్తాడు రామలక్ష్మణులు పోయాక సుగ్రీవుడు జీవించి ఏం చేస్తాడు? వారివల్ల కదా తాను ఒక మనిషి అయినాడు. వారులేని జీవితం ఎందుకు అది? అంత కృతఘ్నుడా తాను? అలా అనుకొని ప్రాణత్యాగం చేయడూ? సుగ్రీవ మరణాన్ని చూసి రుమ.. తార సహగమనం చేస్తారు. తప్పదు, యువరాజు అంగదుడు ఊరుకుంటాడా! అతనూ తల్లిదండ్రులననుసరిస్తాడు. ఆ సందేహం ఎందుకు?

రాజు, రాణులు, యువరాజు అందరూ పోయిన తరువాత కిష్కింధలో ఇక ఎవడు బ్రతికి బట్టకడతాడు? అందులో వానరమూక, కిష్కింధా పురవాసులు చంచల మనస్కులు. ప్రభు వియోగం భరించలేక, వారంతా చావటానికి నిశ్చయించు కుంటారు. కొందరు నిప్పులో దూకి చస్తారు. కొందరు చెట్లకు ఉరిబోసుకుని చస్తారు. కొందరు విషం త్రాగి చస్తారు. కొందరు ఊపిరి బిగబట్టుకొని చస్తారు. కొందరు కొండపైకి ఎక్కి క్రిందికి దూకి చస్తారు. కొందరు బంతుల్లాగా ఎగిరెగిరి క్రిందబడి చస్తారు. కొందరు రాళ్లతో నెత్తిన గొట్టుకొని చస్తారు. కిష్కింద పీనుగుపెంటలవుతుంది.

ఈ వార్త అయోధ్యకు చేరుతుంది. రాముడు మరణించాడని తెలియగానే ముందుగా "హరీ" అనే వ్యక్తి భరతుడు, ప్రతిజ్ఞ చేసి ఉన్నాడు. శత్రుఘ్నుడు అతనికితోడు వెడతాడు వీరి తల్లులు కౌసల్య, సుమిత్ర కైకేయి వీరు తల్లులు, పుత్రప్రేమ ఎక్కువ. గర్భశోకంతో గుండెలు పగిలి చచ్చిపోతారు వసిష్ఠుడు మంత్రులు మొదలయిన వాళ్లుకూడా విరక్తిచెంది ఇక ఉండరు. అయోధ్యనగరవాసులు కూడా అంతే. ఎంతఘోరం!

-వైశంపాయన

'జాగృతి' 05-12-1981 సంచిక నుంచి

ఆధ్యాత్మికం

సప్త ఋషులు

శాంతంతో పాటే పట్టుదల

జమదగ్ని భృగుమహర్షి వంశీయుడు. రుచీక, సత్యవతి దంపతుల కుమారుడు. రేణుకాదేవిని వివాహమాడాడు. ఆయన అయిదుగురు కుమారులలో ఒకరు పరశురాముడు శ్రీమన్నారాయణ అంశ సంభూతుడు. భృగువంశీయులకు కోపం అధికమని ప్రచారం ఉన్నా జమదగ్ని పరమశాంత స్వభావుడని పేరు. ఒక కథనం ప్రకారం, క్రోధ దేవత ఆయన సహనాన్ని పరీక్షించేందుకు విఫలయత్నం చేసిందట.

ఒకనాడు పితృకార్యం కోసం కలశంలో సిద్ధపరచుకున్న ఆవుపాలను క్రోధాధి దేవత ఒలకపోసినా కోపగించక, ఆ కార్యాన్ని పూర్తి చేశాడు. అయితే పాలు లేకుండా పిండ ప్రదానం చేసిన ఆయన పట్ల పితృదేవతలు ఆగ్రహించి 'ముంగిసగా పుడతావు' అని శపించారు. ఫలితంగా అలా జన్మించిన ఆయన ధర్మరాజు నిర్వహించిన అశ్వమేధయాగం సమయంలో శాపవిమోచనం పొందాడు. శాంత గుణం ప్రశంసనీయమే అయినా క్రోధశాంతాలు ప్రదర్శించడంలో సమయాసమయాలు ఉన్నాయని, సందర్భాను గుణంగా వ్యవహరించాలన్నది ఆయన పెద్దల భావన. శాంతస్వరూపుడైనా, అదే సమయంలో పట్టుదల కలవాడు అనేందుకు మరో గాథ. ఒకనాడు నీటి కోసం నదికి వెళ్లిన రేణుకాదేవి, అక్కడ చిత్రరథుడు అనే గంధర్వుడు అప్సర కన్యలతో ఆచరిస్తున్న జలక్రీడలను మైమరచి చూస్తూ సకాలంలో ఆశ్రమానికి చేరలేదు. దానిని దివ్యదృష్టితో గమనించిన జమదగ్ని, భార్య నిగ్రహం కోల్పోయిందని ఆగ్రహించాడు. ఆమె తలను ఖండించాలని కుమారులను ఆదేశించాడు.

మానవతా దర్శనం భగవద్గీత

27

ధర్మక్షేత్రమయిన కురుక్షేత్ర యుద్ధ రంగంలో యోగీశ్వరేశ్వరుడు, కృష్ణపరమాత్మ జగదైక ధనుర్ధారి, ధర్మరాజు సోదరుడు అర్జునునకు కలిగిన అజ్ఞాన తిమిరమును పటావంచలు చేసేందుకు ఉదయింప జేసిన జ్ఞానప్రభయేగీత. ఎక్కడో భారతదేశంలో కృష్ణుడు తన బావమరది అర్జునుడిని యుద్ధానికి పురిగొలుపుతూ చెప్పిన కొన్నిమాటలు విశ్వానికంతటికీ ఎందుకు వర్తిస్తాయి? అవి ఒట్టి వ్యక్తిగతమైన సంభాషణలు కదా!, వాటిని పట్టుకుని అందరూ వేళ్లాడవలసిన అవుసరమేముంది? ఈ వాదం నిజమేననిపిస్తుంది. కానీ మనకు అనిపించేవన్నీ నిజమేట్లా అవుతాయి?

కురుక్షేత్రం ఢిల్లీకి అల్లంత దూరంలోనున్న ఒక ప్రాంతము. దానికి వేదవ్యాసులు ధర్మక్షేత్రమని ఒక విశేషణం చెప్పారు. ఐతే అది ఒట్టి విశేషణం మాత్రమేనా? ఛందస్సు కుదరడానికో, అందంగా వినిపించడానికో వాడిన శబ్దమా? లోచూపు గల రుషి వ్యాసులు వారు మాటల అందానికి పాటుబడతారా? అఖిలద్రష్టయైన మహర్షి అన్నిటిలోనూ అందాన్ని చూడగలరు కనుక ఈ మాటే ఎందుకు వాడాలి? వారి హృదయంలో ఆ పద ప్రయోగానికి ఏదో మహత్తర ప్రయోజనానికి సంబంధించిన భావం ఉండి ఉంటుంది. ఈ ప్రయోగంలో హిందూ సంస్కృతి ఉచ్ఛశిఖరాన్ని అధిరోహించింది. గీతాశాస్త్రము విశ్వమానవులందరికీ శిరోధార్యమనే విషయం స్పష్టం చేసే ప్రయోగమిది. ఈ విషయం అవగాహన చేసుకునే ముందు అసలు మానవుడంటే ఏమిటి? అన్న విషయం ఆలోచిద్దాము.

ఆధునికులు మానవుడంటే 'బుద్ధిగల జంతువు' అని నిర్వచించారు. ప్రాణులలో ఆహార నిద్రాదులు సమానమైనా మానవునిలో 'బుద్ధి' (Rationality) అదనంగా ఉందని వారి భావన. ఆ బుద్ధి వలననే మానవుడు మిగిలిన పశుపక్ష్యాదులకన్న ఘనుడు కాగలిగినాడు అని వారి ఊహ. అంటే పశుత్వమూ బుద్ధిమత్త్వమూ కలిసి మానవత్వం ఏర్పడినది. అందువలననే నేటి మేధావి విశ్వమును క్షణంలో నాశనం చేయగలడు. తన బుద్ధి బలంతో పంచభూతాలతో ఊడిగం చేయించుకోగలడు. గోళాలతో బంతులాట ఆడగలడు. పశుపక్ష్యాదులకు ఈ పనులు చేతకావు.

ఐతే ఈ విషయం హిందూ మేధావులు, రుషులు, మహర్షులు కూడా ఆలోచించారు. బుద్ధిగల పశువే మానవుడు అని నిర్వచిద్దామంటే వాని అనుభవం ఆధునిక సాంఘిక శాస్త్రజ్ఞుల అనుభవానికి భిన్నంగా వుంది. హిరణ్యకశ్యపుడు, కంసుడు, రావణాసురుడు వంటి మహా మేధావులు వారికి దొరికారు. వీరంతా పంచభూతాలను కైవసం చేసుకున్నవారే. విశ్వవిజేతలే. వేదశాస్త్రాదులను అధ్యయనం చేసినవారే. తపోశక్తి, దైవభక్తికలవారే. కాని ఇన్ని ఉన్నా వారిని మానవులని పిలవడం వారికి అభిమతం కాకుండా పోయింది. రుషి బుద్ధికి, రావణాదులలో మానవుడు అనిపించుకోవడానికి కావలసినదేదో కనబడలేదు. అందుకే వారిని రాక్షసులన్నారు. లోకకంటకులు అన్నారు. ఈ స్థితిలో మానవుడంటే బుద్ధిగల పశువు (Man is a rational Animal.) అనే నిర్వచనం అసంగతం, తప్పుడు మాట అని తేలింది. బుద్ధివిషయంలో రావణాసురునికన్న బుద్ధిశాలి ఎవరున్నారు? ఐనా అతడు రాక్షసుడే.... మానవుడు కాడు.

రావణులో బుద్ధి ఉంది కాని 'ధర్మం'లేదు. 'పరాయి వాని భార్య నాకు తల్లితో సమానం'అనే ధర్మం వానికి తెలీదు. అందువల్లనే లోకకంటకుడయ్యాడు. కనుకనే రాక్షసుడని పేరుపడ్డాడు. ధర్మమూర్తి రాముడు, ధర్మరహితుడు,ధర్మానికి బాధను కలిగించేవాడు రావణుడిని సంహరించవలసి వచ్చినది.ధర్మానికి బాధ కలిగించడం అంటే లోకానికి బాధ కలిగించడమని అర్థం. లోకం ధర్మం అనే చట్టం వలన నడుస్తుంది. దాన్ని పాలించవలసిన బాధ్యత మానవునికి ఉంది. మిగిలిన పశుపక్ష్యాదులకు ఆ బాధ్యత లేదు. కనుకే వాటికి ధర్మం లేదు.

'జాగృతి'
25-11-1968 సంచిక నుంచి

మాతృహత్యకు నిరాకరించిన నలుగురు పుత్రులను శపించాడు. తన ఆజ్ఞ పాటించిన పరశురాముడికి వరం అనుగ్రహించ దలచగా, తల్లిని బతికించాలని, సోదరులను శాపవిముక్తులను చేయాలని కోరి మాతృ, భాతృ భక్తిని ప్రకటించుకున్నాడు. కుమారుడి వినయ విధేయతలు, తల్లి, అన్నలపై గల ఆప్యాయతాను రాగాలకు మెచ్చి, కుమారుడి అభీష్టాన్ని తీర్చడంతో పాటు'నీవు కారణ జన్ముడివి, చిరంజీవి'వి అని ఆశీర్వదించాడు.

ఒకసారి హైహయ వంశరాజు కార్తవీర్యార్జునుడికి జమదగ్ని మహర్షి అతిథ్య మిచ్చినప్పుడు ఆయన ఆశ్రమంలోని 'సురభి' అనే కామధేనువును తనకు ఇవ్వవలసింది వీర్యార్జునుడు కోరాడు. ఆయన అభ్యర్థనను ఆ మహర్షి తిరస్కరించాడు. దాంతో కోపగించిన రాజు ఆయనను హతమారుస్తాడు. ఆ సమాచారం తల్లి రేణుకాదేవి ఆర్తనాదాల ద్వారా విన్న భార్గవ రాముడు 'పరశువు' ధరించి కార్తవీర్యార్జునిడిని సంహరించంతో పాటు ఇరవై ఒక్క మార్లు (తండ్రి హతుడైనప్పుడు తల్లి కుమారుడిని 21 సార్లు పిలిచిందట) భూప్రదక్షిణ చేసి రాజవంశాలను వెదికివెదికి మట్టుపెడతాడు. జమదగ్నిని ఆయన తాత భృగువు తన తపోబలంతో బతికిస్తాడు. రేణుకాదేవిని ఎల్లమ్మ, జోగులమ్మ, జోగులాంబ తదితర పేర్లతో ఆమెను దక్షిణ భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో కొలుస్తారు. సప్తరుషుల పత్నుల్లో ఆమెకే ఆలయ అర్చనలు దక్కుతున్నాయి. అష్టాదశ పీఠాల్లో ఒకటైన అలంపురం జోగులాంబను రేణుకామాత అవతారంగా కొలుస్తారు.

–రామచంద్ర రామానుజ

వివేకానంద సూక్తిశతి

To me the very essence of Education is concentration of mind, not the collection of facts.

విషయసేకరణము విద్యలక్ష్యముగాదు
మనిషిలోని మనసు మరలకుండ
పరమగమ్యమునకు పయనింపజేయుటే
వినుడి స్వామి సద్వివేకవాణి!!

బండిరాజుల శంకర్

ఎనిమిది లోక్‌సభ స్థానాలు సాధించిన తెలంగాణకు నరేంద్ర మోదీ మంత్రివర్గంలో రెండు కీలక పదవులు దక్కాయి. అసెంబ్లీ ఎన్నికలలో దగా పడిన బీజేపీ లోక్‌సభ ఎన్నికలలో మాత్రం తనదైన దూకుడును ప్రదర్శించి మంచి మెజారిటీలతో ఎనిమిది మంది సభ్యులను గెలిపించుకుంది. అసెంబ్లీకి 8, లోక్‌సభకు 8 వచ్చే అసెంబ్లీలో 88 అంటూ రాష్ట్ర బీజేపీ శాఖ అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి వెంటనే వ్యాఖ్యానించారు కూడా.

కేంద్ర ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే బొగ్గు, గనుల శాఖను ప్రధాని నరేంద్ర మోదీ కిషన్‌రెడ్డికి కేటాయించారు. శాంతి భద్రతలను పరిరక్షించే హోంశాఖకు సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్‌ను నియమించారు. కాగా, దేశ

కేంద్రంలో తెలంగాణ విధేయతకు 'గని', 'హోం'లో బండి

అభివృద్ధిలో బొగ్గు ఉత్పత్తి కీలకంగా మారడం, సింగరేణి వంటి సంస్థలు ఇక్కడే కొనసాగుతున్న నేపథ్యంలో కిషన్‌రెడ్డికి బొగ్గు గనుల శాఖను కేటాయించడం రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదపడుతుందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. ఈ శాఖ తెలుగువారికి దక్కడం మూడోసారి. గతంలో సినీ ప్రముఖుడు దాసరి నారాయణరావు కూడా ఈ శాఖలో పనిచేశారు. తొలుత 2004లో సహాయమంత్రి హోదాలో ఈ శాఖను నిర్వహించగా, ఆ తర్వాత ఇండిపెండెంట్ మంత్రిగా వ్యవహరించారు. అయితే ఆయన రాజ్యసభ సభ్యుడిగా కేంద్రమంత్రి బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రాంతం నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా బొగ్గు గనుల శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. 2024లో మళ్లీ కిషన్‌రెడ్డిని అదే శాఖ వరించింది.

కిషన్‌రెడ్డి మోదీ 2.0 ప్రభుత్వంలో తొలుత హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ఆయనకు పర్యాటక-సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కేబినెట్ హోదా కల్పించారు. కిషన్‌రెడ్డికి మంత్రివర్గంలో వరసగా స్థానం లభించడం ఆయన విధేయతకు, కష్టించే తత్వానికి మాత్రమే.

తెలంగాణలో అధికార పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్న బీజేపీ అగ్ర నాయకత్వం బండి సంజయ్‌కు హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ శాఖ కేబినెట్ మంత్రి అమిత్ షా. నిజంగానే ఆయన మీద పెద్ద బాధ్యత ఉంది. ఎక్కడ పేలుళ్లు జరిగినా హైదరాబాద్ వైపు వేలెత్తి చూపడం ఇవాళ్టి నిజం. ఈ నేపథ్యంలో సంజయ్ ఈ శాఖ మంత్రిగా నిర్వహించవలసిన బాధ్యతను అంచనా వేయవచ్చు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా సంజయ్ దూకుడుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన పలు సందర్భాల్లో ఆయన పోలీసు నిర్బంధాలను ఎదుర్కొన్నారు. ఒకటి రెండు సందర్భాల్లో ఎస్పీ స్థాయి అధికారులు ఆయనపై చేయి కూడా చేసుకున్నారు. అప్పట్లో ఈ ఘటనపై సంజయ్ లోకసభ స్పీకర్‌కు ఫిర్యాదు చేయగా.. సదరు అధికారి ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. సంజయ్‌కి హోంశాఖ సహాయమంత్రి పదవిని కేటాయిస్తే.. రాష్ట్ర పోలీసులు మునుపటిలా ఆయన విషయంలో దురుసుగా ప్రవర్తించే అవకాశా లుండవనే అనుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలోను బీజేపీ నేతలకు నల్లేరు మీద నడక కాబోదు. ఆ పార్టీ కూడా బీజేపీ పట్ల కక్షపూరితంగానే వ్యవహ రిస్తుందంటే కొట్టి పారేయలేం. కాగా, గతంలో బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు 1999లో అటల్ బిహారీ వాజపేయి కేబినెట్లో కేంద్ర హోంశాఖ సహా యమంత్రి పదవిని చేపట్టారు. మోదీ 2.0లో కిషన్ రెడ్డి కూడా తొలుత ఈ శాఖ మంత్రిగా పనిచేశారు. తాజాగా బండి సంజయ్‌కి దక్కడంతో గడచిన రెండున్నర దశాబ్దాల్లో తెలంగాణ వ్యక్తులకు ఈ శాఖ మూడోసారి దక్కినట్లయింది.

ఇద్దరు కేంద్ర మంత్రులకు తెలంగాణ ప్రజలు, బీజేపీ శ్రేణులు, శ్రేయోభిలాషులు అభినందనలతో ముంచెత్తారు. ఇద్దరూ కష్టపడి పార్టీని నిలబెట్టినవారే. ఇద్దరూ విధేయులే. అధిష్ఠానం రాష్ట్ర నాయకులకు ఇస్తున్న ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది.

– జాగృతి డెస్క్

యోగా మనసుకు-దేహానికి, మనిషికి-ప్రకృతికి నడమ వారధి నిర్మిస్తుంది. మనిషి తనను తాను తెలుసుకోవడమే దీని ఉద్దేశంగా చెబుతారు. పతంజలి మహర్షి ఏనాడో ప్రసాదించిన, స్వామి వివేకానంద ప్రబోధించిన యోగాను వర్తమానంలో విశ్వానికి పునః ప్రదానం చేసింది మాత్రం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనడంలో సందేహంలేదు. దీనిని ప్రపంచ దేశాలే ఆమోదించాయి. సరిగ్గా పదేళ్ల క్రితం తొలిసారిగా ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా సెప్టెంబర్ 27, 2014న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పిలుపునిచ్చారు. అదే ఏడాది డిసెంబర్ 11న ఐరాస 193 సభ్య దేశాలలో 177 దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ప్రపంచ మానవాళి పరిపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసం ఉపయోగపడుతుందని కూడా తీర్మానించింది.

సుఖజీవన యానానికి 'యోగా'



భారతీయ సనాతన సంస్కృతిలో, మానవ జీవన ప్రస్థానంలో సాధన అనేది నావ అయితే, దానికి చుక్కాని 'యోగ' అనే యోగమూర్తులు అభివర్ణించారు. యోగం అంటే ఇంద్రియాలను వశపరచుకొని చిత్తాన్ని ఈశ్వరునిలో లయం చేయడమేనని, నిరాశా నిస్పృహలను పెకలించి సకారాత్మక జీవన పంథాను చూపుతుందని యోగాచార్యులు చెబుతారు. ప్రఖ్యాతిగాంచిన ఆరు ఆస్తిక దర్శనలలో యోగ దర్శనం ఒకటి. దాని సూత్రకారుడు మహర్షి పతంజలి. హిరణ్యగర్భుడు, యాజ్ఞవల్క్యుడు వంటి ఎందరో యోగశాస్త్ర ప్రవర్తకులు ప్రవచించిన అంశాలను క్రమపద్ధతిలో సూత్రబద్ధం చేయటం వలన దీనికి 'పతంజలి యోగదర్శనం' అనే పేరు ప్రసిద్ధిలోకి వచ్చింది. యమ, నియమాలను యోగాకు పునాదిగా చెప్పారు మహర్షి పతంజలి. అవి మనిషి నడవడి, ప్రవర్తన గురించి చెబుతాయంటారు. వీటితో జీవనశైలిని మార్చుకుంటే రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. అందుకే ప్రత్యాహారం.. అంటే బహిర్, అంతరంగాలను ఏకం చేసే వారధిగా ఆయన అభివర్ణించారు.

పురాణాల ప్రకారం, యెగా అతి పురాతన విద్య. బౌద్ధం, జైనం, సిక్కు మతాలలోనూ యోగ సాధన ఉంది. టిబెట్ ప్రాంత బౌద్ధం యోగాతో కేంద్రీకృతమైంది. బౌద్ధం, జైనుల సన్యాశ్రమ శిక్షణలో యోగ ప్రధాన భూమిక వహించినట్లు తెలుస్తుంది. సింధు నాగరికత కుడ్యాలను బట్టి నాటి సమాజంలో యోగ ఒక భాగమని తెలుస్తుంది. బౌద్ధ సంప్రదాయక పాఠశాలల్లో 4, 5 శతాబ్దాలలో యోగాచార తత్త్వం బోధించారని చరిత్ర. జెన్ (చెన్) మహాయాన బౌద్ధంలో 'చెన్' అనేది సంస్కృత పదం 'ధ్యాన'కు రూపాంతరమని చెబుతారు.

మనిషిలోని మంచితనమే దైవాంశ. అలా ప్రక్షిప్తంగా ఉన్న దైవత్వాన్ని అభివ్యక్తం చేయగలగడమే యోగ సాధన. మానవదేహానికీ, పంచభూతాల మధ్య అవినాభావ సంబంధం ఉంది. మనిషి ప్రకృతికి దూరమైన క్షణంలో శరీరం ఇబ్బందుల పాలవుతుందని యోగా గుర్తుచేస్తూ, ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తం చేస్తుంది. పంచభూతాలకు దూరంగా జరిగినా, ప్రకృతి విధ్వంసానికి పాల్పడిన భారీ మూల్యం చెల్లించక తప్పదని యోగా నిష్కర్షగా చెప్పింది. నాలుగేళ్ల క్రితం ప్రపంచాన్ని వణికించిన కంటికి కనిపించని సూక్ష్మజీవే ఇందుకు సాక్ష్యమని యోగా నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

వ్యాధితో పోరాడడం కంటే, దానిని దరి చేరనివ్వని శక్తిని శరీరానికి అందించడమే యోగా లక్షణం. ఇంద్రియాలను అదుపు చేయడం ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, రోగ భయాన్ని నివారించగలిగితే సగం వ్యాధి నయమైనట్లేనని బోధిస్తోంది. శారీరక, మానసిక ఆరోగ్యానికి కీలకమైన జీవనశైలిని ధ్వంసం చేసుకుంటున్న తరుణంలో ప్రాణాయామం పెద్ద భరోసా అని యోగవిద్య నిర్ద్వంద్వంగా రుజువు చేసింది. విశ్వమంతా గుర్తిస్తున్న ఈ ప్రక్రియను భారతీయులు మాత్రం జీవితంలో భాగం చేసుకోలేక పోతున్నారని శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్యులు శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య సంస్థానాధీశులు శ్రీ శ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ తదితర మహనీయులు అనేక సందర్భాలలో ప్రవచించారు.

సుఖజీవనానికి, ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ, భయం, ఆత్రుత, ఆందోళనలను దూరం చేసుకుని ధైర్యం పెంచుకునేందుకు సరళమైన సాధనం యోగా అని, ఖర్చు లేనిది, ఇతరులకు ఇబ్బంది కలిగించనిది అందరూ అంగీకరిస్తారు. అలాంటి యోగసాధనలో ఆసనాలు ఒక భాగమని, కొన్ని నెలల పాటు చేసిన వ్యాయామం ద్వారా పొందే ప్రయోజనాలను యోగాసనాల ద్వారా అతి తక్కువ సమయంలో పొందవచ్చని యోగాభ్యాసకులు చెబుతారు. అయితే వాటిని గురుముఖంగా అభ్యసించవలసి ఉంటుంది. ఎవరి వయసుకి సరిపోయే ఆసనాలను వారు నేర్చుకోవాలి. యోగాభ్యాసం చేయడానికి అనువైన పద్ధతులు నేర్చుకుని వాటిని జీవితంలో భాగం చేసుకోవాలి. అదే మనల్ని, నేటి భయంకరమైన సమస్యల నుంచి బయటపడేసే మార్గం.

యోగ అంటేనే భారతదేశం. యోగాను విశ్వవ్యాప్తం చేయడం ద్వారా భారత్ మరొకసారి తన జగద్గురు స్థానాన్ని నిరూపించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో 'యోగా' విశ్వానికి శ్వాస అయింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆరోగ్యం మీద కొత్త దృష్టికి నాంది పలికింది. ఇస్లాం, క్రైస్తవ దేశాలలో సైతం భారతీయ యోగా ఖ్యాతి పొందింది. కమ్యూనిస్టులు సైతం ఆచరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ యోగాకు పట్టం కట్టింది. స్వామి వివేకానందుని సందేశాన్ని, నరేంద్ర మోదీ మార్గదర్శకత్వాన్ని అనుసరించి ప్రపంచ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా ఆరోగ్య పరిరక్షణకు పునరంకితమవుదాం.

– జాగృతి డెస్క్

నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రంలో కొలువుతీరిన ఎన్‌డియే ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత స్థానం లభించింది. భారతీయ జనతా పార్టీ నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు, కూటమిలోని తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీలు కింజరపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లకు మంత్రిపదవులు లభించాయి. కేంద్రంలో ఎన్‌డీఏ, రాష్ట్రంలో బీజేపీ, తెదేపా, జనసేన కూటమి ప్రభుత్వాలు ఏర్పడటంతో రాష్ట్ర ప్రగతి వేగం పుంజుకుంటుందని భావించవచ్చు.

శ్రీనివాస వర్మ
జౌళి పరిశ్రమలు ఉక్కు
సహాయ మంత్రి

కేంద్ర కొలువులో మంత్రి

వైసీపీ సర్కారు అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అమరావతి ఆగిపోయింది. పోలవరం మొదలుకొని హంద్రీనీవా వరకు గల సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్‌లు, గృహనిర్మాణం, నీటి సరఫరా, రహదారుల నిర్మాణం ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఆ ప్రభుత్వం నిలిపివేసింది.. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. ఇప్పుడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఏర్పడిన డబులింజన్ సర్కారు ఈ అభివృద్ధిని తిరిగి ప్రారం భించనుంది. నూతనంగా పగ్గాలు చేపట్టిన కేంద్ర మంత్రులు అభివృద్ధిని వేగవంతం చేయనున్నారు.

ఏడేళ్ల తర్వాత పదవులు

రాష్ట్రానికి దాదాపు ఏడేళ్ల తర్వాత కేంద్రంలో మంత్రి పదవులు లభించాయి. 2014లో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. అప్పట్లో విజయనగరం నుంచి టీడీపీ ఎంపీగా గెలుపొందిన సీనియర్ నేత అశోకగజపతిరాజుకు కేంద్రంలో కీలకమైన పౌర విమానయాన్ శాఖ మంత్రి పదవి లభించింది. అప్పటి తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరికి కూడా కేంద్రంలో మంత్రి పదవి లభించింది. వారిద్దరితో పాటు బీజేపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న ముప్పవరపు వెంకయ్య నాయుడుకు అత్యంత ప్రాధాన్యత కలిగిన పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా కీలకమైన శాఖ మోదీ అప్పగించారు. ఆ తర్వాత రాష్ట్రానికి కేంద్ర మంత్రి వర్గంలో ప్రాధాన్యత లేకుండా పోయింది. 2019 ఎన్నికలకు ముందే కూటమిలో విభేదాలు తలెత్తడంతో టీడీపీ నుంచి కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు రాజీనామా చేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ వేర్వేరుగా పోటీ చేయడంతో రాష్ట్రంలో రెండు పార్టీలు తీవ్రంగా నష్టపోయాయి. ఆ ఎన్నికల్లో వైసీపీ తొలిసారిగా రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకుంది. ఆ పార్టీ నుంచి 22 మంది ఎంపీలు గెలుపొందినప్పటికీ కేంద్రంలోని బీజేపీ సొంత జలంతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో, రాష్ట్ర ఎంపీల మద్దతు బీజేపీకి అవసరం లేకపోయింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా బీజేపీ ప్రభుత్వంలో చేరేందుకు ఆసక్తి చూపలేదు. బయటనుంచి మద్దతు మాత్రం ప్రకటించారు. దీంతో గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రి వర్గంలో ప్రాధాన్యత లేకుండా పోయింది. సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా పోటీ చేయడం రాష్ట్రం నుంచి కూటమి 21 ఎంపీ స్థానాల్లో విజయం సాధించడంతో మరోసారి కేంద్రంలో టీడీపీ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలోనే మోదీ మంత్రివర్గంలో తెలుగు దేశానికి రెండు పదవులు లభించాయి. బీజేపీకి కూడా ఒక మంత్రి పదవి లభించింది.

అంచలంచెలుగా శ్రీనివాసవర్మ

శ్రీనివాసవర్మ భీమవరం వాసి. విద్యావేత్త. బీజేపీ వర్మగా అందరికీ సుపరిచితులు. ఆయన తాతగారు భూపతిరాజు బాపిరాజు స్వాతంత్ర్య సమరయోధుడు. ఎగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన శ్రీనివా సవర్మ చిన్ననాటి నుంచి సేవాభావం, నాయకత్వ లక్షణాలతో ముందడుగు వేశారు. 1990లో బీజేపీలో నిరంతరం శ్రమించారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నరసాపురం పార్లమెంటు కన్వీనర్, జిల్లా అధ్యక్షుడిగా, జోనల్ ఇన్చార్జిగా వ్యవహరించారు. 2020లో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితు లయ్యారు. భీమవరం ప్రాంతంలో పలు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. బైపాస్ రోడ్డులో రైల్వే గేటు సమస్యలను అప్పటి కేంద్ర మంత్రి ఎం. వెంకయ్యనాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, మున్సిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు నాయకత్వంలో పాలకమండలి సమష్టి కృషితో ఆ సమస్యను పరిష్కరించారు. భీమవరం పురపాలక మండలిలో 2014 నుంచి 2019 వరకు బీజేపీ పక్ష నాయకుడిగా వ్యవహరించారు. కేంద్ర నాయకులతో సన్నిహితంగా ఉంటూ పట్టణానికి వివిధ పథకాల ద్వారా నిధులు సాధించేలా కృషి చేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా అధిష్ఠానం ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ వచ్చారు. అందుకే బీజేపీ వర్మగా అందరికీ సుపరిచితులయ్యారు. పార్టీలో వివిధ పదవుల్లో పనిచేసిన ఆయన కేంద్ర కమిటీ నాయకుల నుంచి సామాన్య కార్యకర్తల వరకు అందరినీ ఆప్యాయంగా

టిఎన్. భూషణ్

రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖ మంత్రి

పెమ్మసాని చంద్రశేఖర్ గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ల మంత్రి

'త్రయం'

పలకరిస్తారు. సమస్యల్లో ఉన్న వారికి ఆర్థిక సాయం భరోసా కల్పించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రముఖులకు ఆతిథ్యం ఇవ్వడంలో వర్మ ముందుండేవారు. భీమవరం రుచులు చూడాల్సిందేనంటూ పట్టుబట్టేవారు.

ఎన్నికలకు ముందు తెదేపా, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన తర్వాత నరసాపురం ఎంపీ స్థానం కీలకంగా మారింది. కూటమి నుంచి ఏ పార్టీ ఇక్కడ బరిలోకి దిగుతుందో అనే ఉత్కంఠ కొనసాగింది. ఈ క్రమంలో అనూహ్యంగా బీజేపీ తన అభ్యర్థిగా శ్రీనివాసవర్మ పేరును తెరపైకి వచ్చింది. ఆయన నామినేషన్ పత్రం దాఖలు చేసిన నాటి నుంచి అన్ని నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను సమన్వయం చేసుకుంటూ ప్రచారంలో దూసుకెళ్లి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల ప్రచారానికి రాజమహేంద్రవరం వచ్చిన ప్రధాని మోదీ, 'నీ పరిస్థితి ఏంటీ..' అని వర్మను అడగగా, 'గెలుస్తాను సార్..' అని సమాధానం చెప్పారు.'గెలిచిరా.. నీకు ఏం చేయాలో అది చేస్తా..' అని మోదీ హామీ ఇచ్చారు. హామీని మోదీ వెంటనే నెరవేర్చి కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కేంద్ర సహాయ మంత్రిగా భూపతిరాజు శ్రీనివాస వర్మ నియమితులైన సందర్భంగా ఢిల్లీలో జిల్లా పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. భీమవరంలోని బీజేపీ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన సతీమణి వేంకటేశ్వరిదేవి చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఆమెకు గౌరవ సత్కారం చేసి వేడుకలను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా భాజపా నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

అతిపిన్నవయస్కుడు రామ్మోహన్‌నాయుడు

తండ్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కింజరాపు ఎర్రన్నాయుడు రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో రామ్మోహన్‌నాయుడు అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడుగా మూడుసార్లు విజయం సాధించారు. నరేంద్రమోదీ మూడవ ప్రభుత్వంలో మంత్రిగా ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. తాజా మంత్రి వర్గంలో ఆయనే అతి పిన్న వయస్కుడు. 2013లో జిల్లా అంతటా సైకిల్ యాత్ర చేపట్టి టీడీపీ కార్యకర్తలు, నాయకుల్లో కొత్త ఉత్తేజం తెచ్చారు. 2014లో శ్రీకాకుళం లోక్‌సభ స్థానానికి తొలి దఫా పోటీచేసి అనూహ్య మెజార్టీతో గెలుపొందారు. అలాగే పార్లమెంట్‌లో శ్రీకాకుళం జిల్లా ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ.. తెలుగురాష్ట్రాల సమస్యలను కూడా పార్లమెంట్‌లో చర్చిస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. 2019లో శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు చోట్ల టీడీపీ అభ్యర్థులు ఓటమిచెందినా కొద్దిపాటి మెజార్టీతో రామ్మోహన్ నాయుడు గెలుపును అందుకున్నారు. 2024 ఎన్నికల్లో జిల్లాలో గతంలో ఎవరికీ లభించనంతగా మెజార్టీతో ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నప్పుడల్లా కేంద్రప్రభుత్వంలో ఉత్తరాంధ్రకు అత్యంత ప్రాధాన్యం లభిస్తూనే ఉంది. గతంలో ఎర్రన్నాయుడికి మంత్రి పదవి లభించింది. ఆ తర్వాత 2014లో విజయనగరం నుంచి అశోక్ గజపతిరాజు కేంద్రమంత్రి అయ్యారు. ఇప్పుడు రామ్మోహన్‌నాయుడికి అవకాశం ఇచ్చారు.

డాక్టర్ నుంచి కేంద్ర మంత్రిగా..

తెనాలి తాలూకా బుర్రిపాలెం నివాసి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఎంపీగా తొలిదఫాలోనే గెలిచి కేంద్రమంత్రి పదవిని అందుకున్నారు. ఆయన వైద్యుడిగా అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగారు. తెదేపా ఎన్నారై విభాగంలో పనిచేశారు. జన్మభూమిపై మమకారంతో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రానికి వచ్చారు. తెదేపా తరపున గుంటూరు నుంచి మొదటిసారి పోటీచేసి గెలిచారు. లోక్‌సభలో అత్యంత సంపన్నుడైన ఎంపీ (రూ.5,700 కోట్లు) ఈయనే కావడం విశేషం. మోదీ కేబినెట్లో అనూహ్యంగా సహాయ మంత్రిగా చోటు సంపాదించారు.

1996-98 నడుమ కేంద్రంలో దేవెగౌడ, ఐకే గుజ్రాల్ కేబినెట్‌లో నాటి తెదేపా బాపట్ల ఎంపీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మంత్రిగా పనిచేశారు. మళ్లీ 28 ఏళ్ల తర్వాత తెదేపా ఎంపీగా పెమ్మసానికి మంత్రి పదవి దక్కింది. ఆయన రాజధాని ప్రాంతం నుంచి ఎంపీగా గెలుపొందడం కూడా ఈ పదవి రావడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న చంద్రబాబు.. రాజధాని అమరావతి పునరుజ్జీవంపై దృష్టి సారించారు. మోదీ కేబినెట్లో రాజధాని ప్రాంత ఎంపీ ఉంటే ఢిల్లీ నుంచి సాయం పొందడం సులువవుతుందని భావించారు. పెమ్మసానికి మంత్రి పదవి దక్కడంపై రాజధాని రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. పెమ్మసాని తల్లిదండ్రులు సువర్చల, సాంబశివరావు. సాంబశివరావు వ్యాపార రీత్యా నరసరావుపేటలో స్థిరపడ్డారు. తెదేపా ఆవిర్భావం నుంచి క్రియాశీలంగా పనిచేశారు. చంద్రశేఖర్ ఎంసెట్లో 27వ ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. అమెరికా పెన్సిల్వేనియాలో పీజీ పూర్తి చేశారు. జాన్స్ హాప్కిన్స్ వర్సిటీ, సినాయ్ హాస్పిటల్లో డాక్టర్గా పనిచేశారు. అమెరికాలో లైసెన్సింగ్ ఎగ్జామ్స్‌కు హాజరయ్యే విద్యార్థుల కోసం 'యూ వరల్డ్' పేరుతో ఆన్లైన్ శిక్షణ సంస్థను స్థాపించారు. తొలి నుంచి తెదేపాతో అనుబంధం ఉన్న చంద్రశేఖర్ ఎన్నారై విభాగం తరపున క్రియాశీలంగా వ్యవహరించారు. ఆయన భార్య డాక్టర్ శ్రీరత్న, వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

రాష్ట్రానికి పదేళ్ల తర్వాత కేంద్ర మంత్రి పదవులు లభించాయి. 2014లో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. అప్పట్లో విజయనగరం నుంచి టీడీపీ ఎంపీగా గెలుపొందిన సీనియర్ నేత అశోకగజపతిరాజుకు కేంద్రంలో కీలకమైన పౌర విమానాల శాఖ మంత్రి పదవి లభించింది. అప్పటి తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరికి కూడా కేంద్రంలో మంత్రి పదవి లభించింది. వారిద్దరితో పాటు బీజేపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న ముప్పవరపు వెంకయ్య నాయుడుకు అత్యంత ప్రాధాన్యత కలిగిన పట్టాణాభివృద్ధిశాఖను మంత్రిగా కీలకమైన శాఖ మోదీ అప్పగించారు. ఆ తర్వాత రాష్ట్రానికి కేంద్ర మంత్రి వర్గంలో ప్రాధాన్యత లేకుండా పోయింది.

‘భారతీయులు స్వాతంత్ర్య సంపాదనకై శివాజీ ఆదర్శాన్ని స్వీకరించాలి.’ విజయరత్న మజుందార్‌తో 1937లో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అన్నమాట. ఈ వాక్యంలో భారతీయ స్వాతంత్ర్య సంగ్రామం వెనుక ప్రేరణలోని ఒక మహత్తర సత్యం దాగి ఉన్నది. శివాజీ కార్యపద్ధతి నుండి 1857 స్వాతంత్ర్య సంగ్రామ సూత్రధారులు మార్గదర్శనాన్ని పొందారు. వాసుదేవ బలవంత్ ఫడ్కే ఇతర విప్లవవాదులు శివాజీ ఆదర్శాన్ని తమ ముందుంచుకున్నారు. ‘అభినవ భారత్’ అనే విప్లవసంస్థలో సభ్యత్వ ప్రతిజ్ఞ శివాజీ చిత్రం ఎదుట చేసేవారు. లోకమాన్య తిలక్ ప్రజాసామాన్యంలో స్వాతంత్ర్య పిపాసను రగుల్కొల్పడానికై శివాజీ ఉత్సవాలను బహిరంగ సభలుగా జరిగే సంప్రదాయాన్ని ప్రారంభించారు. మహాకవి రవీంద్రనాథ్ టాగూర్, మహర్షి అరవిందులు, వీర సావర్కార్ ప్రభృతులు శివాజీ జీవనాన్ని భక్తి భావంతో స్మరించారు.

జూన్ 19 హిందూ సామ్రాజ్య దినోత్సవం

వేయేళ్ల పరదాస్యంలో అవమానాలతో, నిరాశతో నిండిన జీవితం నుండి భారత ప్రజలకు విముక్తి ప్రసాదించిన మహా పురుషుడు శివాజీ మహారాజు. మొగల్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి స్వతంత్ర హిందూ రాజ్యాన్ని స్థాపించిన పరాక్రమశాలి. ఆయన ఇటీవలి కాలపు వ్యక్తి. ఆయన స్మృతులు ప్రజాజీవనంలో చెరగకుండా నిలిచి ఉన్నాయి. శివాజీ కార్యం దివ్యం, విలక్షణం, అసామాన్యం. ఆయన సాహసం, పరాక్రమం, రాజనీతి చతురత, రణకౌశల్యం, తీక్షణమైన బుద్ధి, సంఘటనా సామర్థ్యం లోకోత్తరమైనవి. తన 50 ఏండ్ల జీవితంలోనే చరిత గతిని మార్చాడు. హిందువులలో ఆత్మవిశ్వాసాన్ని పూరించాడు. శివాజీ జీవితాన్ని గురించిన చారిత్రక ప్రమాణాలు, సాహిత్యం విస్తారంగా ఉన్నాయి. శివాజీ లేడని ఎవరూ అనలేరు కనుకనే స్వరాజ్య సమరంలో దేశభక్తులంతా ఆయన ఆదర్శాన్ని ప్రేరణగా స్వీకరించారు.

శివాజీ జీవితంలోని తేజస్విత రహస్యం ఏమిటి? శివాజీకి రాజ్యాభిషేకం జరిగింది. ఇదే ఆయన గొప్పతనానికి కారణమా? శివాజీ కేవలం ఒకరాజు కాదు, యుగపురుషుడు. శివాజీ జన్మించిన నాటికి హిందూ సమాజం అధోగతిలో ఉంది. మొగలుల నిరంకుశ పాలన సాగుతోంది. దక్షిణాన ఆదిల్‌షాహీ, నిజామ్ షాహీ, బీదర్ షాహీ, కుతుబ్‌షాహీలు ఏలుతున్నారు. హిందూ రాజులు సామంతులు, యోధులు యవన రాజ్యలక్ష్మికి ఊడిగం చేస్తున్నారు. అత్యాచారాలు, పాశవికత హిందూ సమాజాన్ని క్రుంగదీసివేశాయి. దాస్యంవల్ల, నిరాశ వల్ల ఆత్మగౌరవం అడుగంటిపోయింది. యుద్ధంలో హిందువులు గెలవడం

యుగపురుషుడు

అసంభవమనే భావన సర్వత్రా వ్యాపించింది, ‘ఇదంతా మన ఖర్మ’, యవనులు, మ్లేచ్ఛులు రాజ్యమేలుతారని పురాణాలలో ఉన్నదని ప్రజలు చెప్పుకోసాగారు. ‘ఢిల్లీశ్వరో వా జగదీశ్వరో వా’ అంటూ పండితులు షాజహాన్‌ను విష్ణువు అవతారంగా పరిగణించే స్థితికి దిగజారిపోయారు.

ఘోరమైన ఈ భావదాస్యపు కాలఖండంలో జన్మించిన శివాజీ స్వరాజ్య స్థాపన మంత్రాన్ని ఉచ్చరించాడు. పరాక్రమం ద్వారా, నిర్భయమైన తేజస్విత ద్వారా సహచరులను సమీకరించుకున్నాడు. మెరుపువలె శత్రువుపై దాడి చేసే కళను నేర్చుకున్నాడు, నేర్పాడు. సైన్య సంచలనంలో, వ్యూహ నిర్మాణంలో తన విలక్షణమైన ప్రతిభ ద్వారా కొద్దిమంది శిక్షితులైన సహచరులతో విశాలమైన మొగల్ సేనావాహినులపై దెబ్బ తీశాడు. కొద్ది సమయంలోనే ‘హరహర మహాదేవ’ జయనాదాలు మిన్నుముట్టాయి. హిందూ పద పాదషాహీ కలలు నిజమైనాయి. శివాజీ రాజ్యాభిషిక్తుడయి ఆత్మవిశ్వాసం అనే కలశాన్ని జాతీయ గౌరవమనే ఆలయంపై ప్రతిష్ఠించాడు. ఉత్తమ పరిపాలనా వ్యవస్థను నిర్మించాడు. మొగల్, పఠాన్, ఆంగ్లేయ, ఫ్రెంచి, డచ్, పోర్చుగీసుల దురంతాల కలియుగాన్ని వెనక్కి తిప్పి కృతయుగాన్ని ఆరంభించాడు. ఆయనది యుగపరివర్తన కార్యం. ఆయన రాజ్యాభిషేకం ఈ కార్యంలో ఒక ప్రముఖ అంశం మాత్రమే. 500 ఏండ్లుగా తిష్ట వేసుకున్న ఇస్లాం రాజ్యశక్తి హిందూ మనస్సును ఎంతగానో ప్రభావితం చేసింది. దాస్యంతో వచ్చిన కుసంస్కారాలను క్షాళితం చేయడానికి హిందువులలో తమ సామ్రాజ్యం యెడల విశ్వాసం జనించడం అవసరం. కనుకనే ఆయన హిందూ రాజ్య సింహాసనం రూపంలో ఒక శ్రద్ధా కేంద్రాన్ని స్థాపించాడు. ఈ మహోద్దేశంతోనే శివాజీ రాజ్యాభిషేకం జరిపించి ఛత్రపతి బిరుదు స్వీకరించాడు. ‘ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ జై’ అని జయ జయ నినాదాలు చేయడంతో హిందువులలో తాము కూడా స్వతంత్రం, సార్వభౌమత్వంతో కూడిన రాజ్యాన్ని స్థాపించగలమనే విశ్వాసం జనించింది. ఈ కార్యమంతటిలోను వ్యక్తిగత కీర్తి ప్రతిష్ఠల ఛాయ సైతం లేదని ధ్యేయనిష్ఠతో కూడిన ఆయన జీవనం చెపుతోంది.

ఛత్రపతి శివాజీ

మాధవరావ్ మూలే

(పూర్వ సహ సర్‌కార్యవాహ, ఆర్‌ఎస్‌ఎస్)

హైందవీ స్వరాజ్యం అనే ఆయన కార్యం భారత వర్షం అంతటి కోసమే జరిగింది. ఆయన పోరాటం ముమ్మాటికి ఒక జాతీయ పోరాటం. ఆయన సాధించింది ఒక జాతీయ విప్లవం. కనుక శివాజీ కేవలమొక సమ్రాట్టు కాదు; ఆయన ముమ్మూర్తులా రాష్ట్ర పురుషుడు.

హిందూ పద పాదషాహీని స్థాపించిన కొద్ది కాలంలోనే అంతిమ క్షణాలు సమీపించేసరికి శివాజీ సహచరులతో ఇలా అన్నాడు : 'భరతఖండం యావత్తూ జయించండి. ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించండి. గంగానదిని విముక్తి చేయండి. అబక్ నది వరకు గల భూభాగాన్ని పాలించండి. ఈ పని మిగిలిపోయింది. నేను లేనందుకు విచారించకండి, వివేకంతో విచారాన్ని తొలగించుకోండి.' ఈ వాక్యాలను బట్టి భరతఖండ భవ్య ప్రతిమ ఆయనకు ఆరాధ్యదైవంగా వెలుగొందుతూ ఉందని స్పష్టమవుతోంది. హిందూ రాష్ట్ర పునః ప్రతిష్ఠ ఆయన లక్ష్యం కనుకనే ఆయన, ఆయన వారసులు ప్రయాగ, కాశీ, హరిద్వారం, కురుక్షేత్రం, పుష్కరం, గడముక్తేశ్వర్ వంటి తీర్థ స్థలాలను ముస్లిం ఆధిపత్యం నుండి విముక్తం చేశారు. తద్వారా ధర్మపునరుద్ధరణ జరిగింది. శివాజీ మిర్జా రాజా జయసింగ్‌కు రాసిన లేఖ ఆయన ఈ దృక్పథాన్ని నిరూపిస్తోంది. క్రీ.శ. 1645లో ఆయన తన ఉద్యోగి దాదాజీ నరసీ ప్రభుకు రాసిన ఉత్తరంలో 'రోహిరేశ్వర్ మీ లోయకు కులదైవం, ఆయన సమీపాన ఉన్న కొండమీద వెలసి ఉన్నాడు. ఆయన కృపవల్ల విజయం లభించింది. భవిష్యత్తులో కూడా ఆయన హైందవి స్వరాజ్య స్థాపన లక్ష్యాన్ని సాధింపజేయగలడు. ఈ రాజ్యస్థాపన జరిగి తీరుతుంది. అది పరమేశ్వరుని సంకల్పం' అని అన్నాడు.

ఈ ఆకాంక్షతోనే ఆయన బుందేల్‌ఖండ్‌లోని చంపత్‌రాయ్‌కి, ఛత్రసాల్‌కు ప్రోత్సాహం ఇచ్చాడు. పంజాబులో కూడా హిందూ ధ్వజాన్ని స్థాపింపజేయడం, రాజస్థాన్‌లోని రాజపుత్రులు సంఘటితం కావడం, దక్షిణాదిన విజయనగరాది రాజులు తిరిగి విజృంభించడం ఇట్టి ఉద్దేశాలతో శివాజీ ఆగ్రా వెళ్లాడు. శివాజీ హిందుత్వాన్ని, శృతి, స్మృతి పురాణాలను రక్షించాడని భూషణకవి అన్నాడు.

శివాజీ అష్టప్రధానుల భారతీయ పద్ధతిని పరిపాలనలో ప్రవేశపెట్టాడు. ఆయన రాయించిన రాజ్య భాషా కోశం ఆయన భాషా శుద్ధి ప్రయత్నానికి సూచకం. సైన్య వ్యవస్థలోను, నౌకాబల నిర్మాణంలోను ఆయన విదేశీయులను అనుసరించలేదు; భారతీయ ప్రతిభా, విశ్వాసాలు ఆధారంగా క్రొత్త క్రొత్త నిర్మాణాలు చేశాడు.

బానిసత్వ కాలంలో సమాజంలో ప్రవేశించిన సముద్ర యాత్రా నిషేధం వంటి దురాచారాలను శివాజీ తొలగించాడు. బాజాజీ నింబాల్కర్, నేతాజీ పాల్కర్‌లను శుద్ధి చేసి హిందూధర్మంలోకి ఆహ్వానించాడు. అంతేకాదు, వారితో వివాహ సంబంధాలను ఏర్పరచుకొని సమాజంలో వారికి గౌరవాన్ని సమాజం నుండి దూరమై ముస్లింలుగా మారినవారు తిరిగి తమ సమాజంలో ప్రవేశించడానికి మార్గం చూపాడు.

లక్ష్యం ఎంత ఉదాత్తంగా ఉంటే కార్య సాఫల్యానికి వ్యక్తి చేసే ప్రయత్నాలలో అంతటి పవిత్రత, దృఢత్వం, నిష్ఠ కానవస్తాయి. కనుకనే శివాజీ రాజ్యపాలనలో కఠోరమైన అనుశాసనం అమలు జరిగేది. శివాజీ తాను నిజమైన కర్మయోగిగా జీవించాడు; అనుచరులను కూడా అనుశాసనంలో ఉంచాడు. ఒకసారి ఆయన నేతాజీ పాల్కర్ అనే సేనాపతిని "నిర్ణీత సమయానికి ఎందుకు కాలే"దని నిగ్గదీసి అడిగాడు. ప్రతాప్‌రావ్ గుజార్‌ను ఆయన "ఎవరిని అడిగి నీవు శత్రువుతో సంధి ప్రతిపాదన చేశావు. అనధికారంగా ఎందుకు వ్యవహరించావు?" అని సూటిగా అడిగాడు. తన పుత్రుడు శత్రువుతో కలసినప్పుడు ఆయన అతనిని ఖైదు చేశాడు. పుత్ర వ్యామోహంలో మునిగిపోలేదు. అఫ్జల్‌ఖాన్ వధ తర్వాత అతని కొడుకు ఫాజల్‌ఖాన్ పారిపోతూ ఉండగా బండాజీ ఖోపడే అతనిని పట్టుకున్నాడు. కాని ఖండాజీ అతనిని శివాజీకి అప్పగించడానికి బదులు లంచం తిని వదలిపెట్టాడు. శివాజీ ఖండూజీకి ఉరిశిక్ష విధించాడు.

ఆయన స్వీయ జీవనంలో పూర్తి సంయమనం, నిష్కళంకమైన శీలం కానవస్తాయి. కల్యాణ్ సుబేదార్ కోడలిని బందీగా తెచ్చి తనకు బహుమతి ఇచ్చినప్పుడు శివాజీ ఆమెను చూచి 'ఎంతటి దివ్య సౌందర్యం ఈమెది. మా తల్లి గారికి ఇంతటి అందం ఉంటే, మాకు కూడా ఇట్టి రూపం వచ్చేది' అని ఆమెను ఆబాజీ సోన్‌దేవ్‌కు అప్పగించి 'ఇట్టి పొరపాటు మళ్లీ జరిగితే కఠోరమైన శిక్ష తప్పదని' చెప్పి ఆ ముస్లిం వనితకు వస్త్రాలంకారాదులు బహుమతులిచ్చి సాదరంగా పంపించాడు.

ఇట్టి అతులిత గుణసంపద కలిగిన శివాజీ దైనందిన జీవితం వివేక, వైరాగ్యాలతో తొణికిసలాడేది. అనుక్షణం యుద్ధంలో గడిపినప్పటికీ ఆయన అంతఃకరణ సదా ఈశ్వరచింతనలో లీనమై ఉండేది. కనుకనే ఆయన ఇన్ని పనుల మధ్య కూడా సంత్ శిరోమణి రామదాసు, తుకారామ్, మోర్యా గోస్వామి వంటి సాధుసంత్‌ల చరణాల వద్ద కూర్చొనడానికి వ్యవధి కల్పించుకునేవాడు. దేశం, ధర్మం కోసం సర్వస్వాన్నీ బలిదానం చేయడంలో లభించే అలౌకిక ఆనందంలోని అనుభవాన్ని ఆయన జాతి అంతటికీ కలిగించాడు. కనుకనే "జయ జయ రఘువీర్ సమర్థ' అని పాడుకుంటూ వచ్చిన రామదాస స్వామికి జోలెలో తన రాజ్యమంతటినీ అర్పణ చేసి, శివాజీ సన్యాసం ఇవ్వమని ఆయనను అర్థించాడు. ఆ తర్వాత ధర్మ సంస్థాపన కార్యానికి ఒక ప్రతినిధిగా మాత్రమే ఆయన సేవాభావంతో రాజ్య భారాన్ని వహించాడు.

నాయకగణం ఇవాళ స్వార్థంతో, అధికారం కోసం పోటీలు పడుతున్న తరుణంలో శివాజీ త్యాగమయ జీవనం నిత్యం స్మరణీయమే. నేటికీ కొందరిలో పరానుకరణ ఉంది. ఆత్మవిశ్వాస రహితమైన జీవనంలోనే సార్థక్యం ఉన్నదని భావించేవారూ తక్కువ కాదు. ఇట్టి స్థితిలో శివాజీ ఆదర్శ సాక్షాత్కారం బలీయమైన జాతిగా రూపొందించగలుగుతుంది. నిజమైన జాతీయత, స్వధర్మాభిమానం, సహిష్ణుత, శ్రేష్టమైన రాజకీయ వ్యవస్థలతో పాటుగా పరిపాలనా విధానం, రక్షణ వ్యవస్థ సైన్య సంచలనం విదేశాలతో సంబంధాలు, వ్యాపార దక్షతతో సంపదలతో కూడిన ఆర్థిక వ్యవస్థ, వివిధ దేశాలతో వాస్తవిక దృష్టితో శత్రుమిత్ర విచారంతో వ్యవహరించడం – ఇవన్నీ నేటి పాలకులకు శివాజీ ఆదర్శం నుండి లభిస్తాయి. నిష్కళంకం, కర్మశీలం అయిన యశస్సుతో తేజస్సుతో నిండిన శివాజీ జీవనం నేటి విపరీత పరిస్థితుల నుండి మార్గాన్ని కనుగొనడానికి ధ్రువతారగా నిలుస్తుంది. ఈ ఆదర్శాన్ని స్వీకరించినప్పుడే మనం మన జాతిని సమృద్ధం, ఆధునికం, ప్రగతి శీల బలశాలి అయిన జాతిగా నిర్మించగలుగుతాం.

కనుకనే ప్రసిద్ధ చరిత్రకారుడు యదునాథ్ సర్కార్ ఇలా వ్యాఖ్యానించాడు: "శివాజీ రాజకీయ లక్ష్యం అత్యంత శ్రేష్ఠమైనది. నేడు సైతం మనం దానిని యథాతథంగా స్వీకరించవచ్చు. ప్రజలకు సుఖశాంతులు ఇవ్వడం ఆయన ఉద్దేశం. విశాలమైన సహిష్ణుతా భావంలో ఆయనకు విశ్వాసం ఉండేది. ఆయన రాజ్యంలో అన్ని కులాలవారికీ, అన్ని మతాలవారికీ, అన్ని ఉపాసనాపద్ధతులవారికి మార్గం తెరిచి ఉండేది. ఆయన రాజ్యవ్యవస్థ, జన కల్యాణకారి. కార్యక్షేమం దోష రహితమైనది.

(జాగృతి, 15.06. 1970)

సినిమా

మనమే ఏ అనుభూతి పొందలేం!

అరుణ

ఎంత గొప్ప నిర్మాత అయినా, తీసే ప్రతి సినిమా మొదటిదనే భావనతో నిర్మించాలి. ఎంత అనుభవం ఉన్న దర్శకుడైనా అనుకున్న కథను సరైన పంథాలో నడుపుతున్నానా లేదా అని క్రాస్ చెక్ చేసుకోవాలి. అలా కాకపోతే... ఆ దర్శక నిర్మాతలను నమ్మిన కథానాయకుడి భవిష్యత్తు అగమ్యగోచరం అయిపోతుంది. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత వచ్చిన శర్వానంద్‌కు తాజా చిత్రం 'మనమే' అలాంటి అనుభవాన్నే అందించింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్ నిజంగానే ఫ్యాక్టరీ ప్రొడక్ట్ లానే సినిమాలను వరుసగా నిర్మిస్తున్నారు. కానీ ఆ ప్రొడక్ట్‌లో సోల్ మిస్ అవుతోంది. దానిని ఆయన గుర్తించడం లేదు. అనుభవం ఉన్న దర్శకుడిని ఎంపిక చేసుకుని, పేరున్న నటీ నటులతో సినిమా తీస్తున్నాం కదా! ఆడేస్తుం దిలే అనే భావనతో ఉన్నారేమో అనిపి స్తోంది. కానీ పరిస్థితి ఇలానే కొనసాగితే... తక్కువ సమయంలో వంద చిత్రాల మైలు రాయిని చేరుకోవాలనుకుంటున్న ఆయన లక్ష్యం నెరవేరడం కష్టం.

ఇక 'మనమే' కథ విషయానికి వస్తే... దాదాపు పద్నాలుగేళ్ల క్రితం హాలీవుడ్ లో 'లైఫ్ యాజ్ వుయ్ నో ఇట్' అనే సినిమా వచ్చింది. దానిలోని ప్రధానాం శాన్ని తీసుకుని మన వాతావరణానికి అనుగుణంగా దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య కథను రాసుకున్నాడు. తల్లిదండ్రులకు దూరంగా లండన్‌లో ఉండే విక్రమ్ (శర్వానంద్) ప్లే బోయ్. లండన్‌లోనే ఉండే అతని ప్రాణస్నేహితుడు అనురాగ్ (త్రిగుణ్) శ్వేతను ప్రేమ వివాహం చేసుకుంటాడు. శ్వేత స్నేహితురాలి ఎంగేజ్‌మెంట్ నిమిత్తం ఇండియా వచ్చిన అనురాగ్ దంపతులు ప్రమాదంలో చనిపోతారు. దాంతో వారి రెండేళ్ల కొడుకు ఖుషీ (విక్రమ్ ఆదిత్య) అనాథ అవుతాడు. లండన్ చట్టాల ప్రకారం ఈ బాబును అనాథాశ్రమంలో చేర్పించాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లాడిని అనాథ శరణాలయానికి పంపడం శ్వేత స్నేహితురాలు సుభద్ర (కృతిశెట్టి)కు ఇష్టం ఉండదు. తాను ఉండేది లండన్‌లోనే కాబట్టి ఖుషీ బాధ్యతను తీసుకోవాలను కుంటుంది. అప్పటికే సుభద్రకు కార్తీక్ (శివ కందుకూరి)తో నిశ్చితార్థం అవుతుంది. ఇదే సమయంలో విక్రమ్‌కు ఏమాత్రం ఇష్టం లేకపోయినా... సుభద్రతో కలిసి ఖుషీని నాలుగు నెలల పాటు చూసుకోవాలని అతని తండ్రి ఒత్తిడి చేసి ఒప్పిస్తాడు. ప్లేబోయ్‌గా తిరిగే విక్రమ్, పద్ధతి కల అమ్మాయి సుభద్ర... ఖుషీని ఎలా చూసుకు న్నారు? తనతో నిశ్చితార్థం అయిన సుభద్రను విక్రమ్, ఖుషీతో చూసిన కార్తీక్ మదిలో ఎలాంటి సందేహాలు ఉత్పన్నమయ్యాయి? ఖుషీ కారణంగా విక్రమ్ జీవితంలో ఎలాంటి మార్పు వచ్చింది? అనేదే 'మనమే' కథ.

హాలీవుడ్‌లో ఈ సినిమా చక్కని విజయాన్నే సాధించింది. బహుశా ఆ ధైర్యంతోనే దీనిని మన నేటివిటీకి అనుకూలంగా మార్చుకుని తీస్తే విజయం సాధిస్తుందనే నమ్మకం దర్శక నిర్మాతలకు కలిగి ఉంటుంది. అందుకోసం ఏ విధంగానూ రాజీ పడకుండా టీజీ విశ్వప్రసాద్ భారీగానే తీశారు. చిన్న చిన్న పాత్రలకూ సైతం గుర్తింపు ఉన్న నటీనటులను తీసుకున్నారు. అయితే... కాస్తంత క్లిష్టమైన ఈ కథను కన్విన్సింగ్‌గా ప్రేక్షకుల ముందు ఆవిష్కరించడంలో దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య విఫలమయ్యాడు. సినిమా ప్రథమార్థం ఫర్వాలేదనిపించినా... ద్వితీయార్థం కంగాళీగా మారిపోయింది.

చాలా పాత్రలను బలవంతంగా కథలో ఇరికించిన భావన కలుగు తుంది. ఖుషీని తీసుకుని విక్రమ్, సుభద్ర, కార్తీక్ వేరే దేశానికి ట్రిప్ వెళ్లడం దగ్గర నుండి కథ గాడి తప్పింది. గైడ్‌గా పరిచయమై వారిని బురిడీ కొట్టించే సీరత్ కపూర్ పాత్ర, ఖుషీ కోరిక తీర్చడం కోసం తన భార్య చిరకాల కోరికను పక్కన పెట్టేసే విజయ్ కుమార్ పాత్ర చాలా ఆర్టిఫిషియల్ గా ఉన్నాయి. ఇక హీరో, హీరోయిన్ల మధ్య సినిమా ప్రారంభం నుండి దాదాపు ముగింపు వరకూ ఎలాంటి బాండింగ్ ఏర్పడకపోవడం కూడా మైనస్సే. శర్వానంద్‌కు ఉన్న ఇమేజ్ వేరు. కానీ అందుకు భిన్నమైన పాత్రను అతను ఇందులో పోషించాడు. ఆ మధ్య అతను అవుట్ అండ్ అవుట్ మాస్ మూవీ 'రణరంగం' చేస్తేనే జనం ఆదరించలేదు. దానిని పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంలో శర్వానంద్ తప్పు కూడా ఉంది. చిత్రం ఏమిటంటే... నాలుగు పదుల శర్వానంద్‌కు ఛార్మింగ్ స్టార్ అనే బిరుదును నిర్మాత ఇచ్చారు. కెరీర్ ప్రారంభంలో హ్యాట్రిక్ సాధించిన కృతీశెట్టి ఇప్పుడు వరుసగా ఐదో పరాజయాన్ని మూటగట్టుకుంది. నిజానికి నటనకు స్కోప్ ఉన్న పాత్రే కృతిశెట్టికి లభించింది. కానీ దానిని సరిగా తెరమీద దర్శకుడు ప్రెజెంట్ చేయకపోవడంతో ఆమెకు గుర్తింపు రాకుండా పోయింది. రాహుల్ రవీంద్రన్ పోషించిన ప్రతినాయకుడి పాత్ర కూడా తేలిపోయింది. తులసి, సచిన్ ఖేడ్‌కర్ హీరో తల్లిదండ్రులుగా నటిస్తే, ఖుషీ అమ్మమ్మ తాతయ్య పాత్రలను సీత, ముఖేష్ రిషి చేశారు. హీరోయిన్ తండ్రిగా దేవీప్రసాద్ నటించాడు. ఇతర ప్రధాన పాత్రలను మాస్టర్ విక్రమ్ ఆదిత్య, త్రిగుణ్, రాహుల్ రామకృష్ణ, 'వెన్నెల' కిశోర్, శివ కందుకూరి, విజయ్ కుమార్, సుదర్శన్, ఆయేషా ఖాన్, సీరత్ కపూర్ తదితరులు చేశారు.

ఈ చిత్రానికి విష్ణుశర్మ, జ్ఞానశేఖర్ సమకూర్చిన సినిమాటోగ్రఫీ బాగుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ నేపథ్య సంగీతం చక్కగా ఉంది. చాలా సందర్భాలలో నేపథ్య గీతాల ద్వారానే సీన్ మూడ్‌ను ఎలివేట్ చేయడానికి హేషమ్ ప్రయత్నం చేశాడు. కానీ అది మరీ అతిగా అయిపోయింది. సినిమాలో నేపథ్య గీతాలు కూడా లెక్కపెడితే 15, 16 వరకూ తేలతాయి. కథ, కథనం, మాటలు ఆసక్తికరంగా లేకపోవడం, సన్నివేశాలను హృదయానికి హత్తుకునేలా తీయక పోవడం ఈ సినిమాకు సంబంధించిన మెయిన్ మైనస్. 'భలే మంచి రోజు' నుండి మొన్నటి 'హీరో' వరకూ నాలుగు సినిమాలు తీసిన అనుభవం దర్శకుడు శ్రీరామ్ ఆదిత్యకు ఉంది. కానీ శర్వానంద్‌ను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌కు వచ్చే ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించి, కూర్చో పెట్టడంతో శ్రీరామ్ ఆదిత్య ఫెయిల్ అయ్యాడు. ఎలాంటి అంచనాలు పెట్టుకోకుండా వెళితే కొంతమేరకు ఫర్వాలేదు. లేదంటే మూడు నాలుగు వారాల్లో ఎలానూ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అప్పటి వరకూ వేచి ఉంటే... డబ్బులు, సమయం ఆదాచేసిన వారు అవుతారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

భారత ఫుట్‌బాల్‌లో సునీల్ చెత్రీ శకానికి తెర!

భారత ఫుట్‌బాల్ చరిత్రలో ఓ అరుదైన, అసాధారణ ఆటగాడి శకం ముగిసింది. 19 సంవత్సరాల పాటు అంతర్జాతీయ స్థాయిలో భారత ఫుట్‌బాల్ పతాకాన్ని రెపరెపలాడిస్తూ, ఉనికిని కాపాడుతూ వచ్చిన మేరునగధీరుడు సునీల్ చెత్రీ.. తన వీడ్కోలు మ్యాచ్‌లో కన్నీరుమున్నీరయ్యాడు...

రంగం ఏదైనా, ఎంత గొప్పవారైనా నిష్క్రమణ అనేది అనివార్యం. గత 19 సంవత్సరాలుగా భారత ఫుట్‌బాల్‌కు అసాధారణ సేవలు అందిస్తూ వచ్చిన కెప్టెన్ కమ్ స్ట్రయికర్ సునీల్ చెత్రీ రిటైర్మెంట్ ప్రకటించాడు. తన చిట్టచివరి (151వ అంతర్జాతీయ) మ్యాచ్‌ను కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియం వేదికగా కువైట్‌తో ఆడటం ద్వారా క్రీడాజీవితానికి స్వస్తి పలికాడు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ 0–0తో డ్రాగా ముగియడంతో సునీల్ రిటైర్మెంట్ పరిపూర్ణమయ్యింది.

విశ్వ క్రీడారంగంలో ఎన్నిరకాల ఆటలు ఉన్నా ఫుట్‌బాల్ తర్వాతే ఏ క్రీడైనా. 204 దేశాలకు చెందిన కోట్లాది మంది ఆడే ఈ జన సంమోహక క్రీడలో భారత్ ఇంకా శైశవ దశలోనే కొట్టిమిట్టాడుతోంది. పట్టుమని పన్నెండు దేశాలు గట్టిగా ఆడని క్రికెట్లో మనం ప్రపంచ నంబర్ వన్ ర్యాంకులో నిలిచినా... 200కు పైగా దేశాలు ఆడే ఫుట్‌బాల్‌లో మన ర్యాంకు 104 మాత్రమే. మనదేశంలో క్రికెట్ మర్రినీడలో ఎదుగూ బొదుగూలేని క్రీడల్లో ఒకటిగా ఉంటూ వస్తున్న ఫుట్‌బాల్ అభివృద్ధి కోసం భారత ఫుట్‌బాల్ సమాఖ్య పలురకాల చర్యలు తీసుకొంటూ నానా పాట్లు పడుతూవస్తోంది. ఎంత చేసినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నతీరుగా పరిస్థితి తయారయ్యింది. క్రికెటర్లకు ఉన్న ఆదరణ, ప్రోత్సాహం ఫుట్‌బాల్ క్రీడాకారులకు లేకపోడం కూడా ఎదుగూబొదుగూ లేకపోడానికి ఓ ప్రధానకారణంగా ఉంటూ వస్తోంది. దేశంలో గోవా, మహారాష్ట్ర, బెంగాల్, ఈశాన్య భారత రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన భారత ఫుట్‌బాల్ ఇంకా బుడిబుడి అడుగుల దశలోనే ఉంది. భారత్ ఫుట్ చరిత్రను ఓసారి తిరగేస్తే, వందకు పైగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లు సునీల్ చెత్రీకి ముందు ఇద్దరంటే ఇద్దరు మాత్రమే కనిపిస్తారు.



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

పుష్కరకాలానికి ఒక్కడు.....

జనాభా పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశం భారత్‌లో వందలాదిమంది క్రికెటర్లు పుట్టుకు వస్తున్నా... ఫుట్‌బాల్‌లో మాత్రం... దశాబ్దానికో అంతర్జాతీయ స్థాయి ఆటగాడిని మాత్రమే తయారు చేసే పరిస్థితి నెలకొని ఉంది.

కేరళకు చెందిన విజయన్, సిక్కిం నుంచి భారత్ ఫుట్‌బాల్‌లోకి దూసుకొచ్చిన బైచుంగ్ భూటియా దశాబ్దకాలం పాటు జాతీయ ఫుట్‌బాల్‌కు అసమాన సేవలు అందించి రిటైర్మెంట్ ప్రకటిస్తే... ఆ స్థానాన్ని గత 19 ఏళ్లుగా సునీల్ చెత్రీ భర్తీ చేస్తూ వచ్చాడు. కేవలం తన వ్యక్తిగత ప్రతిభతో భారత్‌కు ఎన్నో చిరస్మరణీయవిజయాలు, ట్రోఫీలు అందించాడు.

క్వెట్టా నుంచి కోల్ కతా వరకూ...

2005లో క్వెట్టా వేదికగా పాకిస్థాన్ తో జరిగిన పోటీ ద్వారా.. అంతర్జాతీయ ఫుట్ బాల్ అరంగేట్రం చేసిన సునీల్ చెత్రీ.. తన కెరియర్‌లో 151 మ్యాచ్‌లు ఆడి 94 గోల్స్ సాధించిన భారత తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. బైచుంగ్ భూటియా 104 మ్యాచ్‌ల్లో 42 గోల్స్ మాత్రమే సాధిస్తే.. సునీల్ చెత్రీ... ఆ రికార్డును అధిగమించాడు.

సునీల్ ఫుట్‌బాల్ ప్రస్థానంలో.. భారత్ ఐదుగురు రాష్ట్రపతులను, ఇద్దరు ప్రధానులను, ఎనిమిదిమంది క్రికెట్ కెప్టెన్లను, ఎనిమిదిమంది ఫుట్‌బాల్ శిక్షకులను చూసింది. అంతేకాదు భారత జనాభా 19.00 శాతానికి పెరిగిపోయింది. భారత ఫుట్‌బాల్ ర్యాంక్ 127 నుంచి 104కు మెరుగు పడింది.

విజయన్, బైచుంగ్‌ల వారసుడిగా....

గతంలో కేరళ స్ట్రయికర్ విజయన్, ఆ తర్వాత బైచుంగ్ భూటియా...ఈ ఇద్దరి వారసుడుగా సునీల్ చెత్రీ మాత్రమే అంతర్జాతీయస్థాయి ఫుట్ బాలర్లుగా గుర్తింపు సంపాదించుకొన్నాడు. భారత కెప్టెన్‌గా అసాధారణ సేవలు అందించిన భూటియా తాను ఆడిన 100 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 42 గోల్స్ మాత్రమే సాధించాడు. భూటియా రిటైర్మెంట్ తర్వాత భారత ఫుట్‌బాల్ జట్టు పగ్గాలను చేపట్టిన చెత్రీ చుట్టూనే భారత ఫుట్‌బాల్ పరిభ్రమిస్తూ వచ్చింది.

భారత్ వేదికగా ముగిసిన 2023 మూడుదేశాల అంతర్జాతీయ ఫుట్ బాల్ టోర్నీ ఫైనల్లో..కిర్గిజిస్థాన్‌పై ఓ గోల్ చేయటం ద్వారా... ప్రపంచ సాకర్ సూపర్ స్టార్లు క్రిస్టియానో రొనాల్డో, లయనల్ మెస్సీ లాంటి దిగ్గజాల జాబితాలో చోటు సంపాదించాడు. మియన్మార్, కిర్గిజిస్థాన్ జట్లు ప్రత్యర్థులుగా జరిగిన మూడుదేశాల అంతర్జాతీయ సాకర్ టోర్నీలో సునీల్ చెత్రీ నాయకత్వంలోని భారతజట్టుకు రెండుకు రెండు విజయాలు సాధించడం ద్వారా విజేతగా నిలిచింది.

ప్రపంచ మేటి సాకర్ స్టార్ల జాబితాలో...

అంతర్జాతీయ సాకర్‌లో తమ జట్ల తరపున అత్యధిక గోల్స్ సాధించిన ఆల్ టైమ్ గ్రేట్ సాకర్ స్టార్ల వరుస 5వ స్థానంలో సునీల్ చెత్రీ నిలిచాడు. 39 సంవత్సరాల వయసులో తన 151 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటం ద్వారా సునీల్ తనకు తానే సాటిగా నిలిచాడు. తమతమ జాతీయ జట్ల తరపున అత్యధిక గోల్స్ సాధించిన మొనగాళ్లలో క్రిస్టియానో రొనాల్డో 120కి పైగా గోల్స్‌తో అగ్రస్థానంలో నిలిస్తే.. ఇరాన్ ఆటగాడు అలీ దాయ్ 109 గోల్స్‌తో రెండు, లయనల్ మెస్సీ 100 గోల్స్‌తో మూడు, సునీల్ చెత్రీ 94 గోల్స్‌తో నాలుగు, ముక్తార్ దహారీ 89 గోల్స్‌తో ఐదు, ఫెరెన్స్ పుస్కాస్ 84 గోల్స్‌తో ఆరు స్థానాలలో కొనసాగుతున్నారు.

సునీల్ చెత్రీ లేని భారత ఫుట్‌బాల్‌ను ఊహించడం అంతతేలికకాదు. భారత ఫుట్‌బాల్ చరిత్ర అనే పుస్తకంలో ఈ ఆల్ టైమ్ గ్రేట్ స్ట్రయికర్‌కు ప్రత్యేక అధ్యాయమే ఉండితీరుతుంది. భారత ఫుట్ బాల్‌కు అపురూప సేవలు అందించిన సునీల్ తన రిటైర్మెంట్ జీవితంలో సైతం శిక్షకుడిగానో, ఫుట్‌బాల్ సంఘం కార్యనిర్వాహకుడిగానో, భారత ఫుట్‌బాల్ ఉన్నతికోసం పాడుపడాలని కోరుకొందాం. ★

ఆశయాన్ని భగ్నం చేసిన ఆరు లక్షల ఓట్లు

2024 ఎన్నికలు బీజేపీకి అధికారం ఇచ్చినా, ఒక మహదాశయం మీద నీళ్లు చల్లాయి. అందుకు కారణం ఆరు లక్షల ఓట్లు. ఎన్‌డీఏ బలంగా ఉన్నది కాబట్టి అధికారం సులభంగానే దక్కింది. కానీ ఇంత ఊపు ఉన్న భారతీయ జనతాపార్టీకి, ఇంత బలమైన నాయకుడు ఉన్న పక్షానికి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 32 స్థానాలు తగ్గిపోయాయి. అందుకు కారణం 6,09,639 ఓట్లు. అంటే తక్కువ మార్జిన్‌తో ఓడిపోయిన బీజేపీ అభ్యర్థులను బట్టి విశ్లేషకులు ఈ మాట చెబుతున్నారు. ఇంకా చెప్పాలంటే బీజేపీ బలం సన్నగిల్లినది కొంచెమే. ఇది ఎన్నికల రాజకీయాలలో సహజం. నియోజక వర్గాల వారీగా ఈ విషయం పరిశీలిద్దాం. 1.చండీగఢ్‌-2,504. 2.హరిపుర (యూపీ)- 2,629. 3. సలేంపూర్‌ (యూపీ) 3,573. 4.ధూలే (మహారాష్ట్ర)- 3,831. 5.ధౌరాహ్రా (యూపీ)-4,449. 6.డామన్‌ దయ్యూ-6,225 7.ఆరాంబాగ్‌ (పశ్చిమ బెంగాల్‌)-6,399. 8.బీడ్‌ (మహారాష్ట్ర)-6,553 9.దక్షిణ గోవా- 13,535. 10.తిరుపతి (ఏపీ)-14,569. 11. అయోన్లా (యూపీ)- 15,969. 12.తిరువనంతపురం (కేరళ)-16,077. 13.ముంబై నార్త్‌ సెంట్రల్‌ - 16,514. 14.ఝుంజీహునా (రాజస్తాన్‌)- 18,235. 15.ససరామ్‌ (బిహార్‌)- 19,157. 16.అమరావతి (మహారాష్ట్ర)- 19,731. 17.లూధియానా (పంజాబ్‌)- 20,942. 18.చందౌలి (యూపీ) 21,565. 19.సోనేపట్‌ (హరియాణా)-21,816. 20.దుంకా (జార్ఖండ్‌)-22,527. 21.ముజఫర్‌నగర్‌ (యూపీ)-24,672. 22.దావణగెరె (కర్ణాటక)-26,094. 23.మేద్నీపూర్‌ (పశ్చిమబెంగాల్‌)-27,191. 24.గుల్బర్గా (కర్ణాటక)- 27,205. 25.ఎటా (యూపీ)-

'బెంగుళూరు రూరల్‌' ఓటర్లకు జేజేలు

2024 లోక్‌సభ ఎన్నికలలో గమనించ వలసిన విషయాలు, గుణపాఠాలుగా స్వీకరించ వలసిన అంశాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి, మరుగున పడకుండా సదా గుర్తుంచుకోవలసిన ఇది: డాక్టర్‌ చోలెనహళ్లి నంజప్ప మంజునాథ్‌ బెంగళూరు రూరల్‌ లోక్‌సభ నియోజక వర్గం నుంచి భారతదేశానికే ఒక సందేశం ఇచ్చే ఫలితం సాధించారు. అది ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం అంటూ, ఆ రెండూ వేర్వేరంటూ వేర్పాటువాదానికి బీజాలు వేయాలని చూస్తున్నవారు దీనిని తప్పక గమనించాలి కూడా. డాక్టర్‌ సీఎన్‌ మంజునాథ్‌ తొలిసారి లోక్‌సభకు పోటీ చేశారు. అయినా ఆయనకు 10.79 లక్షల ఓట్ల మెజారిటీ లభించింది. అంటే 56.21 శాతం ఓట్లు వారికే. ఈ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్‌ మంజునాథ్‌ మృదువుగా సంభాషించే హృద్రోగ నిపుణుడు. ఈయన ఓడించిన వ్యక్తి ఎవరో కాదు, డీకే సురేశ్‌. కాంగ్రెస్‌ అభ్యర్థి. తాత్కాలిక బడ్జెట్‌ సమావేశాల వేళ పార్లమెంటు ముందు నిలబడి ఎవడో చానల్‌ రిపోర్టర్‌తో దక్షిణ భారతదేశానికి నిధులు కేటాయింపులో ఘోర అన్యాయం జరిగిపోతున్నదంటూ చెత్త వ్యాఖ్య చేసిన ఘనుడు ఇతడే. అందుకు ఆయన ఎలాంటి రుజువులు చూపించలేదు. ఇంతకీ డీకే సురేశ్‌ అంటే, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ తమ్ముడే. బెంగళూరు రూరల్‌ నియోజక వర్గంలో డీకే సహోదరులను ఓడించడం సాధ్యం కాదని ఉన్న భ్రమను కార్డియాలజిస్ట్‌ డాక్టర్‌ మంజునాథ్‌ పటాపంచలు చేసి, అందరికీ హార్ట్‌ అటాక్‌ తెప్పించారు. అయినా ఇక్కడ సురేశ్‌కి 8 లక్షల ఓట్లు

చేతిని విడిచేసిన చీపురు



దేనినైనా విడిచేదీ విడవగలిగేదీ చేయి కదా! ఆ పని చీపురు చేయడం ఏమిటి అనుకోవద్దు. అది సాధారణ జీవితంలో. ఇక్కడ రాజకీయ రంగం. అది కూడా సహజీవనం బాపతు కాపురాలు పెరిగిపోతున్న రాజకీయ రంగం. రాబోయే ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని చీపురు పార్టీ ఆమ్‌ ఆద్మీ పార్టీ ప్రకటించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆప్‌ ఈ ప్రకటన విడుదల చేసింది. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌తో కలసి పోటీ చేసింది ఆప్‌. ఈ రెండూ కలసి చేసిన ఢిల్లీ స్థానాలు ఏడూ బీజేపీకి దక్కాయి. ఢిల్లీ శాసనసభ ఎన్నికలు వచ్చే సంవత్సరారంభంలో జరుగుతాయి. అయినా ఆప్‌ కాస్త పెందరాళే చేతిని వదిలేసిన సంగతిని ప్రకటించింది.

చేయి, చీపురు పొత్తు కేవలం పార్లమెంటు ఎన్నికలకేనని ఆప్‌ నాయకుడు గోపాల్‌ రాయ్‌ జూన్‌ 6న వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలలో ఢిల్లీ, పంజాబ్‌, గుజరాత్‌లలో పొత్తు పెట్టుకుందామని ఆ రెండూ అనుకున్నాయి. కానీ పంజాబ్‌లో వేరువేరుగా పోటీ చేశాయి. పంజాబ్‌లో కాంగ్రెస్‌ ఏడు స్థానాలు గెలిచింది. అధికారంలో ఉన్న ఆప్‌ మూడే గెలిచింది. ఢిల్లీలో ఆ రెండు పార్టీలు ఒక్క సీటు కూడా గెలవలేదు. ప్రచారం కోసం బెయిల్‌ తెచ్చుకుని, బయటకొచ్చి బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేస్తుందని హడావిడి చేసిన కేజ్రీవాల్‌ తన పార్టీ ఆప్‌ తరఫున లోక్‌సభకు పంపిన వారు ముగ్గురే. ★

28,052. 26.అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర)-28,929. 27.ముంబై ఈశాన్య-29,861. 28.బక్సర్ (బిహార్)-30,091. 29.బనస్కాంత (గుజరాత్)-30,406. 30.బంకురా (పశ్చిమ బెంగాల్)- 32,778. 31. ఫతేపూర్ (యూపీ)-33,199. 32. ఖెరి (యూపీ) 34,329.

మీ ప్రతి ఓటు విలువైనదని ఎన్నికలప్రచారం జరుగుతున్న కాలంలో మీడియా, బీజేపీ పెద్దలు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా ఓటింగ్ శాతం తగ్గుతూనే ఉంది. చాలా ప్రాంతాలలో ఈ లోటు కనిపించింది. ఎండ అని లేదా మరొక కారణంతో చాలామంది ఓటు హక్కును వినియోగించుకోలేదు. హిందువులమని చెప్పుకుంటేనే సరిపోదు. హిందుత్వను సామాజికంగా రక్షిస్తున్న వారికి ప్రోత్సాహం ఇవ్వడం కూడా అవసరం. కొన్నిచోట్ల అతి విశ్వాసం కూడా విజయాన్ని కుంగదీసింది. ఇక్కడే ఒక ప్రశ్న. హిందువులు ఇప్పటికీ పాఠాలు నేర్చుకోవడానికి సిద్ధంగా లేరా? పార్లమెంటుకు ఎలాంటి వ్యక్తులు వస్తున్నారో గమనించండి! హిందువులను ఇంకా ద్వితీయ శ్రేణిపౌరులుగా ఉంచడానికి ఇష్టపడే నేతలు అడుగు పెడుతున్నారు. మన ధర్మం, మన జీవన విధానానికి రక్షణ లేకుండా చేయగలిగిన వారే ప్రవేశిస్తున్నారు. అంతకు మించి దేశ భద్రతను సవాలు చేసేవారిని కూడా కొందరు పార్లమెంటుకు పంపారు. ఇంకా మనం మారకుండా ఉండిపోదామా? కనీసం మన భవిష్యత్ తరాల కోసమైనా ఈ విషయం పట్టించుకోవాలి. ★

రావడమే ఖర్మ. నిజంగా ఇది భారత ఎన్నికల వ్యవస్థలో అంతుపట్టని రుగ్మత. దేశ సమైక్యతకు భంగకరమైన వ్యాఖ్యలు చేసినా, కులమో, వర్గమో ఆధారంగా అతడికి ఓట్లు వేసే దౌర్బల్యం కనిపిస్తున్నది.

డాక్టర్ మంజునాథ్ ప్రభుత్వ సంస్థ శ్రీజయదేవ కార్డియోవాస్క్యులార్ శాస్త్ర పరిశోధక సంస్థలో పనిచేసి పదవీ విరమణ చేశారు. దీనికి ఆసియాలోనే ఘన కీర్తి ఉంది. ఇంతకీ ఈయన మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ అల్లుడు. చిత్రం ఏమిటంటే తాను యాభయ్ వేల మెజారిటీతో మాత్రమే గెలవగలనని డాక్టర్‌గారు అనుకున్నారట.

నిజానికి బెంగళూరు మీద కాషాయ జెండా పటిష్టంగా నిలబడింది. బెంగళూరు సౌత్, బెంగళూరు సెంట్రల్, బెంగళూరు నార్త్ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఉదయం నుంచి బీజేపీ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో గడిపారు. జైశ్రీరామ్, భారతమాతాకీ జై, మోదీ జై అన్న నినాదాలు ఇస్తూనే ఉన్నారు. బీజేపీ అభ్యర్థులు తేజస్వీసూర్య, శోభా కరంద్లాజే, పీసీ మోహన్ ప్రతి రౌండ్‌లోను ఆధిక్యం చూపారు. ★

వామపక్షానికి ఒక సీటు అదనం

కేరళలో సీపీఎం అధికార పార్టీ. చిరకాలంగా ఆధిపత్యంలో ఉంది. బీజేపీ తరువాత వచ్చింది. 2024 ఎన్నికల ఫలితాలు ఆ రెండు పార్టీల బలాన్ని సమం చేశాయి. కేరళలో సీపీఎం 1, బీజేపీ 1 నర గెలిచాయి. మొత్తం 20 స్థానాలకు గాను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ 18 స్థానాలు గెలిచింది. ప్రముఖ మలయాళీ చలనచిత్ర నటుడు బీజేపీ తరపున సురేశ్ గోపీ భారీ మెజారిటీతో గెలిచారు. టైమ్స్ ఆఫ్ ఇండియా విశ్లేషణ ప్రకారం (జూన్ 6,2024) వామపక్షాల ఓట్లు బీజేపీకి మళ్లాయి. 2019 ఎన్నికల మాదిరిగా కేరళలో కాంగ్రెస్ వేవ్ లేదు. శబరిమల వివాదం కూడా లేదు. అయినా సీపీఎం ఒక్క స్థానంతో సరిపెట్టుకుంది. 2019 ఎన్నికల ఫలితాల మీద హిందువుల ఆగ్రహం జాడ స్పష్టం. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం వివాదంలో సీపీఎం చూపిన అత్యుత్సాహం తక్కువేమీ కాదు. అందుకు ఆ ఎన్నికల తరువాత సంప్రదాయ హిందూ ఓటును కొల్లగొట్టే చిట్కాలేవో చూడమని కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించిందని అంటారు. కానీ 2024 ఎన్నికలలో అళప్పుజ, అత్తింగల్ నియోజక వర్గాలలో సంభవించిన పరిణామం విస్తు గొలుపుతోంది. అక్కడ ఫలితాలను బట్టి ఇంతకాలం సీపీఎం వెనుక ఉన్న ఎజువా వర్గం ఈసారి బీజేపీకి ఓటు వేసింది. అదే అక్కడ సీపీఎం అభ్యర్థుల ఓటమికి దారి తీసింది. పైగా సీపీఎం ఓట్ల శాతం క్రమంగా తగ్గుతోంది. 2019 ఎన్నికలలో రెండు శాతం పడిపోయి 35.3 శాతం ఉంది. మళ్లీ మరొక రెండు శాతం ఈ ఎన్నికలలో పడిపోయి 33.3 శాతం వద్ద ఆగింది. ఎన్నికల సంఘం సమాచారం ప్రకారం ఈ ఎన్నికలలో సీపీఎం ఓటు 25.82 శాతం. దాని మిత్రపక్షం సీపీఐ ఓటు 6.14 శాతం. ఎప్పుడూ ముస్లింలను బుజ్జగించే పనిలోనే ఉండే సీపీఎం మలబార్ ప్రాంతంలోని 8 స్థానాలలో ఒకటి కూడా గెలవలేదు. ఆ ప్రాంతంలో ఉండే కాసర్‌గోడ్-పాలక్కాడ్ ప్రాంతంలోనే 25 శాతం ముస్లింలు ఉన్నారు.

2019లో సీపీఎం ముగ్గురు సభ్యులను మాత్రమే లోక్‌సభకు పంపించగలిగింది. ఈసారి రాజస్తాన్‌లో శికార్ నియోజక వర్గం నుంచి అనూహ్యంగా విజయం సాధించి ఆ సంఖ్యను పెంచుకుంది. దీనితో ఎన్నికల కమిషన్ గుర్తింపు రద్దు ప్రమాదం నుంచి కాస్తలో తప్పించుకుంది. శికార్‌లో రైతు నాయకుడు అమ్రారామ్ గెలిచారు. కర్ణాటకలోని అలతూర్ (కె.రాధాకృష్ణన్), తమిళనాడులోని రెండు స్థానాలు మదురై (ఎస్ వెంకటేశన్), దిండిగల్ (ఆర్. సచ్చిదానంతం) గెలిచారు. సీపీఐ గతంలో ఉన్న రెండు స్థానాలను నిలుపుకుంది. బిహార్‌లో అర్రా నియోజక వర్గంలో సీపీఐ (ఎం)(ఎల్) అభ్యర్థి సుధామ ప్రసాద్ బీజేపీ అభ్యర్థి ఆర్‌కెసింగ్ మీద విజయం సాధించారు. ★

పిన్న వయసు ఎంపీ శాంభవి

బిహార్‌లోని సమస్తిపూర్ నుంచి గెలిచిన శాంభవి చౌధురి 18వ లోక్‌సభ అందరికంటే చిన్న వయసు సభ్యురాలు. ఆమె వయసు కేవలం 25 సంవత్సరాలు. సమస్తిపూర్‌లో ఆమె కాంగ్రెస్ అభ్యర్థి సన్నీ హజారీని 1,87,251 ఓట్ల తేడాతో ఓడించారు. ఆమె రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు. ఆ కుటుంబంలో శాంభవి మూడోతరం రాజకీయవేత్త. ఆమె తండ్రి అశోక్ చౌధురి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ (యు) మంత్రివర్గంలో సభ్యుడు. ఆయన కాంగ్రెస్ నుంచి జేడీ (యు)లోకి వచ్చారు. అశోక్ తండ్రి మహావీర్ చౌధురి కూడా కాంగ్రెస్ ప్రముఖుడు. ఆయన కూడా బిహార్ మంత్రివర్గంలో గతంలో పనిచేశారు. శాంభవి ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి సోషియాలజీ పీజీ చేశారు. భర్త సాయన్ కునాల్. ★

కథ

‘చాలాకాలం తర్వాత స్నేహితుడు భాస్కర్ వస్తున్నట్లు ఫోన్ వచ్చినప్పటి నుంచీ వాసు తెగ సంబరపడిపోతున్నాడు.

‘భాస్కర్ ఇప్పుడెలా ఉంటాడు. పిల్లలు పెద్ద వాళ్లయి ఉంటారు. ఉద్యోగాల్లో స్థిరపడతారు. రిటైర్ అయ్యాక పెన్షన్ బాగానే వస్తుంది. శేష జీవితాన్ని హాయిగా గడుపుతుంటాడు. ఇంతకాలానికి వస్తున్నాడు, చెప్పుకోవాల్సిన కబుర్లు చాలా ఉన్నాయి.

‘శాంతా మా ఫ్రెండ్ భాస్కర్ వస్తున్నాడు. వాడికిష్టమైన వంటలు చేసిపెట్టు, మర్చిపోయాను. నువ్వు చేసే పులిహోర, వడ అంటే వాడికి చాలా ఇష్టం. కాకరకాయలు వెల్లుల్లి కారంపెట్టి వేయించు.

‘సరే లేండి. రేపు కదా మీ ఫ్రెండ్ వచ్చేది. మీరు చెప్పినవన్నీ చేస్తాను. పొద్దుపోయింది పడుకోండి. రేపు మీ ఫ్రెండ్‌తో గంటల తరబడి కబుర్లు చెప్పుకోవాలి.”

‘భార్య మాటలకు నవ్వుకొన్నాడు వాసు. ఎందుకో నిద్ర పట్టటంలేదు. భాస్కర్‌ని ఎపుడెపుడు చూస్తానా అని ఆరాటంగా ఉంది.

ట్రైన్ వచ్చేసమయానికి పెందలాడే లేచి బయలుదేరాడు స్టేషన్‌కి. ఈ అవతారంతో ఇలాగే వెళ్తారా! కాస్త మాసిన గెడ్డం గీసుకొని మంచి బట్టలన్నా వేసుకోండి. ఆ చేతిలో పాత గొడుగు సంచీ మిమ్మల్ని చూసి మీరు స్నేహితుడని చెప్పుకోవటానికి ఫీలవుతాడంది.

‘మేమేం కాబోయే వియ్యంకులంగాం. చిన్ననాటి స్నేహితులం. నేనెలా ఉన్నా మా స్నేహం మారదు. మనిషి అవతారాన్ని చూడరు. మంచి మనసా? కాదా? ఎలాంటి వాడు? అని చూస్తారు. స్నేహితుల మధ్య డబ్బు, ఐశ్వర్యం గుర్తుకు రావు అంటూ స్టేషన్‌కి బయలుదేరాడు వాసు.

‘మరికొద్ది నిమిషాల్లో బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ వస్తున్నట్లు ఎనౌన్స్ వినిపించగానే 6వ నెంబరు ప్లాట్‌ఫాం మీదకి వెళ్లి డి-ఫైవ్ రిజర్వేషన్ కంపార్ట్‌మెంటు దగ్గర ఆగాడు.

భాస్కర్ లగేజీ చేత్తో పట్టుకొని దిగుతుంటే ఒళ్లంతా కళ్లు చేసుకొని చూస్తూ చేతిలో లగేజీ అందుకొని, ‘ఎంత కాలమైందిరా నిన్ను చూసి. అమెరికా నీళ్లు బాగా వంట బట్టినట్లున్నాయి. మీ చెల్లాయి ఉప్మా పెసరట్టు వేడివేడిగా చేస్తానంది. త్వరగా పద’ అంటూ తొందర పెట్టాడు.

సూటుబూటు వేసుకొని దర్జాగా ఉన్నాడు భాస్కర్. మాసిపోయిన లాల్చీ పైజమాలో మాసిన గెడ్డం చేతిలో సంచి, గొడుగు పట్టుకొన్న వాసుని చూసి చుట్టుపక్కలవాళ్లు విస్తుబోతున్నారు.

“ఒక్క క్షణం భాస్కర్ మనసు చిన్నబోయింది. ఇంకా నీలో మార్పురాలేదా! అప్పటికీ ఇప్పటికీ వేషంలో మార్పు లేదన్నాడు భాస్కర్.

“నేనేమన్నా కుర్రాడినా! ఫ్యాషన్‌గా డ్రస్‌లు వేసుకొని తిరగటానికి. పిల్లలు పెద్దవాళ్లయ్యారు. ఈ వయసులో నాకెందుకు చెప్పు?

‘స్నేహితులిద్దరూ మాట్లాడుకొంటూ స్టేషన్ బయటికొచ్చారు. ఆటో పిలుస్తున్నాడు వాసు. ఎక్కడి నుంచో ఇన్నోవా కారొచ్చి భాస్కర్ ముందాగింది. కారులో నుంచి ఖరీదైన వ్యక్తి దిగాడు. చేతివేళ్లకి ఉంగరాలు, మెడలో గోల్డ్‌చైన్, నల్లకోటు వేసుకొన్నాడు. చూడటానికి లాయర్‌లా ఉన్నాడు.

‘నమస్కారం, మీరొస్తున్నట్లు మీ అల్లుడు సుధీర్ నాకు ఫోన్ చేసి చెప్పాడు.’ మిమ్మల్ని మా ఇంటికి తీసుకెళ్లాలని వచ్చాను. రండంటూ కారు దగ్గరికి నడిచాడు.

‘ఆయనతో వెళ్లకపోతే అల్లుడు బాధపడతాడు. ఇపుడు వాసు వెంట వెళ్లకపోతే బాగుండదు’ సంకటంలో పడ్డాడు భాస్కర్.

ఆటో పిలుస్తున్న వాసుని పిలిచి ‘సారీరా? ఇతను మా బంధువు రామ్మోహనరావుగారని పెద్దలాయరు. వాళ్లింటికి వెళ్తున్నాను. రేపు తప్పకుండా మీ ఇంటికి



స్నేహబంధం

తాటికోల పద్మావతి

వస్తానురా! ఏమీ అనుకోకు' అంటూ ఆయనతోపాటు కారెక్కాడు.

ఇంటికి వచ్చిన భర్తను చూసి, 'మీరొక్కరే వచ్చారు. మీ ఫ్రెండ్ రాలేదా' అడిగింది భార్య శాంతి.

'వాడు ఇదివరకు భాస్కర్ కాదు. కారులో వచ్చిన బంధువులింటికి వెళ్లాడు. రేపు వస్తాడట' అన్నాడు నిరాశగా.

భర్త మనసులోని బాధని అర్థం చేసుకొంది శాంత. 'పోనీలెండి. ఈ మాత్రానికే ఎందుకు బాధపడతారు. అతను బాగా కావల్సినవాడు కావచ్చు, రేపు వస్తానన్నారుగా. పదండి ఉప్మా పెసరట్లు రెడిగా ఉన్నాయి' అంటూ ప్లేటులో పెట్టుకొని వచ్చి భర్తకి అందించింది.

భాస్కర్ అలా వెళ్లిపోవడం వాసుకి బాధని పించింది!

ఎదురు చూసినంతసేపు నిలువలేదు ఆనందం.

రామ్మోహన్‌రావు కారు దిగి భాస్కర్‌ని లోపలికి తీసుకెళ్లాడు. అధునాతనమైన బిల్డింగ్, హంగు ఆర్భాటాలతో బాగా కట్టించాడు. ఇంట్లో బొచ్చుకుక్క అటూ ఇటూ తిరుగుతున్నది. భార్యాపిల్లలకి పరిచయం చేసి ఏసీరూములో కూర్చోపెట్టాడు.

వంట మనిషి రంగమ్మ టిఫిన్ టేబుల్ మీద పెట్టింది. ఈ లోగా భాస్కర్ స్నానం చేసి వచ్చాడు. ఇద్దరూ టిఫిన్ తినటం పూర్తికాగానే బంగళా అంతా తిప్పి చూపించాడు. కూతురికి ఈ మధ్యనే పెళ్లి చేసి అత్తవారింటికి పంపించాడు.

ఇల్లు చాలా బాగుంది. సిటీలో ఇంత పెద్ద ఇల్లున్నదంటే చాలా పెద్ద విశేషమే.

'ఇంకా రెండుచోట్ల స్థలాలు కొనిపడేశానులే. అవకాశం ఉన్నపుడే నాలుగు డబ్బులు సంపాదించు కోవాలంటారు' ఉన్న అరగంటలో తన సంపాదన ఇల్లు, స్థలాల గురించి గొప్పగా చెప్పుకొచ్చాడు. ఎంత సేపటికీ ఆస్తి, అంతస్తు, కోర్టు, కేసుల గురించే చెప్పటం సరిపోయింది.

'మీరు కాసేపు విశ్రాంతి తీసుకోండి. నేను కోర్టు పని మీద వెళ్లి వస్తాను ' అని వెళ్లినవాడు మధ్యాహ్నం మూడు గంటలు దాటినా రాలేదు. గదిలో మంచం మీద అలాగే పడుకొన్నాడు. బాగా నిద్రపట్టేసింది. ఎవరిగదుల్లో వాళ్లున్నారు. ఎవరూ వచ్చి పలకరించ లేదు. భార్య టి.వి.వదిలి రాలేదు. ఒక్కడికే బోర్‌గా ఉంది.

'అయ్యగారూ! భోజనానికి రండి. లాయర్‌గారు వచ్చేటప్పటికి ఆలస్యం అవుతుందిట. మిమ్మల్ని తినేయమన్నారు' అంటూ పిలిచి వెళ్లింది వంటమనిషి రంగమ్మ. టేబుల్‌మీద అన్నీ పెట్టి వెళ్లింది. ప్లేట్లలో తానే వడ్డించుకొని తిన్నాడు. ఒంటరిగా గదిలో ఉండబుద్ధి కాలేదు భాస్కర్‌కి.

ఉదయమనగా వెళ్లినవాడు రాత్రికి ఇంటికి వచ్చాడు రామ్మోహన్‌రావు. 'సారీ! కోర్టులోనే సరి పోయింది. అర్జెంటుగా కేసు పనిమీద హైద్రాబాద్ వెళ్లాలి. మిమ్మల్నిలా ఒంటరిగా వదిలేయటం బాధగా ఉంది. ఏమీ అనుకోకండి. రాత్రికి భోజనం చేసి పడుకోండి. తెల్లవారాక మీ ఫ్రెండ్ వాళ్లింటికి వెళ్లవచ్చు' అంటూ గదిలోకెళ్లి బట్టలు సర్దుకొంటున్నాడు.

"మాటామంచీ లేకుండా, పలుకరించే వాళ్లు లేక ఒంటరిగా ఉండబుద్ధి కాలేదు. వాసు వాళ్లింటికెళ్తా నంటూ బ్యాగ్ తీసుకొని బయలుదేరాడు.

వాసు ముందుగదిలో కూర్చుని భార్యతో మాట్లాడుతున్నాడు. భాస్కర్ ఫోనన్నా చెయ్యలేదు అనుకొన్నాడు.

వాకిలి ముందు ఆటో ఆగిన చప్పుడికి భార్యా భర్తలు తలతిప్పి చూశారు. ఆటో అతనికి డబ్బులిచ్చేసి గేటు తీసుకొని వస్తున్న భాస్కర్‌ని చూడగానే వాసు ముఖం విప్పారింది.

'ఇపుడా మా ఇంటికి రావటం' అంటూ నిష్టూర మాడింది శాంత.

'మీరు వెళ్లమనేదాక వెళ్లను సరేనా?' అంటూ కుర్చీలో కూర్చున్నాడు. ముగ్గురూ నవ్వుకొన్నారు.

'శాంతబొబ్బట్లు తీసుకురా' అన్నాడు వాసు. ముగ్గురికీ మూడు పేట్లలో సర్దుకొని తెచ్చింది.

'ఇవాళేమిటి స్పెషల్' అంటూ బొబ్బట్లు తుంచి నోట్లో పెట్టుకొన్నాడు భాస్కర్

'నువ్వు మా ఇంటికి రావటమే స్పెషల్. అంతకన్నా ఏమీ లేదు. అపుడే నిన్ను వదిలి పెట్టారా! ఇంత తొందరగా వస్తావనుకోలేదు' అన్నాడు వాసు.

'క్షమించరా! ఎంతో ఆప్యాయంగా నన్ను తీసుకువెళ్లటానికి స్టేషన్‌కి వచ్చావు. ఇంతలో ఆ రామ్మోహనరావు వచ్చి తన వెంట తీసుకెళ్లాడు. మా అల్లుడి చుట్టం గదా అని వెళ్లాను. నిన్ను నిరాశపరిచి నందుకు నాకే చాలా బాధగా ఉంది'.

'భలేవాడివే! బంధుత్వానికిచ్చే విలువ బంధుత్వానికివ్వాలి. క్షమాపణలు స్నేహం మధ్య ఉండకూడదు'

'మీరు మాట్లాడుకొంటూ ఉండండి. నేను భోజనానికి ఏర్పాట్లు చేస్తాను' అంటూ శాంత లోపలికి వెళ్లింది.

చాలాకాలం తర్వాత కలుసుకొన్నందుకు ఇద్దరూ కబుర్లలో పడిపోయారు. సమయమే తెలియలేదు.

'ఆకలేమైనా వేస్తున్నదా! కబుర్లతో కడుపు నిండిపోయిందా! రండి భోజనం వడ్డిస్తా' నంటూ పిలిచి వెళ్లి టేబుల్‌మీద కంచాలు, మంచి నీళ్ల గ్లాసులు సిద్ధం చేసింది.

ములక్కాడచారు, కందిపచ్చడి, ఆవకాయ, బెండకాయ వేపుడు. అన్నీ దగ్గరుండి వడ్డిస్తుంటే ఉదయం భోజనం గుర్తుకొచ్చింది భాస్కర్‌కి. ఒంటరిగా ఏదో తిన్నానంటే తిన్నానని లేచి వచ్చాడు.

'మా చెల్లాయి చేతి వంట చాలా రుచిగా ఉంది. పది రకాలు పెట్టి వడ్డించుకొని తినమంటే కడుపు నిండదు. ఆప్యాయతతో పెట్టే పచ్చడి మెతుకులైనా విందు భోజనంలా ఉంటుంది' అంటూ కడుపు నిండా తిన్నాడు.

రాత్రికి ఉన్నట్లుండి గుండె నొప్పితో బాధ పడుతున్నాడు భాస్కర్. వాసు లేచి వచ్చి చూసేసరికి గుండె పట్టుకొని కూర్చున్నాడు.

'భాస్కర్ ఏమైంది?' అంటూ కంగారు పడ్డాడు వాసు.

'ఏమీ లేదురా! ఛాతీలో నొప్పిగా ఉంది. అదే తగ్గిపోతుందిలే'

'భలేవాడివి. ముందు హాస్పిటల్‌కి వెళ్దాం. చిన్నదే కదా అని అశ్రద్ధ చేస్తే ప్రాణానికే ముప్పు'

'ఆ టెస్టులు, ఈ టెస్టులనీ బోలెడంత డబ్బు గుంజుతారు. ఈ రాత్రికి చూద్దాం. తగ్గకపోతే రేపు వెళ్లచ్చులే హాస్పిటల్‌కి. మీరెళ్లి పడుకోండి. అనవసరంగా మీ నిద్ర పాడు చేశాను' అన్నాడేగాని రాను రాను నొప్పి ఎక్కువైంది.

ఇక లాభం లేదనుకొని వెంటనే అంబులెన్స్‌కి ఫోన్‌చేసి హాస్పటల్లో చేర్పించారు.

హార్ట్ బ్లాకయింది. ఆపరేషన్ చెయ్యాలన్నారు. కొన్ని టెస్టులు చెయ్యాలి ముందు యాభైవేలు డబ్బు కడితే ఏ సంగతి చెప్తామన్నారు డాక్టరు.

యాభైవేలా! ఇప్పుడు తన దగ్గరంత డబ్బులేదు. కొడుకులకి ఫోన్ చేయమన్నాడు భాస్కర్.

నంబర్లు తీసుకొని భాస్కరం కొడుకులకిద్దరికీ ఫోన్ చేసి విషయం చెప్పాడు.

ఇప్పుడు మేము వచ్చే పరిస్థితుల్లో లేము. సమయానికి ఫ్లైట్స్ దొరకడం కష్టం. మేం వచ్చి మాత్రం ఏం చేస్తామంటూ ఫోన్ చేశారు.

'నిర్ఘాంతపోయాడు వాసు. వాళ్లు రావటానికి వీలు కాకపోతే కనీసం డబ్బు పంపించవచ్చుగదా! ఆపరేషన్ అంటే లక్షలతో కూడుకొన్నది. అంత డబ్బు ఎలా సర్దగలం. శాంతా! ఇప్పుడేం చేద్దాం' అన్నాడు.

'నేనింటికి వెళ్లి డబ్బు తెస్తాను. యాభై వేలు కడితేనేగాని ట్రీట్‌మెంటు మొదలుపెట్టరు' అంటూ ఆటో మాట్లాడుకొని ఇంటికి వెళ్లి బీరువాలో నుంచి యాభైవేలు తెచ్చి హాస్పిటల్ కౌంటర్లో కట్టి వచ్చాడు.

'ఆ డబ్బు ఎక్కడి నుంచి తీశారు? అందులోనే కదా! ఎన్నాళ్ల నుంచో ఇల్లు కొనుక్కోవాలనుకొన్నాం. రూపాయి రూపాయి కూడాబెట్టి దాచాం. పాత ఇల్లు చవకగా వచ్చిందని ఆశపడ్డాం. ఇప్పటికైనా సొంత ఇల్లు అమరుతుందనుకొన్నాం. రిటైర్ అయిన డబ్బంతా పిల్లలకే ఖర్చుపెట్టారు. ఎన్నాళ్లని అద్దె ఇంట్లో ఉంటాం చెప్పండి. తిరిగి ఆ డబ్బు సమ కూర్చటం ఎంత కష్టమో మీకు తెలీదా' భర్తను నిలదీసింది శాంత!

'మనిషి ప్రాణం ముఖ్యం. ఇల్లు కొంటానికి మరి కొంతకాలం ఆగుదాం. పోయిన ప్రాణం తిరిగి రాదుగా. ఆ డబ్బు ఒక ప్రాణం నిలబెడితే చాలు. సమయానికి అదే సమకూరుతుంది' భార్యకి నచ్చచెప్పాడు.

హాస్పటల్‌లో భాస్కర్‌కి టెస్టులన్నీ చేసి హార్ట్‌బ్లాక్ అయినచోట స్టంట్స్ వేశారు. వారం రోజుల తరువాత ఇంటికి పంపించారు.

'మా అబ్బాయిలు డబ్బు పంపించారా! తండ్రి కోసం ఆ మాత్రం పంపరా ఏమిటి? నిజంగా మీరిద్దరూ నా పాలిటి దేవతలు. మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేను' అంటూ వాసు రెండు చేతులు పట్టుకొన్నాడు భాస్కరం.

జన్మలూ, రుణాలేమిటి? హాయిగా విశ్రాంతి తీసుకోమంటూ ఇంటికి రాగానే గదిలో మంచం ఏర్పాటు చేశారు. భాస్కర్ ప్రశాంతంగా పడుకొన్నాడు.

'వాళ్లసలు కొడుకులేనా? కనిపెంచి ఇంత వాళ్లని చేసే అన్నీ మర్చిపోయి ఏరుదాటాక తెప్ప తగలేసినట్లు ఉన్న ఊరుని, కన్నవాళ్లని వదిలేసి డాలర్ల మోజులో పడిపోతారో! తండ్రికి ఆపరేషన్ చెయ్యాలంటే రావటానికి వీలు పడదని సాకులు చెప్తారా! కనీసం ఎలా ఉన్నదంటూ పలకరించకపోగా హాస్పటల్ ఖర్చులు కూడా పంపలేదు. వీళ్లా కొడుకులు.

భార్య సుమతి కూతురికి పురుడు పోయటానికి వెళ్లింది. ఈ విషయం వాళ్లవరకూ వెళ్ళనీయలేదు.

'వాళ్లసలు కొడుకులేనా? కనిపెంచి ఇంత వాళ్లని చేసే అన్నీ మర్చిపోయి ఏరుదాటాక తెప్ప తగలేసినట్లు ఉన్న ఊరుని, కన్నవాళ్లని వదిలేసి డాలర్ల మోజులో పడిపోతారో! తండ్రికి ఆపరేషన్ చెయ్యాలంటే రావటానికి వీలు పడదని సాకులు చెప్తారా! కనీసం ఎలా ఉన్నదంటూ పలకరించకపోగా హాస్పటల్ ఖర్చులు కూడా పంపలేదు. వీళ్లా కొడుకులు. వీళ్ళసలు మనుషులేనా! ఇల్లు కొనడానికి దాచిన డబ్బులు ఉండబట్టి సరిపోయింది. లేకపోతే మీ స్నేహితుడి పరిస్థితి ఏమయ్యేది?' అంది శాంత.

భాస్కర్ కొడుకులిద్దరూ పట్టించుకోనందుకు వాసు కూడా బాధపడ్డాడు. 'ఏ తండ్రికీ ఇలాంటి పరిస్థితి రాకూడదు. రేపు మన పరిస్థితి అలా కాకూడదని హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాను. ఇపుడు ఈ విషయాలేవి భాస్కర్‌కి తెలియనివ్వకూడదు. మనసు పాడు చేసుకొంటాడు. నిదానంగా చెబుదాంలే' అన్నాడు.

'ఏంటిరా! వాసూ. నువ్వు చెప్పేది నిజమా! ఇంత దుర్మార్గులా నా పిల్లలు? హాస్పిటల్ ఖర్చులకి డబ్బు పంపించారనుకొన్నాను. వాళ్లు పంపలేదంటే ఇప్పుడర్థమైంది. ఇంట్లో చాకిరీ చేసి పెట్టి వాళ్లిద్దరూ ఉద్యోగాల నుంచి ఇంటికి వచ్చేదాకా ఇంటికి కాపలాగా ఉండేవాళ్లు లేరని గాబోలు – వేళకు సరైన తిండి నిద్రలేక ఆరోగ్యాలు పాడయిపోతుంటే ఉండకుండా వచ్చేశామని మా మీద కక్ష పెంచుకొని ఉంటారు. వాళ్ల అవసరాల కోసం మమ్మల్ని వాడుకొన్నారు. నేనింకా మా పిల్లలు డబ్బు పంపి ఉంటారనుకొన్నాను.

అంత డబ్బు నువ్వు ఖర్చు పెట్టావా! ఇల్లు కొనుక్కుందామనుకొన్న డబ్బు నా కోసం వాడావంటే నువ్వు నిజంగా దేవుడివేరా!'

'నన్నంతగా పొగడక్కర్లేదు. సమయానికి ఉంది కాబట్టి ఖర్చుపెట్టాను. ఎలాగైతేనేం. సేఫ్‌గా బయట పడ్డావు. అంతే చాలు'

'డబ్బు మళ్లీ సంపాదించుకోవచ్చు. మన స్నేహం తిరిగి రాదుగా. పక్కనున్న వాళ్లని కూడా తిన్నావా? లేదా? అని అడగరు. కన్న తల్లిదండ్రుల్ని కూడా పట్టించుకోలేనివారున్నారంటే ఏం చెప్పుకోవాలి. అందుకే అన్నారు బంధువుల కన్నా స్నేహానికున్న విలువ గొప్పదని.

'మానవత్వానికి నిలువుటెత్తు అద్దం. నీ వేషధారణ చూసి చులకనగా చిన్న చూపు చూసినా నువ్వు నా మిత్రుడివి అని చెప్పుకోవటానికి గర్వ పడుతున్నానురా! ఆ రామోహన్‌రావును చూశాక తెలిసింది. గొప్పవాళ్లు తమ గొప్పదనం చూపించ టానికేగాని చేతల్లో లేదని తెలుసుకొన్నాను.

భాస్కర్ ఆరోగ్యం కుదుటబడ్డాక బెంగుళూరు వెళ్లిపోయాడు. వారం రోజుల తర్వాత పోస్ట్‌లో ఒక కవరొచ్చింది వాసు పేరున. దాంట్లో పది లక్షల చెక్కుంది. దాంతో పాటు ఒక ఉత్తరం.

'మిత్రమా! స్నేహబంధం ఎంత గొప్పదో తెలియచేశావు. మాట్లాడేందుకు మనుషులు కరవైన ఈ రోజుల్లో నీ సాంత్వన నాకు చాలా హాయినిచ్చింది. చిన్నప్పటి నుంచీ నువ్వింతే. అడిగినా, అడక్కపోయినా సహాయం చేయటం నీ కలవాటు. స్నేహం అంటే అరమరికలు లేనిదై ఉండాలి. నువ్వు నా ప్రాణాల్ని కాపాడావు. ఇంత డబ్బు ఎక్కడిది అనుకొంటున్నావా? ఉద్యోగంలో ఉండగా పాతిక లక్షలకి ఇన్సూరు చేయించాను. సమయానికి ఆ డబ్బు వచ్చింది. ఈ విధంగా నీ రుణం తీర్చుకొనే అవకాశం కలిగింది. కాదనకుండా చెక్కుని తీసుకొని మన స్నేహాన్ని పదికాలాలపాటు నిలవాలని కోరు కొంటావు కదూ!

నీ మిత్రుడు
భాస్కర్.

ఉత్తరం చదవటం పూర్తయింది. భార్య శాంత చేతికి ఆ కవరు అందించాడు.

వచ్చేవారం కథ..
సంసారంలో సరిగమలు
నామని సుజనాదేవి

International Day of Yoga
21 June
విధర్మీయుల పాలనను
ప్రతిఘటించి
జ్యేష్ఠ శుద్ధ
త్రయోదశీ నాడు
హిందూ
సామ్రాజ్యాన్ని
స్థాపించాడు
హిందూ సామ్రాజ్య దినోత్సవ
శుభాకాంక్షలు
19 జూన్
యోగ:చిత్త వృత్తి నిరోద:
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
శుభాకాంక్షలు
మూడవసారి అధికారంలోకి వచ్చిన
ఎన్.డి.ఏ కూటమికి, ప్రధాన మంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన
నరేంద్ర మోదీ గారికి
శుభాకాంక్షలు
పి.వి.ఎన్. మాధవ్
ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ బీజేపీ

భారత్ విశ్వానికే ఆదర్శం కావాలి

నాగపూర్: ఆర్ఎస్ఎస్ కార్యకర్త వికాస్ వర్గ-2 నాగపూర్లోని రేషింబాగ్ మైదానంలో మే 17 నుండి జూన్ 10వ తేదీ వరకు 25 రోజులు జరిగింది. అన్ని రాష్ట్రాల నుండి 936 మంది శిక్షార్థులు పాల్గొని శిక్షణ తీసుకున్నారు. తెలంగాణ నుంచి 31, ఆంధ్రప్రదేశ్ నుంచి 26 మంది పాల్గొన్నారు.

జూన్ 10న జరిగిన సార్వజనికోత్సవంలో శ్రీక్షేత్ర గోదావరిధామ్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీరామగిరి మహరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆశీఃప్రసంగం చేశారు.

నీతిమంతులు నిందించినా, మెచ్చుకున్నా, లక్ష్మీదేవి ఇంట్లో ఉన్నా, నిష్క్రమించినా-ఇప్పుడే మృత్యువు వచ్చినా.. యుగాంతంలో మరణం సంభవించినా- ఎలాంటి పరిస్థితులెదురైనా ధీర పురుషులు న్యాయమార్గంలోనే ఉంటారని, తప్పుడు మార్గాల్లోకి వెళ్లరని రామగిరిమహరాజ్ అన్నారు. ఇలాంటి సంస్కారం ఆర్ఎస్ఎస్ ద్వారా లభిస్తుందని అన్నారు. అనుకూల పరిస్థితులున్నా, ప్రతికూల పరిస్థితులున్నా, సమృద్ధి, సమర్పణ భావం, సామాజిక సమరసత సంఘం ద్వారా లభిస్తుందని- సంఘం ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలతో తాను చాలా ప్రభావితం అయ్యాయని చెప్పారు. 1925లో డాక్టర్జీ ప్రారంభించిన సంఘం ఇప్పుడు మహావృక్షమైందన్నారు. ఇదంతా స్వయంసేవకుల సమర్పణ, కర్తృత్వభావన, త్యాగం వల్లే సాధ్యమైందన్నారు. ఈ సనాతన ధర్మాన్ని భ్రష్టంచేయడానికి అప్పటినుంచి ఇప్పటివరకు వేగంగా ప్రయత్నం జరిగిందని, దీనిని సాధుసంతులతోపాటు అత్యంత సమర్పణభావం కలిగిన స్వయం సేవకులు కాపాడుతూ వస్తున్నారని పేర్కొన్నారు.

భారత్ యుద్ధభూమి కాదనీ, బుద్ధభూమి అనీ ఆయన అన్నారు. ఇది రాముడు జన్మించిన భూమి, ఆయన ఆదర్శాలను ఈ హిందూ సంస్కృతి అందరికీ ఇచ్చిందన్నారు. ఈ సంస్కృతి ప్రపంచంలోనే అత్యంత శ్రేష్ఠమైనదని, ఇంతటి పవిత్రమైన దీనిని నలు మూలలా వ్యాప్తిచేయాల్సిన అవసరముందని, దీంతోపాటు సామాజిక సమరసతను ప్రతి గ్రామానికి చేరవేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఉద్బోధించారు. ఈ దేశ సంస్కృతిని విధ్వంసం చేయాలని చాలామంది ప్రయత్నాలు చేస్తున్నారని, సాధ్యం కాలేదని అన్నారు. ఈ దేశంలో కొన్ని సంవత్సరాల క్రితం కొన్ని వర్గాల వారిని ఇబ్బంది పెట్టారని, ఇప్పుడు దీనిని నవరించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. అందరూ భగవంతుడి బిడ్డలేనని, అందరిలో ఉన్న ఆత్మ ఒక్కటే. దేశాన్ని, సంస్కృతిని కాపాడడానికి సంఘం చేస్తున్న ప్రయత్నాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని రామగిరి మహరాజ్ ఆకాంక్షించారు.

ఈ ముగింపు ఉత్సవంలో సర్‌సంఘచాలక్ మోహన్‌జీ భాగవత్ మార్గదర్శనం చేస్తూ ఆర్థికరంగంలోను, రక్షణ, కళలు, క్రీడలు, సంస్కృతి, సాంకేతికత తదితర రంగాల్లోను భారత్ ప్రగతిపథంలో దూసుకెళ్తోందని ప్రశంసించారు. అంతమాత్రం చేత దేశంలోని సవాళ్లన్నింటినీ అధిగమించేసినట్లు కాదని అన్నారు. ప్రపంచ అభివృద్ధి కొలమానం ప్రకారం భారత ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతోందని, మన రక్షణ సంసిద్ధత మునుపటి కంటే కచ్చితంగా మెరుగుపడిందని ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిష్ఠ కూడా పెరిగిందని, ప్రపంచ దేశాలు కూడా గుర్తించడం ప్రారంభించాయని చెప్పారు.

'మనందరం ఈ దేశ సంతానమనే భావన ముఖ్యం. కానీ అందుకు తగిన శిక్షణ మనస్సుకు ఇవ్వాలి. ఇది వ్యాయామం ద్వారా ప్రతి రోజు శాఖలో జరుగుతుంది. ఆనందంగా శాఖలో ఆడుతూ, ఆడుతూ మనందరం ఒకటే అనే భావన తనకు తెలియకుండానే ఏర్పడుతుంది. కొన్ని సంవత్సరాల తరువాత తనకే ఆశ్చర్యం కలిగే పద్ధతిలో మార్పు ఆ వ్యక్తిలో సంభవిస్తుంది. ఈ విధంగా చేస్తూ చేస్తూ యావత్ ప్రపంచానికి ఆధారం కాగలిగిన భారత్‌ను వైభవశాలిగా నిలపాలి. ఇది మన కర్తవ్యం. ఇదే ఆర్ఎస్ఎస్ తపస్సు. స్వయంసేవకులు ముఖ్యంగా 5 విషయాలపైన దృష్టిని సారించాలి. ఈ 5 విషయాలను తన ఇంటి నుండి ప్రారంభించాలి' అని వారు కోరారు. 1.'సామాజిక సమరసత' పాటించాలి. 2. కుటుంబంలో జీవన విలువలను ప్రతిబింబించేటట్లు ఆచరణ ఉండాలి. 3. పౌరవిధులను ఆచరించాలి. 4. స్వదేశీ జీవనం కొనసాగించాలి. 5.పర్యావరణానికి భంగం కలగని రీతిలో జీవించడమే కాదు పర్యావరణాన్ని పోషించడానికి తమవంతు సహకరించాలి. ఈ 5 అంశాలపై వారాని కొకసారి కుటుంబ సభ్యులందరూ కలిసి చర్చించు కోవడం ద్వారా ఆచరణ సులభమవుతుంది' అని మోహన్‌జీ తెలిపారు.

యుగాలతరబడి గొప్ప పరంపర మన దేశంలో వెలసిల్లింది. అది ప్రపంచానికి కూడా అవసరమే. దీనిని ఆధునిక జ్ఞానానికి, విజ్ఞానానికి సమన్వయ పరచుకుంటూ చరితార్థం చేస్తే ప్రపంచ శాంతికి మార్గం సుగమమవుతుంది. ఇందులోనే మన జీవితం ఆనందమయమవుతుంది. మన దేశం సుఖశాంతులతో విలసిల్లుతుంది అని ఉద్బోధించారు. ★



సంఘం నిరంతర ప్రయత్నం ద్వారా స్వాభిమాన హిందూ సమాజం

భాగ్యనగర్: ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత ప్రథమవర్ష (సామాన్య) సంఘ శిక్షా వర్గ హైదరాబాద్ అన్నోజిగూడలోని శ్రీ విద్యావిహార్ ఉన్నత పాఠశాలలో మే 24న ప్రారంభమై జూన్ 7 తేదీ సార్వజనికోత్సవంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఏ.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 1925లో కొద్దిమంది బాలురతో ప్రారంభమైన ఆర్‌ఎస్‌ఎస్ నేడు వటవృక్షమై దేశంలోని

వనవాసీప్రాంతాలకు కూడా విస్తరించిందని అన్నారు. సంఘం అన్ని జీవనరంగాలతోబాటు 140 దేశాలలో కూడా వ్యాపించడం సంతోషకరమని తెలియజేశారు.

ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ సహప్రాంత ప్రచారక్ ప్రభుకుమార్ ప్రసంగిస్తూ – సంఘం గత 99 సంవత్సరాలుగా హిందూ సంఘటన ద్వారా ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడం కోసం నిత్యశాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. హిందూ సమాజం సర్వాంగీణ వికాసం కోసం స్వయం సేవకులు అనేక రంగాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. శతాబ్ది సమయంలో సంఘం గ్రామ గ్రామాన వ్యాపించ డానికి స్వయం సేవకులు అధికాధిక సమయాన్ని వెచ్చించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలోని 35 జిల్లాలలోని 250 గ్రామాలనుండి 444 మంది శిక్షార్థులు పాల్గొని శిక్షణ పొందారు.

ప్రథమవర్ష (విశేష)

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రథమవర్ష (విశేష) సంఘశిక్షావర్గ శంషాబాద్ సమీపంలోని ఒయాసిస్ పాఠశాలలో మే 24న ప్రారంభమై జూన్ 7 తేదీ సార్వజనికోత్సవంతో ముగిసింది. ఈ వర్గలో 108 మంది శిక్షార్థులు పాల్గొని శిక్షణ పొందారు. (ఆంధ్రప్రదేశ్–62, తెలంగాణ– 56)

కార్యకర్త వికాస వర్గ – 1

మదనపల్లి : ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వికాస వర్గ–1 మదనపల్లిలోని శ్రీవేదా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మే 18న ప్రారంభమై జూన్ 6న సార్వజనికోత్సవంతో ముగిసింది. ఈ వర్గకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల (దక్షిణ మధ్యక్షేత్రం) నుండి 245 మంది శిక్షార్థులు పాల్గొన్నారు. (దక్షిణ కర్ణాటక–65, ఉత్తర కర్ణాటక–58, తెలంగాణ–68, ఆంధ్రప్రదేశ్–54)

ముఖ్య అతిథిగా బ్రహ్మంగారి మఠం స్వామీజీ పూజ్యశ్రీ విరజానంద స్వామి ఆశీఃప్రసంగం చేశారు. వక్తగా ఆంధ్రప్రదేశ్ ప్రాంత సహబౌద్ధిక్ ప్రముఖ్ మాలపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మార్గదర్శనం చేశారు. మే 18 నుండి 4 రోజుల పాటు సర్‌సంఘచాలక్ ఈ వర్గలో మార్గదర్శనంచేశారు. ఈ 4 రోజులు గ్రామాలనుండి 50మందికి పైగా సర్‌సంఘచాలక్ గారిని చూడడానికి వచ్చారు. ముగింపు ఉత్సవాన్ని చూడడానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి 1300 మంది పాల్గొన్నారు.

తెలుసుకుందాం

మంగళ గౌరీ దేవాలయం గయ

బిహార్ రాష్ట్రంలోని గయ జిల్లాలో ఈ ఆలయం కొలువుదీరింది. మంగళగౌరిని పరోపకార దేవతగా పూజిస్తారు. పద్దెనిమిది మహా శక్తిపీఠాలలో ఇదీ ఒకటి. పద్మ పురాణం, వాయుపురాణం, అగ్నిపురాణం, మార్కండేయపురాణాల్లో ఈ ఆలయం ప్రస్తావన ఉంది. దీనిని 15వ శతాబ్దంలో నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ ఆలయాన్ని సతీదేవికి అంకితం ఇచ్చారు. ఇక్కడ సతీదేవిని రొమ్ము రూపంలో పూజిస్తారు. ఇది పోషణకు చిహ్నం. ఈ అమ్మవారిని వేడితే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు.

కథ

కాకి - ఎద్దు

అనగనగా ఓ గ్రామం.. ఆ గ్రామంలో ఓ కాకి, ఎద్దు ఉండేవి. అవి రెండూ ఎంతో స్నేహంగా ఉండేవి. ఎక్కడికి వెళ్లినా రెండూ కలిసే వెళ్లేవి. ఏం పని చేసినా కలిసే చేసేవి.

ఒక రోజు సాయంత్రం పొలం నుంచి ఇంటికి వచ్చిన ఎద్దు విశ్రాంతి తీసుకుంటోంది.

ఎద్దు దగ్గరకు కాకి వచ్చింది. 'నువ్వు ఇంత తెలివి లేని దానివి అని అనుకోలేదు. తెల్లారుజాము నుండి చీకటి పడేంతవరకు కష్టపడుతున్నావు. నిన్ను తన పొలం పనుల కోసం రైతు ఎంతో వాడుకుంటున్నాడు. నిన్ను ఇంతలా కష్టపెడుతున్న ఆ రైతు.. నాలుగు గడ్డి పరకలు, కుడితి ఇవ్వగానే మురిసిపోతున్నావు. నన్ను చూడు ఏమీ కష్టపడకుండానే నేనే అన్ని పొందుతున్నాను. నాకు ఏది నచ్చితే దానిని, ఎక్కడబడితే అక్కడ వాలిపోయి నా ముక్కుతో అందుకుపోయి తినేస్తాను' అని చెప్పింది.

పద్యం

ఎడ్డెమనుష్యుఁడేమెఱుఁగు నెన్ని దినంబులు గూడియుండినన్
దొడ్డ గుణాఢ్యునందుఁగల తోరపు వర్తనలెల్లఁబ్రజ్ఞ నే
ర్పడ్డ వివేకి రీతి; రుచిపాకము నాలుకగా కెఱుంగు
తెడ్డది కూరలోఁగలయ ద్రిమ్మరు చుండినైన భాస్కరా!

భావం : భాస్కరా! మూఢాత్ముడు గుణవంతుని వెంట తిరుగుచున్ననూ అతని సద్గుణములతో కూడిన నడవడికలు గుర్తించలేడు, జ్ఞాని గుర్తించగలడు. ఎలాగనగా కూరలో తిరుగుచున్న తెడ్డు ఆ రుచిని గుర్తించలేదు. కానీ కూర రుచి నాలుక గుర్తించును.

శ్లోకం

'అస్థిరం జీవనం లోకే అస్థిరే ధన యౌవనే
అస్థిరాః దారాపుత్రాది ధర్మకీర్తి ద్వయం స్థిరం'

భావం : ఈ లోకంలో జీవితం నశ్వరం. అలాగే సంపద, యవ్వనం, భార్యాబిడ్డలు అన్నీ అస్థిరాలే. ధర్మం, కీర్తి...రెండే స్థిరమైనవి.

జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

ఇరుగు	వాకిలి
ఇల్లు	పరుగు
ఈడు	పొరుగు
ఉరుకు	పొడుగు
ఒడ్డు	జోడు

జవాబులు : ఇరుగు-పొరుగు, ఇల్లు-వాకిలి, ఈడు-జోడు, ఉరుకు-పరుగు, ఒడ్డు-పొడుగు.

భారత స్వాతంత్ర్య సమరయోధులు

కృష్ణలాల్ శ్రీధరణి

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. సెప్టెంబరు 16, 1911న గుజరాత్ రాష్ట్రంలోని ఉమ్రాలలో జన్మించారు. చిన్ననాటి నుంచే స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు. 21 ఏళ్లకే 1930 జరిగిన దండి మార్చిలో పాల్గొని అరెస్ట్ అయ్యారు. సబర్మతి, నాసిక్ జైళ్లలో కొంత సమయం గడిపారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత జర్నలిజం చదివి, తన రచనలతో ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించారు. జూలై 23, 1960న మరణించారు.

జనరల్ నాలెడ్జ్

1. ఈశాన్య రుతుపవనాల వల్ల అత్యధిక వర్షపాతం పొందే రాష్ట్రమేది?
2. ప్రపంచంలోనే ఏ దేశంలో అత్యధిక కొలనులు ఉన్నాయి?
3. సోమశిల ఆనకట్ట ఏ రాష్ట్రంలో ఉంది?

జవాబులు : 1. మేఘాలయ; 2. కెనడా; 3. ఆంధ్రప్రదేశ్

కాకి మాటలు విన్న ఎద్దు 'నేనేమీ విచారంగా లేను. నా కష్టం ద్వారా ఒక రైతు కుటుంబం బాగుపడుతోంది. అలాగే ప్రపంచంలోని చాలామంది ప్రజలకు ఆకలి తీర్చడంలో నా వంతుగా నేను తోడ్పడుతున్నాను. అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను కూడా. నీలాగా దొంగతనం చేసి తినే ఆహారాన్ని నేను జీర్ణించుకోలేను' అంటూ కాకికి బుద్ధి చెబుతుంది.

ఎద్దు మాటలకు కాకికి బుద్ధి వచ్చింది. ఇతరులను నొప్పించేలా మాట్లాడవద్దని దానికి అర్థమైంది. ★

మెదడుకు మేత

కోస్తే తెగదు..
కొడితే పగలదు..
మన వెంటే ఉంటుంది.. ఏమిటది?

జవాబు : నీడ

మంచిమాట

వేరొకరి నమ్మకంతో పనిలేదు..
నిన్ను నువ్వు నమ్ము చాలు..
దేన్నైనా సాధించే శక్తిని అదే ఇస్తుంది!

వారఫలాలు

17-23 జూన్ 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయం తగ్గి అప్పులు చేయాల్సిన పరిస్థితి. ముఖ్యకార్యక్రమాలు నెమ్మదిగా సాగుతాయి. దేవాలయ దర్శనాలు. శారీరక రుగ్మతల. కుటుంబంలో ఒత్తిడులు పెరుగుతాయి. విద్యార్థులకు కొంత నిరుత్సాహం. వ్యాపారులు స్వల్పలాభాలతో సరిపెట్టుకోవాలి. కళాకారులకు విదేశీపర్యటనలు వాయిదా. క్రీడాకారులకు గందరగోళంగా ఉంటుంది. 21,22 తేదీల్లో శుభవార్తలు. ధనలబ్ధి. కనకదుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

అదనపు రాబడి సమకూరుతుంది. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఆలోచనలు అమలు చేస్తారు. గృహ నిర్మాణాలు చేపడతారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగుల శ్రమ ఫలించి ప్రత్యేక గుర్తింపు పొందుతారు. కళాకారులు ఊహించని అవకాశాలు దక్కుతాయి. క్రీడాకారులు, పరిశోధకులు ప్రతిభ నిరూపించుకుంటారు. 17,18 తేదీల్లో బంధువిరోధాలు. శారీరక రుగ్మతలు. గణేశ్స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. తీర్థయాత్రలు చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు భాగస్వాములతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణ ఉత్సాహంగా ఉంటుంది. రాజకీయవేత్తలు, కళాకారులకు సన్మానాలు. పరిశోధకులు విశేష గుర్తింపు. 19,20 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆదాయం మెరుగ్గా ఉంటుంది. వాహనాలు, భూములు కొనుగోలు చేసేవీలుంది. నిరుద్యోగులు అనుకోని అవకాశాలు దక్కించుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులు తగిన లాభాలు అందుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక వేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. రచయితలకు శుభ వార్తలు. 21,22 తేదీల్లో శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రాబడి మరింత పెరుగుతుంది. నిరుద్యోగులకు ప్రభుత్వం నుంచి పిలుపురావచ్చు. తీర్థయాత్రలు చేస్తారు. ఇంటి నిర్మాణాల్లో ఆటంకాలు తొలగుతాయి. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. పారిశ్రామిక వేత్తలు విదేశీ పర్యటనలు. కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు. 22,23 తేదీలలో అనారోగ్యం. కుటుంబసభ్యులతో వైరం. విష్ణుధ్యానం మంచిది.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

చేపట్టిన కార్యక్రమాలలో అవాంతరాలు తొలగుతాయి. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. వ్యాపారులు లాభలబాటలో పయనిస్తారు. ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రశంసలు అందుకుం టారు. రాజకీయవేత్తలు, కళాకారులకు నూతనోత్సాహం. క్రీడాకారులు తమ ప్రతిభ నిరూ పించుకుంటారు. 20,21తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

సమస్యలను నేర్పుగా పరిష్కరించుకుంటారు. విద్యార్థులకు విదేశీ విద్యావ కాశాలు లభించవచ్చు. ఆస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. ముఖ్యమైన కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. వ్యాపారాలు విస్తరణలో ప్రతి బంధకాలు తొలగుతాయి. రాజకీయ వేత్తలకు అనుకూలం. క్రీడాకారులు తమ ప్రతిభ చాటుకుంటారు. 18,19 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆదాయం కొంత పెరుగుతుంది. ఆస్తి వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు. విద్యార్థులు విదేశీ విద్య, ఉద్యోగావకాశాలు దక్కించుకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలు మరింత అనుకూలిస్తాయి. కొత్త పెట్టుబడులు సమకూరతాయి. కళాకారులు, రచయితలకు మరిన్ని అవకాశాలు దక్కుతాయి. 21,22 తేదీల్లో విచిత్ర సంఘటనలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఊహించిన విధంగా సొమ్ము సమకూరుతుంది. విద్యార్థులకు ముఖ్య సమాచారం అందుతుంది. ఆస్తి విషయాలలో ఒప్పందాలు చేసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపు లభిస్తుంది. పరిశోధకులు, రచయితలు తమ ప్రజ్ఞాపాటవాలు చాటుకుంటారు. 22,23 తేదీల్లో దుబారా ఖర్చులు. శారీరక రుగ్మతలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

రాబడి సంతృప్తికరంగా ఉండి అప్పులు తీరుస్తారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు సమయం. పారిశ్రామికవేత్తలు నైపుణ్యతను ప్రదర్శిస్తారు. క్రీడాకారులు, పరి శోధకులు కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. 17,18 తేదీలలో దూర ప్రయాణాలు. అనారోగ్యం. మానసిక ఆందోళన. సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకున్నంత రాబడి సమకూరి అవసరాలు తీరతాయి. ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగుతుంది. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు సన్మానాలు. రచయితలు, కళాకారులకు ఊహించని అవార్డులు19,20 తేదీల్లో వృథాఖర్చులు. సోదరులతో విభేదాలు. శారీరక రుగ్మతలు. నృసింహస్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ముఖ్య నిర్ణయాలను సకాలంలో తీసుకుంటారు. విద్యార్థులకు అనుకూల ఫలితాలు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు మరింత ఉత్సాహంతో సాగుతారు. ఉద్యోగులు ఉన్నతస్థాయి వారి ప్రశంసలు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు మరింత అనుకూల పరిస్థితి. క్రీడాకారులు, పరిశోధకులు వివాదాల నుంచి బయటపడతారు. 20,21 తేదీలలో బంధువులతో తగాదాలు. ఆరోగ్య సమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

పదరసం-468

ఆధారాలు

అడ్డం

1) ఎదురు తిరుగుట (5)
6) మిక్కిలి తక్కువ (4)
8) తరువాత అటునించి (3)
10) గొంతు (3)
13) తిరగబడ్డ వ్యాకులత (3)
14) పేరు, ప్రతిష్టలు లేక ఎవ్వరికీ తెలియనివాడు (5)
15) సందేహం (2)
18) అడ్డం 8, అలానే (4)
20) ప్రతి పూజకు కావలసిన ఆకు (5)
24) శూన్యం లోపించిన గుర్రం (3)
25) చిలికినతరువాత మజ్జిగలో మిగిలిన మీగడముక్క (3)
26) ఒక భయంకర రోగం (2)
27) చాడీలు (3)
28) కంచెగానూ, ఎరువుగానూ వాడే కలుపు మొక్క (3)

నిలువు

1) శ్రమ (3)
2) ఉరిమినప్పుడు పడే అశని పైకెళ్ళింది (3)
3) కఠినం సరిగా లేదు (3)
4) బలపానికి తోడు (3)
5) చాలా బావుంటే ఇలా అంటారు (2)
7) తలక్రిందులైన కోపపు వేగిరపాటు (3)
9) పైకొచ్చిన పల్నాటి యుద్ధంలోని "నాయకురాలు" (3)
11) తలక్రిందులైన మైత్రి (2)
12) ఇదిలేదంటే సమస్యలు, కష్టాలు లేనట్లు (4)
13) నాణెములు ముద్రించుచోటు (4)
14) తెలిసినవాడు కాదు (6)
16) నేసినది, నాయకుడు (2)
17) నేయికాచిన మడ్డి (2)
19) దుర్మార్గంలాంటిది (4)
21) పచ్చరాయి (4)
22) ప్రభువు, రాజు (4)
23) కష్టాలు (3)

1		2		3		4		5	
						6			7
8	9			10	11				
			12				13		
14						15			
					16				17
18		19			20	21		22	
				23					
24				25				26	
		27				28			

పదరసం - 467 సమాధానాలు

కు[1]	క్క	మూ	తి[2]	పిం	దె[3]		పు[4]	ట్టు[5]	క
చ్చి			ప		బ్బ[6]	జ		క	
తం[7]	జా[8]	వూ	రు		లు			ల్లి	
	జి		తి[9]	రి[10]		అ[11]	ల	జ	డి[12]
సీ[13]	కా	య		వా[14]	కి	లి			ము
	య		రం[15]	జు		కి		త[16]	దూ
హో[17]		తే[18]	గ		త[19]	డి	క[20]		
ర			వ[21]	డ్డ	న		ని		దం[22]
నా[23]	గ	వ[24]	ల్లి		దా[25]	న	క	ర్ణు	డు
డు		డ		బా[26]	కా		ట్టు		గ

International Day of Yoga
21 June
అంతర్జాతీయ యోగా దినోత్సవ
శుభాకాంక్షలు
మూడవసారి అధికారంలోకి వచ్చిన
ఎన్.డి.ఏ కూటమికి, ప్రధాన మంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన
నరేంద్ర మోదీ గారికి
శుభాకాంక్షలు
నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు
విశాఖ నార్త్ ప్రజలకు
బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
ధన్యవాదములు
పి. విష్ణు కుమార్ రాజు
విశాఖ నార్త్ శాసన సభ్యులు

హిందూ సామ్రాజ్య దినోత్సవ శుభాకాంక్షలు
జ్యేష్ఠ శుద్ధ త్రయోదశీ
19 జూన్
International Day of Yoga
21 June
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
శుభాకాంక్షలు
మూడవసారి అధికారంలోకి వచ్చిన
ఎన్.డి.ఏ కూటమికి, ప్రధాన మంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన
నరేంద్ర మోదీ గారికి
రెండవసారి లోక్‌సభ సభ్యునిగా గెలిచి
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా
హోద పొందిన
జి. కిషన్ రెడ్డి గారికి
రెండవసారి లోక్‌సభ సభ్యునిగా గెలిచి
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా
హోద పొందిన
బండి సంజయ్ గారికి
శుభాకాంక్షలు
భారతీయ జనతాపార్టీ - తెలంగాణ

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 32